మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల | గురువారం | 22.10.2026 | సంపుటి : 01 | సంచిక : 293 | పేజీలు : 12 | వెల : 2/-
RAJANNA SIRICILLA | THURSDAY | 22.10.2026 | Volume : 01 | Issue : 293 | Pages : 12 | Cost : 2/-

## పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి
# అనుమతి ఇచ్చాం

- శాంతి భద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.
- అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.
- అమరవీరులకు నివాళులర్పించిన సీఎం
- మహిళల భద్రతకు ప్రాధాన్యం

**హైదరాబాద్:** ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నివాళులర్పించింది. వారి కుటుం బాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబా లకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని వెల్లడిం చారు. 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మహిళా భద్రత, డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాల కట్టడి, కల్తీ ఆహారంపై ప్రభుత్వ చర్యలపై సీఎం వివరాలు వెల్లడించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ స్మారక పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌తోపాటు పోలీస్ ఉన్నతాధి కారులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకుంటూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అమరులకు నివాళి అర్పించిన అనంతరం ప్రసంగించిన సీఎం,

మిగతా 2లో...

## తెలంగాణకు బీసీ సీఎం..
# కానీ ఇప్పుడే కాదు

- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య

**హైదరాబాద్:** తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా 2లో...

## ఆ 5 గంటలు విద్యుత్
# వినియోగం తగ్గించండి!

**హైదరాబాద్:** ఎల్‌నినో కారణంగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. ఉష్ణోగ్రతలు, ఉక్కపోతను తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు విపరీతంగా వాడుతున్నారు. అయితే ఒకపక్క వ్యవసాయానికి, మరోపక్క తపరిశ్రమలు, గృహ అవసరాలను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా చేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వినియోగదారులు విద్యుత్‌ను ఎలా పొదుపుగా వినియోగించాలో ఆయన వివరించారు.

మిగతా 2లో...

## తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల
# నీటి విడుదల

- పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు.
- తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కులను వినియోగిస్తామని తెలిపారు.
- లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం

**పాలమూరు:** పాలమూరు–రంగారెడ్డి–నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు కాలయాపన చేసి మతి లేకుండా మాట్లాడుతున్నారని,

మిగతా 2లో...

## ఏపీలో 19 మున్సిపాలిటీల
# ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది

మిగతా 2లో...

## 'జాతీయ భద్రతను పరిరక్షించడంలో
# కేంద్రం విఫలం'

- మణిపుర్ హింసాకాండపై కాంగ్రెస్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- శాంతిభద్రతలను కాపాడటంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

**మణిపుర్:** మణిపుర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇటీవల నలుగురు అమాయక పౌరులు హత్యకు గురికావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది సహాయక శిబిరాల్లో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై ప్రధానమంత్రి

మిగతా 2లో...

# 2029 డిసెంబర్ 31 నాటికి
## భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం

**దిల్లీ:** 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని

మిగతా 2లో...

## హైదరాబాద్‌లో
# దుర్గామాత నిమజ్జనాలు

### - నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 21:** నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌నుదారిమళ్లిస్తున్నారు.పీపుల్ ్ప ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్స్ వద్ద విగ్రహాల నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి. విగ్రహం వద్ద ట్రాఫిక్‌ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి నిరాకరించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాల వాహనాలకు మాత్రమే

మిగతా 2లో...

## 'రప్పా రప్పా' అంటూ
# రౌడీయిజం చేస్తే సహించం

- శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి: సీఎం చంద్రబాబు
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- శాంతిభద్రతల పరిరక్షణలో ఏపీ దేశానికే ఆదర్శం కావాలని పిలుపు?
- రాజకీయ ముసుగులో నేరాలు, రౌడీయిజంపై ఉక్కుపాదం మోపాలని ఆదేశం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల

మిగతా 2లో...

## ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని
# తిప్పికొడతాం

**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరో పించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో

మిగతా 2లో...

## పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన
# అభ్యర్థి ఖరారు

**వరంగల్ జిల్లా:** వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

# ఏపీలో 19 మున్సిపాలిటీల....

. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి. రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

# హైదరాబాద్‌లో....

అనుమతి కల్పిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్‌ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. అప్పర్ ట్యాంక్?బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తున్నారు. లిబర్టీ నుంచి సెక్రటేరియట్ జంక్షన్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి ఉండదు. నల్లగుట్ట బ్రిడ్జ్, పీవీ మార్గ్ వైపు నుంచి వచ్చే ట్రాఫిక్‌ను మినిస్టర్ రోడ్డు వైపు మళ్లిస్తున్నారు. రాణిగంజ్, మినిస్టర్ రోడ్డు నుంచి నెక్లెస్ రోడ్డు వైపు వచ్చే వాహనాలకు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తున్నారు. సెక్రటేరియట్ జంక్షన్ పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు పలు చోట్ల మళ్లింపులు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమాలకు వచ్చే భక్తులు, నగర ప్రజలు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో ఉంచుకుని తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవడంతో పాటు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, ఆదేశాలను పాటించాలని కోరుతున్నారు. నిమజ్జన ప్రాంతాల పరిసరాల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు సహకరించి ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని...

మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్ఠులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన

ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేందుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరారు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణకు బీసీ సీఎం..

పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు. బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

# ఆ 5 గంటలు విద్యుత్

అలాగే నిరంతర విద్యుత్ సరఫరా కోసం టీజీఎస్పీడీసీఎల్ సంస్థ ఏవిధంగా ముందుకెళ్తోందో తదితర అంశాలపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' నిర్వహించిన ముఖాముఖిలో ఆ సంస్థ సీఎండీ జితేశ్ వీ పాటిల్ చెప్పుకొచ్చారు. జ: ప్రస్తుతం కొద్ది రోజుల్లో వరి పంటలు కోతకొస్తాయి. వీటిని కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. కానీ రాబోయే సీజన్‌లో దీనిపై అప్రమత్తం కావాల్సి ఉంది. అందుకే డివిజన్?, సెక్షన్, సబ్?స్టేషన్? స్థాయిలో రైతులకు అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యాం.

# తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు నీటిని ముందుకు తీసుకెళ్లండంటూ బీఆర్ఎస్ నేతలకు జూపల్లి కృష్ణారావు సవాల్? విసిరారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలోని మిషన్ భగీరథ అదనంగా " రా" వాటర్ పంపింగ్ సిస్టంను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. మిషన్ భగీరథ, పీఆర్ఎల్ఐ, ఎంజీకెఎల్ఐ ప్రాజెక్టుల అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పీఆర్ఎల్ఐ అంజనగిరి రిజర్వాయర్ నుంచి ఎల్లూరు సమీపంలోని ఎంజీకేఎల్ఐ ఎల్లూరు రిజర్వాయర్?కు నీటిని విడుదల చేశారు. 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నామని, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి, అచ్చంపేట నియోజకవర్గాలకు తాగు, సాగునీటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని ఆయన అన్నారు."ఎల్లూరు జలాశయానికి నీరు విడుదల చేశాం. వెయ్యి క్యూసెక్కుల నీటిని విడుదల చేయడంతో ఎంజీకెఎల్ఐ నుంచి లక్ష ఎకరాలకు అదనంగా నీటిని ఇస్తున్నాం.

# 'జాతీయ భద్రతను

(మొదటి పేజీ తరువాయి)

నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

మళ్లీ రక్తసిక్తమైన మణిపుర్(మణిపుర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడాన్ని ఖర్గే ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీజేపీ అసమర్థత వల్లే రాష్ట్రం మళ్లీ రక్తసిక్తమవుతోందని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. మే 2023లో లోయ ప్రాంతానికి చెందిన మైతీ వర్గానికి, కొండ ప్రాంతానికి చెందిన కుకీ వర్గానికి మధ్య ప్రారంభమైన జాతి ఘర్షణలు రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని పేర్కొన్నారు. ఈ హింసాకాండలో ఇప్పటివరకు కనీసం 306 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 49 మంది ఆచూకీ తెలియకుండా పోయిందని, వేలాది మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. ఈ ఘర్షణల ప్రభావాన్ని మహిళలు, పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు ఇప్పటికీ ఎదుర్కొంటున్నాయని ఖర్గే అన్నారు. వేలాది మంది తమ ఇళ్లకు దూరంగా సహాయక శిబిరాల్లో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడం, బాధితులకు భద్రత కల్పించడం, నిర్వాసితులను తిరిగి వారి నివాసాలకు చేర్చడం వంటి అంశాల్లో కేంద్రం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

**మోదీ, అమిత్ షాకు మూడు ప్రశ్నలు**

మణిపుర్ పరిస్థితులపై ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా మూడు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. జూన్ 2023లో అమిత్ షా ఏర్పాటు చేసిన శాంతి కమిటీకి ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి, పౌరులను రక్షించడానికి, భద్రతాపరమైన సవాళ్లను పరిష్కరించడానికి ఇప్పటివరకు తీసుకున్న నిర్దిష్ట చర్యలేమిటని నిలదీశారు. సుప్రీంకోర్టు నియమించిన జస్టిస్ గీతా మిట్టల్ కమిటీ సిఫార్సులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో వెల్లడించాలని కోరారు. సహాయక శిబిరాల్లో 31 అసహజ మరణాలు సంభవించినట్లు సుప్రీంకోర్టు వెల్లడించినప్పటికీ, వేలాది మంది ఇంకా ఎందుకు నిరాశ్రయులుగా ఉన్నారని ఖర్గే ప్రశ్నించారు. మహిళలు, పిల్లలు, నిర్వాసిత కుటుంబాల భద్రత, గౌరవం, పునరావాసం కోసం ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్లకు పైగా కాలం గడిచినా పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించడం, ముఖ్యమంత్రిని మార్చడం, తిరిగి బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం వంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకున్నా శాంతి నెలకొనలేదని ఖర్గే అన్నారు. హింస ప్రారంభమైన తర్వాత దాదాపు 29 నెలల పాటు మణిపుర్‌లో అడుగుపెట్టని ప్రధాని మోదీ, పార్లమెంటులో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఇంతటి పాలనా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. అమాయకుల ప్రాణాలు మరెన్ని కోల్పోతే కేంద్రం స్పందిస్తుందని నిలదీశారు. మణిపుర్‌కు న్యాయం, గౌరవం, రాజ్యాంగ హక్కులు, శాశ్వత శాంతి లభించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర భద్రత, స్థిరత్వాన్ని బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం పణంగా పెట్టకూడదని హెచ్చరించారు. అలాగే మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రధాని మోదీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. డీలిమిటేషన్? గురించి వేచి చూడకుండా ప్రస్తుతం సభలో ఉన్నవారితోనే 33శాతం రిజర్వేషన్లు అమలు చేయొచ్చని ఆయన స్పష్టం చేశారు.

**పీఎం-దక్ష్ పథకంపైనా కాంగ్రెస్ విమర్శలు**

ఇదిలా ఉండగా, అర్హులైన వర్గాలకు నైపుణ్య శిక్షణ ఇచ్చే పీఎం-దక్ష్ పథకం అమలులో లోపాలున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ బుధవారం కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఈ పథకం అమలులో తీవ్రమైన లోపాలు ఉన్నాయని పేర్కొంటూ వచ్చిన ఓ మీడియా నివేదికకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, డీనోటిఫైడ్, సంచార, అర్ధ సంచార జాతులు, పారిశుద్ధ్య కార్మికులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధికి అర్హులుగా చేయడమే పీఎం-దక్ష్ పథకం లక్ష్యం. అయితే గత రెండేళ్లుగా ఈ పథకం అమలు కాలేదని, గత సంవత్సరాల్లో కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిగా ఖర్చు చేయలేదని జైరామ్ రమేశ్ ఆరోపించారు.

అణగారిన వర్గాలకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పథకాన్ని ప్రభుత్వం కాగితాలకే పరిమితం చేసిందని విమర్శించారు.

# 'రప్పా రప్పా' అంటూ

(మొదటి పేజీ తరువాయి)

సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ˇంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్, వీఐపీల పర్యటనలు ప్రశాంతంగా ముగియడం వెనుక పోలీసుల నిరంతర శ్రమ అభినందనీయమని కొనియాడారు. 1959లో లడఖ్‌లో చైనా సైనికులతో పోరాడుతూ పది మంది పోలీసులు ప్రాణాలర్పించారని, వారి త్యాగాలకు గుర్తుగా ఏటా ఈ దినాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. శాంతిభద్రతలతోనే అభివృద్ధి, పెట్టుబడులురాష్ట్రంలో శాంతిభద్రతలు, అభివృద్ధి, ప్రజల సంతోషం ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని చంద్రబాబు విశ్లేషించారు. "భద్రత, భరోసా ఉన్న చోటకే పరిశ్రమలు, పెట్టుబడులు వస్తాయి. తద్వారానే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అందుకే తాను అధికారంలో ఉన్న ప్రతిసారీ శాంతిభద్రతలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాను" అని పునరుద్ఘాటించారు. గతంలో ఫ్యాక్షన్‌ను నియంత్రించడం, నక్సలిజాన్ని ఎదుర్కోవడం, మత ఘర్షణలను అరికట్టడంలో ఏపీ పోలీసులు చూపిన ధైర్యసాహసాలు అసాధారణమైనవని ప్రశంసించారు. ఇటీవల దేశ భద్రతకు సంబంధించిన కుట్రలను ఛేదించిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక నేరాలకు టెక్నాలజీతో చెక్

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల స్వరూపం కూడా మారుతోందని, పోలీసు శాఖ దర్యాప్తు పద్ధతుల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. "ఒకే ఒక్క ఫోన్ కాల్, ఒక లింక్‌తో కష్టపడి సంపాదించుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు కొల్లగొడుతున్నారు. చదువుకున్నవారు సైతం మోసపోతున్నారు. ఇలాంటి నేరాలు జరగకుండా నివారించడమే ఉత్తమ పోలీసింగ్" అని పేర్కొన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి వాటిని పూర్తిస్థాయిలో వినియోగించి దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచుకోవాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణలో 'ఈగల్' బృందం చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలపై నేరాలకు పాల్పడాలంటేనే భయపడే వాతావరణం కల్పించాలని ఆదేశించారు.

## అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే పోలీసులు యోగా, ధ్యానం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అమరుల త్యాగాలకు అసలైన నివాళి అర్పించాలంటే ప్రజలకు నిరంతర భద్రత కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు అమర జవాన్ స్మృతిచిహ్నం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. అనంతరం 'షహీద్ పుస్తక్ టోలీ', 'అమరులు వారు' పుస్తకాలను ఆవిష్కరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, ఫోరెన్సిక్, విపత్తు నిర్వహణ, ఆక్టోపస్ విభాగాల ఆధునిక ఆయుధాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# 2029 డిసెంబర్ 31

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది."

– అమిత్? షా, కేంద్ర హోం మంత్రి

**డ్రగ్స్‌తో భావితరాలకు ముప్పు**

మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.

**నక్సలిజం నిర్మూలనలో పోలీసుల పాత్ర కీలకం**

అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

**అమర పోలీసులకు ప్రధాని మోదీ నివాళులు**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్పేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవం ఒక మంచి సందర్భం అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు జరిపిన దాడిలో 10 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం భావోద్వేగంతో కూడిన రోజని పేర్కొన్నారు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను మరువలేమన్నారు. అమరుల కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ భర్తీ చేయలేరని అయితే వారి కుటుంబాలు ఒంటరివి కావని, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ, సమాజం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని భారీగా పెంచినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు కోటి రూపాయలు, ఎస్ఐలు, ఇన్‌స్పెక్టర్లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు కోటి 50 లక్షల రూపాయలు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయల పరిహారం అందించేలా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవమని సీఎం స్పష్టం చేశారు. హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను పది లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని సీఎం పేర్కొన్నారు. పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరో ఐదు వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపట్టామని, 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 112 మంది డీఎస్పీలను నియమించామని వెల్లడించారు. ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించడం ద్వారా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రయత్నం చేశామన్నారు. హోంగార్డు నుంచి డీజీపీ స్థాయి వరకు పోలీసు సిబ్బంది పిల్లలకు విద్యావకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపి మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. "పోలీస్ శాఖను బలోపేతం చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 4,773 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చాం. పోలీసుశాఖలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. మిగతా ఖాళీలను కూడా విడతల వారీగా భర్తీ చేస్తాం. 2028 నాటికి పోలీసుశాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం. పోలీసుశాఖలో ఎక్స్‌గ్రేషియాను హోదా ఆధారంగా రూ.కోటికి పైగా పెంచాం" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

**డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ సేవలు భేష్**

యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ ఫోర్స్ పనితీరును, డీజీపీని అభినందించారు. కల్తీ ఆహారాన్ని అరికట్టేందుకు టీజీ సేఫ్ వ్యవస్థను తీసుకొచ్చామని వెల్లడించారు. మహిళల భద్రతకు షీ టీమ్స్ సేవలను కొనసాగిస్తూ మరిన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో పోలీసులు మరింత సున్నితంగా వ్యవహరించాలని, బాధితులకు న్యాయం అందించడంలో జాప్యం జరగకూడదని సీఎం సూచించారు. మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

# పెనుమూరులో స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట భద్రతా చర్యలు

● 30 పోలీస్ యాక్ట్, సెక్షన్ 144 అమలు.. అక్టోబర్ 21 నుంచి 23 వరకు ఆంక్షలు

**పెనుమూరు ప్రజావాణి ప్రతినిధి అక్టోబర్ 21** పెనుమూరు లో స్థానిక సంస్థల ఎన్నికలు--2026 నేపథ్యంలో పెనుమూరు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా మండలంలో 30 పోలీస్ యాక్ట్‌తో పాటు సెక్షన్ 144 CrPC / 163 BNSS నిబంధనలు అమలులో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు జరిగే ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టనున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, ఎన్నికల అధికారులు మినహా ఇతరులు గుమిగూడకుండా చర్యలు తీసుకోనున్నారు. నామినేషన్ కేంద్రాల్లోకి అభ్యర్థితో పాటు మరో ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని పోలీసులు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు కలిగించకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని పెనుమూరు పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాజీ ఎంపీ పాటూరి రాజగోపాల్ నాయుడుకు ఘన నివాళి

**తవణంపల్లి, అక్టోబర్ 21 ప్రజావాణి:** మాజీ ఎంపీ స్వర్గీయ పాటూరి రాజగోపాల్ నాయుడు 29వ వర్ధంతిని పురస్కరించుకుని చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలం దిగువమాఘం గ్రామంలోని రాజన్న మెమోరియల్ పార్క్‌లో స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమర రాజా గ్రూప్ వ్యవస్థాపక చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు, మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమర హాస్పిటల్స్ ఎండీ డా. గౌరినేని రమాదేవి రాజగోపాల్ నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, రాజగోపాల్ నాయుడు ప్రజల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి నిరంతరం కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్, మాజీ సర్పంచులు కుమార్ నాయుడు, మహేష్ కుమార్, గోపి, పరంధామ నాయుడు, బంగారుపాళ్యం ఏఎంసీ చైర్మన్ భాస్కర్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, గ్రామస్థులు భజనలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించి నివాళులర్పించారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సిబ్బందికి శిక్షణ

**తవణంపల్లి, అక్టోబర్ 21 ప్రజావాణి :** ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ అధికారులు (పీఓ), సహాయ పోలింగ్ అధికారులు (ఏపీఓ)లకు బుధవారం తవణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్, రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు అరుణ్ కుమార్, హేమచంద్ర రెడ్డి, మదనయ్య ఆధ్వర్యంలో మండలస్థాయిలో పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో రిసోర్స్ పర్సన్లు వివరించే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నోట్ చేసుకోవాలని, ఎన్నికల రోజు ఎలాంటి సందేహాలు లేకుండా నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మాధవరాజు, విద్యాశాఖ అధికారులు హేమలత, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో ఘనంగా దసరా వేడుకలు.. ప్రజలతో కలిసి విజయదశమి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మొలుగు ఆనంద్ రావు.

**కూకట్‌పల్లి గ్రామం, అక్టోబర్ 21 (ప్రజావాణి):** కూకట్‌పల్లి గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ మొలుగు ఆనంద్ రావు పాల్గొన్నారు. దసరా పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకలతో కూకట్‌పల్లిలో పండుగ సందడి నెలకొంది. విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఈ పర్వదినం ఆకాంక్షిస్తుందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న నాయకులు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందిస్తూ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మన సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో దసరా వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటిచెప్పాయి. పండుగ వాతావరణంలో నాయకుల పాల్గొనడం వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.

# స్థానిక ఎన్నికలతో ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేద్దాం

● ఇందిరమ్మ రాజ్యం సాధనకు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల పూర్వ కాంగ్రెస్ నాయకులు, ప్రజాసేవకులు తిరిగి పార్టీలోకి రావాలి: పూతలపట్టు ప్రభాకర్ పిలుపు.

**పూతలపట్టు, చిత్తూరు జిల్లా, అక్టోబర్ 21: ప్రజావాణి:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల సాధన, గ్రామాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పూతలపట్టు ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరగాలని, ప్రజా సమస్యలకు ప్రాధాన్యతనిచ్చే పాలన రావాలని, ఇందిరమ్మ రాజ్య స్థాపన దిశగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. గతంలో శ్రీమతి ఇందిరా గాంధీ, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన ఆహ్వానించారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, గ్రామాభివృద్ధి వంటి అంశాలపై కలిసి పనిచేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికలు గ్రామాల భవిష్యత్తుకు కీలకం స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పదవుల కోసం జరిగే ప్రక్రియ కాదని, గ్రామాల భవిష్యత్తును నిర్ణయించే కీలక అవకాశమని ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలు, రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి వంటి అంశాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, ప్రజల సమస్యలపై స్పందించే ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసే వ్యవస్థ అవసరమని తెలిపారు. రాజకీయాలు ప్రజలను విభజించడానికి కాకుండా, ప్రజలను ఐక్యం చేసి అభివృద్ధి దిశగా నడిపించడానికి ఉపయోగపడాలని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత భారత రాజ్యాంగం దేశ ప్రజలకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిందని ప్రభాకర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం, ప్రజాస్వామ్య వ్యవస్థలను బలోపేతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడైన ఓటరు తన హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం ఉండాలని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలు, ఎన్నికల పారదర్శకతపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, నిబంధనల ప్రకారం పరిష్కరించుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

యువతకు ఉపాధి, విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అవసరం

నిరుద్యోగ సమస్య పరిష్కారం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం వంటి అంశాలపై రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభాకర్ పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంతో పాటు పేద, మధ్యతరగతి కుటుంబాలకు అభివృద్ధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, మహిళలకు స్థానిక పాలనలో తగిన ప్రాతినిధ్యం లభించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతో పాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన నాయకులు ప్రజాసేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందిరా గాంధీ నుంచి వైఎస్సార్ వరకు కాంగ్రెస్ సేవలు దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక పాత్ర ఉందని ప్రభాకర్ గుర్తుచేశారు. ఇందిరా గాంధీ నాయకత్వం, రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టిన ఆధునిక ఆలోచనలు, గ్రామస్థాయి ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు సంబంధించిన సంస్కరణలు దేశ రాజకీయ, సామాజిక అభివృద్ధిపై ప్రభావం చూపాయని పేర్కొన్నారు. దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చిన కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ నాయకులు, సీనియర్ కార్యకర్తలు తమ అనుభవాన్ని తిరిగి పార్టీ బలోపేతానికి వినియోగించాలని కోరారు. గతంలో పార్టీ కోసం పనిచేసినవారికి సముచిత గుర్తింపు కల్పిస్తూ, కొత్త తరానికి అవకాశాలు అందించే దిశగా అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. జడ్పీటీసీ నుంచి గ్రామపంచాయతీ వరకు ప్రజాసేవకు ముందుకు రావాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ, గ్రామపంచాయతీ స్థాయిల్లో ప్రజాసేవ చేయాలనే ఆసక్తి ఉన్న నాయకులు ముందుకు రావాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని పొందుతూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర పార్టీల్లో ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజల సంక్షేమం కోసం సమిష్టి కృషి చేయాలని సూచించారు.

పూతలపట్టు నియోజకవర్గం అభివృద్ధికి సమిష్టి కార్యాచరణ

పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలతో చర్చించి స్థానిక సమస్యలను గుర్తించాలని ప్రభాకర్ అన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై ప్రాధాన్యత క్రమంలో కార్యాచరణ రూపొందించి, సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పేద కుటుంబాలకు మెరుగైన జీవనావకాశాలు, యువతకు భవిష్యత్తుపై భరోసా కల్పించడం ప్రజా జీవితంలో ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని పేర్కొన్నారు. పూర్వ కాంగ్రెస్ నాయకులకు ప్రభాకర్ ప్రత్యేక ఆహ్వానం గతంలో ఇందిరా గాంధీ, వైఎస్ రాజశేఖర రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాలి. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలి. యువత, మహిళలు, అన్ని సామాజిక వర్గాల ప్రజలకు ప్రజాసేవలో అవకాశాలు కల్పించాలి. స్థానిక ఎన్నికలను ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల అభివృద్ధికి ఒక అవకాశంగా మలుచుకోవాలి. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ, పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం" అని పూతలపట్టు ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# వాకర్స్‌తో మమేకం నగరాభివృద్ధికి భరోసా

● పీటిసిలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసిన వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి బీసీ రమేష్ గౌడ్

● అన్ని వర్గాల ప్రజ ల సమస్యలతో పాటు పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి

**అనంత పురం బ్యూరో అక్టోబర్ 21 ప్రజా వాణి** అనంతపురం నగర ప్రజలతో మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి బీసీ రమేష్ గౌడ్. బుధవారం ఉదయం పిటిసిలో మార్నింగ్ వాకర్స్‌ను కలిసిన ఆయన.. వారితో ఆప్యాయంగా మాట్లాడి ఓట్లు అభ్యర్థించారు. కేవలం పరిచయాలకే పరిమితం కాకుండా నగరాభివృద్ధిపై తన ఆలోచనలను వారితో పంచుకున్నారు. ఉదయపు నడకకు వచ్చిన వారిని ఒక్కొక్కరినీ పలకరిస్తూ, నగరంలో నెలకొన్న సమస్యలపై తనకున్న అవగాహనను వివరించే ప్రయత్నం చేశారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తనకు అవగాహన ఉందని, వాటి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఆప్యాయ పలకరింపు.. అభివృద్ధిపై చర్చ!

రాజకీయాలకు అతీతంగా అందరితో సత్సంబంధాలు కొనసాగించే వ్యక్తిగా తనను తాను పరిచయం చేసుకుంటూ రమేష్ గౌడ్ వాకర్స్‌తో మమేకమయ్యారు. నగరాభివృద్ధికి సంబంధించిన అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడంతోపాటు , వారి అభిప్రాయాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఆయనతో ఆప్యాయంగా సంభాషించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, వ్యాపారులు సహా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులతో రమేష్ గౌడ్ మమేకమవుతూ తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన వంటి అంశాలే తన ప్రాధాన్యాలని వివరించారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, నగరాభివృద్ధిపై తన ప్రణాళికలను వివరించడం లక్ష్యంగా రమేష్ గౌడ్ చేపట్టిన ఈ మార్నింగ్ వాకర్స్ సంప్రదింపు కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# ఫెర్టిలైజర్ దందారీ లీలలు.. బస్తాపై 500 - 600 దోపిడీ!

■ డిమాండ్ ఉన్న డీఏపీ, యూరియా, పొటాష్‌లపై కృత్రిమ కొరత!

■ పట్టా' లేని కౌలు రైతంటే చాలు.. నిలువునా పిండేస్తున్న వ్యాపారులు!

■ గోదాముల్లో లెక్కకు మించి నిల్వలు.. 'ఏఓ' తనిఖీలు నిల్!

**వెంకటాపురం (నూగురు), అక్టోబర్ 21 (ప్రజావాణి):** మండల కేంద్రంలోని ఎరువులు, పురుగుమందుల (ఫెర్టిలైజర్) దుకాణాల్లో వ్యాపారుల అడ్డగోలు దోపిడీ పరాకాష్ఠకు చేరింది. ఎరువుల వెబ్‌సైట్‌లో నిల్వలు చూపిస్తూనే, బయట మాత్రం "ఎరువుల కొరత ఉందనే" నెపంతో అక్రమ దందా నడుపుతున్నారు. సాగు సీజన్‌లో అత్యంత కీలకమైన డీఏపీ, యూరియా, అమ్మోనియం, పొటాష్ బస్తాలకు తీవ్ర డిమాండ్ ఉండడాన్ని ఆసరాగా చేసుకుని, ప్రతి బస్తాపై ఎమ్మార్పీ కంటే ఏకంగా ?500 నుండి ?600 వరకు అదనంగా గుంజుతున్నారు.

కౌలు రైతులైతే మరీ దారుణం:

పట్టాదార్ పాస్‌బుక్ లేని పేద కౌలు రైతులను వ్యాపారులు మరింత దారుణంగా టార్గెట్ చేస్తున్నారు. "పాస్‌బుక్ లేదు.. బొటనవేలు ముద్ర పడదు.. కావాలంటే మేము చెప్పిన రేటు ఇవ్వాల్సిందే" అని బెదిరిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. కష్టపడి వ్యవసాయం చేసే రైతన్నల నడ్డి విరుస్తూ అడిగినంత ఇవ్వకపోతే ఎరువులు ఇచ్చేది లేదని తెగేసి చెబుతున్నారు. ప్రశ్నించిన రైతుల పట్ల ఓవర్ యాక్షన్ చేస్తూ, చట్టమన్నా, అధికారులన్నా కనీస భయం లేకుండా ప్రవర్తిస్తున్నారు.

గోదాముల్లో దొంగ నిల్వలు.. ఏఓ నిద్రమత్తు: నిబంధనల ప్రకారం మండల వ్యవసాయ అధికారి (ఏఓ) ప్రతి నెలా ఫెర్టిలైజర్ దుకాణాలను, వాటి గోదాములను తనిఖీ చేసి స్టాక్ లెక్కలు తేల్చాల్సి ఉంటుంది. కానీ, అధికారి ఆ వైపే చూడకపోవడంతో వ్యాపారుల అక్రమాలకు అడ్డేలేకుండా పోయింది. (ఇ-పాస్) మిషన్లలో చూపుతున్న నిల్వల కంటే గోదాముల్లో కొండలా పేరుకుపోయిన సరుకే దీనికి నిదర్శనం. తనిఖీలు నిర్వహించకుండా నానాటికీ నామ్‌కే వాస్తేగా వ్యవహరించడం వల్లే వ్యాపారులు ఈ కృత్రిమ కొరత సృష్టించి రైతులను నిలువునా దోచుకోగలుగుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

తనిఖీలు మొక్కుబడే.. అధికారుల భయం వారమే!

గతంలో ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు తూతూమంత్రంగా వచ్చి తనిఖీలు చేసి హెచ్చరించి వెళ్లినా వ్యాపారుల తీరు మారలేదు. "అధికారులు వచ్చి తనిఖీలు చేస్తే వారం రోజులు భయపడటం.. ఆ తర్వాత మళ్లీ పాత పద్ధతిలోనే దండుకోవడం" నిత్యకృత్యంగా మారింది.

వ్యవసాయ అధికారి ఉన్నాడా.. లేడా?

ఇంత బహిరంగ దోపిడీ జరుగుతున్నా మండల వ్యవసాయ అధికారి అసలు ఈ మండలంలో ఉన్నాడా లేక ఉన్నా లేనట్లే వ్యవహరిస్తున్నారా అని రైతులు నిలదీస్తున్నారు. వ్యాపారులు బస్తాకు ?600 వరకు అదనంగా దోచుకుంటున్నా ఏఓ సమాధానం 'మౌనమే' కావడం వెనుక అంతరార్థమేమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, డీఏపీ, యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తున్న షాపులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్సులు రద్దు చేయాలని ఏజెన్సీ రైతాంగం డిమాండ్ చేస్తోంది.

# కూకట్‌పల్లి దసరా వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా వడ్డేపల్లి రాజేశ్వరరావు

- బీజేపీ నాయకు లతో కలిసి వేడుకల్లో పాల్గొన్న రాజేశ్వరరావు.. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హాజరు

**కూకట్‌పల్లి గ్రామం, అక్టోబర్ 21 (ప్రజావాణి):**కూకట్‌పల్లి గ్రామంలో నిర్వహించిన దసరా వేడుకల్లో బీజేపీ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనతో పాటు పలువురు బీజేపీ నేతలు వేడుకలకు హాజరై గ్రామ ప్రజలకు విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సైతం వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో పండుగ సందడి నెలకొంది.కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ నాయకుడిగా గుర్తింపు పొందిన వడ్డేపల్లి రాజేశ్వరరావు దసరా వేడుకల్లో పాల్గొని గ్రామ ప్రజలతో మమేకమయ్యారు. పండుగ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన

విజయానికి ప్రతీక అని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి పండుగలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.వడ్డేపల్లి రాజేశ్వరరావుతో పాటు పలువురు

బీజేపీ నాయకులు వేడుకల్లో పాల్గొనగా, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హాజరు కూడా ప్రత్యేకతను సంతరించుకుంది. గ్రామ ప్రజలు నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.విజయదశమి పర్వదినం ప్రజలందరికీ విజయాలు, సంతోషాలు అందించాలని, గ్రామంలో సుఖశాంతులు వెల్లివిరియాలని నాయకులు ఆకాంక్షించారు.

# కేపీహెచ్‌బీ డివిజన్‌లో ఆధ్యాత్మిక సందడి.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు!

- పలు దేవాలయాల్లో ప్రత్యేక పూదజలు.. ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి):**కేపీహెచ్‌బీ డివిజన్‌లో బుధవారం, అక్టోబర్ 21, 2026న పలు దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో జరిగిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాలతో ఆయా దేవాలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ప్రజల సంక్షేమం, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దేవాలయాల పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

# మందుబాబుల దోపిడీకి కేంద్రంగా తిరుమల వైన్స్.. పండుగైతే పండగే, ఇష్టానుసారంగా ధరల వసూలు

- ఒక్కోరోజు ఒక్కో రేటు..
- స్థానికులకు దక్కని సీసాలు,అధిక రేట్లకు బెల్టు షాపులకు రవాణా. కోయగూడ ఎల్లపూర్ వైన్స్ నిర్వాకంపై మందుబాబుల ఆగ్రహం.

**ఏటూరునాగారం అక్టోబరు 21 ప్రజావాణి:**మద్యం ప్రియుల బలమే వనరుగా మారుతోంది.. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ, పండుగలు వస్తే చాలు ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు కొందరు వైన్స్ నిర్వాకులు. తాజాగా కోయగూడ ఎల్లపూర్ పరిధిలోని 'తిరుమల వైన్స్' కేంద్రంగా సాగుతున్న అక్రమ దందాలపై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఈ వైన్స్ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

?ఒక్కోరోజు ఒక్కో రేటు.. పండుగైతే బాదుడే బాదుడు!

?సాధారణ రోజుల్లోనే ఎమ్మార్పీ ఏం ఆర్ పి ధరలకు మించి అదనంగా వసూలు చేస్తున్న తిరుమల వైన్స్ నిర్వాకులు, పండుగలు, ప్రత్యేక రోజులు వస్తే మాత్రం ధరలను అమాంతం పెంచేస్తున్నారు. ఒక రోజు కొన్న బ్రాండ్ మరుసటి రోజుకు వేరే రేటుకు అమ్ముతూ మందుబాబులను నిలువునా దోచుకుంటున్నారు. ప్రశ్నిస్తే ఇష్టమైతే కొనుక్కోండి అంటూ వ్యవహరిస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

?బెల్టు షాపులకు లక్షల్లో అక్రమ రవాణా

?నిబంధనల ప్రకారం వైన్స్ నుంచి నిర్దేశిత పరిమితి మించి మద్యం తరలించడానికి కానీ, ఇక్కడ మాత్రం ఆటోలు,కార్లు, ద్విచక్ర వాహనాలపై (బైక్‌లపై) లక్షలాది రూపాయల విలువైన మద్యం సీసాలను బెల్టు షాపులకు తరలిస్తున్నారు. వైన్స్ ఎదుట సాధారణ ప్రజలు, స్థానికులు లైన్లో నిలబడితే మందు దొరకని పరిస్థితి నెలకొనగా, తెరవెనుక మాత్రం బల్క్ ఆర్డర్లు తీసుకుంటూ బెల్టు షాపులకు గుట్టుచప్పుడు కాకుండా సరుకును

చేరవేస్తున్నారు.మందుబాబులు, స్థానికుల ఆగ్రహం?నియంత్రణ లేని ఈ అక్రమ అమ్మకాలపై మందుబాబులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అండదండలు ఉండబట్టే వైన్స్ నిర్వాకులు ఇంతటి దుస్సాహసానికి పాల్పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి, తిరుమల వైన్స్‌పై తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులు

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథనిలో ఈరోజు పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా మంథని పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది తమ విధుల నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.మంథని పట్టణంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలతో నివాళులు అర్పించారు. అధికారులు అమరవీరులకు సెల్యూట్ చేసి, వారి త్యాగాన్ని స్మరించుకున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో, శాంతిభద్రతల నిర్వహణలో పోలీస్ అమరవీరులు చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం మంథని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. వేదిక వద్ద పోలీస్ స్మారక దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసే బ్యానర్‌ను ప్రదర్శించారు.అమరవీరుల ఆదర్శాలను పాటిస్తూ, ధైర్యంతో, నిజాయితీతో ప్రజా సేవలో విధులు నిర్వర్తిస్తామని పోలీస్‌అధికారులు ప్రతిజ్ఞ చేశారు.

# విజయ దశమి వేళ డిసిసి జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నివాసంలో సందడి..

- ఆత్మీయంగా దసరా శుభాకాంక్షలు తెలిపిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు దంపతులు!

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి అక్టోబర్ 21**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, వారి అర్చన దంపతుల మర్యాదపూర్వక సందర్శన.. డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ కుటుంబానికి దసరా శుభాకాంక్షలు తెలిపారువిజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా రోజున పండుగ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ నివాసానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వారి సతీమణి అర్చన విచ్చేశారు.ఈ సందర్భంగా ఏలే మల్లికార్జున్ కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారికి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ సందర్భంగా జరిగిన ఈ ఆత్మీయ కలయిక కుటుంబ సభ్యుల మధ్య సంతోషాన్ని, పరస్పర ఆప్యాయతను ప్రతిబింబించింది.విజయదశమి పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని, ప్రతి ఒక్కరూ ఆనందంగా పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.విజయదశమి శుభాకాంక్షలతో.. ధర్మం, సత్యం, స్నేహభావం, ఐక్యత ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

# చెడుపై మంచి విజయం సాధించడమే విజయదశమి సందేశం

- ఘనంగా దసరా ఉత్సవాలు -- రావణ వధ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

**భూపాలపల్లి, అక్టోబర్ 21 మన ప్రజావాణి :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, చెడును దూరం చేసుకుని మంచితో స్నేహం చేయడమే దసరా పండుగ ముఖ్య ఉద్దేశమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.విజయదశమి సందర్భంగా మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ, దసరా ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక దసరా

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రపంచంలో పూలను పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జమ్మి చెట్టును పూజించడం, పెద్దల ఆశీర్వాదాలు తీసుకోవడం తెలంగాణ ప్రజల సంప్రదాయమని తెలిపారు. రాష్ట్రంలోని ముఖ్యమైన పండుగల్లో దసరా ఒకటని, భూపాలపల్లి మున్సిపాలిటీ

ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.సింగరేణి, జెన్‌కోతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో భూపాలపల్లి జిల్లాను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

దుర్గుణాలను తొలగించుకోవాలి: కలెక్టర్

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. రావణ దహనం ద్వారా చెడును అంతం చేయాలనే సందేశంతో పాటు మనలోని అహంభావం, దురాశ, అసత్యం వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే నైతిక విలువలను ఈ పండుగ చాటుతుందని వివరించారు. భూపాలపల్లి జిల్లా

కేంద్రంతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మండలంలో దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు.

ప్రకృతిని ప్రేమించడం మన సంస్కృతి: ఎస్పీ

జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించడం, పుట్టిన గడ్డను గౌరవించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమై పండుగలను జరుపుకోవడం మన సంస్కృతిలో భాగమన్నారు. బతుకమ్మ పండుగ మహిళా శక్తిని గౌరవించడంతో పాటు మహిళల అభ్యున్నతి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల ప్రాధాన్యతను చాటుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జుక్కల్ ఎస్పై మురళి కు కౌలాస్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి 21**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం ఎస్పై మురళి కు కౌలాస్ గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్ దసరా పండుగ దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమ దసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన రోజుగా, శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించిన సందర్భానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.తెలంగాణలో దసరా పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ పల్లెలు, పట్టణాలు పూల సౌందర్యంతో కళకళలాడుతాయి. విజయదశమి రోజున కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు.ఈ పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతోపాటు ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను చాటిచెబుతుంది. చెడు ఆలోచనలను విడనాడి మంచి మార్గంలో పయనించాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని దసరా పండుగ సందేశమిస్తోంది.ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు అందరూ అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు.

# తక్కువ సాగు విస్తీర్ణం.. వరి పంట కి భారీ డిమాండ్!

- గరిడేపల్లి మండలం లో మొదలైన వరి కోతలు అన్నదాతల్లో ఆనందం

**గరిడేపల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి)**గారిడేపల్లి మండలం లోవరి కోతలు ప్రారంభమయ్యాయి. ఈసారి తక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేయడంతో మార్కెట్‌లో వరి ధాన్యానికి భారీ డిమాండ్ ఏర్పడుతోంది. దీంతో పంట చేతికి వస్తున్న తరుణంలో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.గత సీజన్లతో పోలిస్తే ఈసారి వరి సాగు విస్తీర్ణం తగ్గడంతో ధాన్యానికి డిమాండ్ పెరుగుతోందని రైతులు భావిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరి కోతలు మొదలుకావడంతో వ్యవసాయ క్షేత్రాలు సందడిగా మారాయి. పంటను కోసి ధాన్యాన్ని మార్కెట్‌కు తరలించేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.వరి సాగు కోసం రైతులు ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, కూలీలపై భారీగా పెట్టుబడులు పెట్టారు. ఈ నేపథ్యంలో ధాన్యానికి మంచి ధర లభిస్తే పెట్టుబడులు తిరిగి రావడంతో పాటు లాభాలు కూడా వస్తాయని రైతులు ఆశిస్తున్నారు.అయితే ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అవసరమైన ఏర్పాట్లు చేయాలని రైతులు కోరుతున్నారు. తేమ శాతం, గన్నీ సంచులు, రవాణా, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మొత్తానికి.. తక్కువ సాగు విస్తీర్ణం నేపథ్యంలో వరి ధాన్యానికి డిమాండ్ పెరుగుతుందన్న అంచనాలు రైతుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. పంటకు గిట్టుబాటు ధర లభిస్తే ఈ సీజన్ తమకు కలిసివస్తుందని అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన మద్దూరు పోలీసులు

● ప్రజా వాణి వార్తకు"స్పందించిన"మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్

**మద్దూరు అక్టోబర్21, ప్రజా వాణి** ,మద్దూరు మండల కేంద్రంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించడం మరిచిన మద్దూరు పోలీసులు అనే వార్త ప్రజా వాణి స్పాట్ న్యూస్ లో ప్రచురితం కావడంతో స్పందించిన మద్దూరు ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ మధ్యాహ్నము 12:30 నిమిషాలకు పోలీస్ సిబ్బందితో కలిసి ఘనంగా పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై.మాట్లాడుతూ మంగళవారం రాత్రి బందోబస్తుకు వెళ్లడంతో నివాళులు అర్పించడం ఆలస్యం అయిందని అన్నారు.

# అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత రెడ్డి సతీష్ అరోరా

● బాలాజీనగర్ 15వ ఫేజ్‌లో ఘనంగా దసరా నవరాత్రి పూజలు

**కూకట్‌పల్లి అక్టోబర్ 21 (ప్రజావాణి):** దసరా నవరాత్రుల సందర్భంగా బాలాజీనగర్ డివిజన్‌లోని 15వ ఫేజ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ రెడ్డి సతీష్ అరోరా ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దసరా నవరాత్రుల పర్వదినాన అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతిసౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరుకున్నారు. కాలనీలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ కార్యక్రమంలో మండవ రాధేశ్యామ్, పాతూరు గోపి, రాజేష్ రాయ్, వెంకట్ రెడ్డితో పాటు 15వ ఫేజ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకట్ రాజు, జీవా, శ్రీనివాస్, ప్రవీణ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మాలధారణలో ఉన్న మహిళ దుర్మరణం

● ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు.. న్యాయం చేయాలని బంధువుల డిమాండ్

**గరిడేపల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని ఎల్.బి. నగర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాలధారణలో ఉన్న కాల సుజాత అనే మహిళ మృతి చెందగా, పోలీస్ కానిస్టేబుల్ మండవ వెంకన్న తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో ఎల్.బి. నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్.బి. నగర్‌కు చెందిన కాల సుజాత గ్రామంలో రోడ్డు దాటుతున్న సమయంలో విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న గరిడేపల్లికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ మండవ వెంకన్న ప్రయాణిస్తున్న వాహనం ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుజాతకు తీవ్ర గాయాలయ్యాయి. కానిస్టేబుల్ వెంకన్న కాలు విరగడంతో పాటు శరీరంపై బలమైన గాయాలయ్యాయి.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మిర్యాలగూడలోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సుజాత పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు సమాచారం. కానిస్టేబుల్ వెంకన్నకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

న్యాయం చేయాలని బంధువుల డిమాండ్

సుజాత మృతితో ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, తగిన నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ వారు ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# దసరా పర్వదినాన పత్తి కొనుగోళ్లకు శ్రీకారం!

● భైంసా ఎస్ఎస్ కాటన్ ఇండస్ట్రీస్‌లో ముహూర్తపు కొనుగోళ్లు ప్రారంభం.. క్వింటాల్‌కు రూ.9,351 చెల్లింపు.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని నాయకుల సూచన

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, అక్టోబర్ 21:**-దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఎస్ఎస్ కాటన్ ఇండస్ట్రీస్‌లో పత్తి కొనుగోళ్లకు మంగళవారం ముహూర్తం చేశారు. మిల్లు నిర్వాహకులు సందీప్ పటేల్, మరియు శివాజీ పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. పత్తి తీసుకొచ్చిన వాహనాలతో పాటు తూకం యంత్రాలకు పూజలు నిర్వహించి, ఈ సీజన్ రైతులకు, వ్యాపారులకు లాభదాయకంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పత్తి విక్రయించేందుకు మిల్లుకు వచ్చిన పలువురు రైతులను వ్యాపారులు శాలువాలతో సత్కరించారు. కొనుగోలు చేసిన పత్తికి క్వింటాల్‌కు రూ. 9,351 చొప్పున చెల్లిస్తున్నట్లు మిల్లు యజమానులు వెల్లడించారు. పత్తి నాణ్యత, తేమ శాతం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటూనే రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడాలని వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా సాగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మిల్లు నిర్వాహకులు సందీప్ పటేల్ మరియు శివాజీ పటేల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజా కాటన్ ట్రేడింగ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ యోగేష్ వర్మ, కమిషన్ ఏజెంట్లు, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలకు అశ్రునివాళి

● భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్మారక దినోత్సవం

**భూపాలపల్లి, అక్టోబర్ 21 మన ప్రజావాణి :** దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 154 మంది పోలీస్ అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పించి, పుష్పాంజలి ఘటించారు. అమరవీరుల సేవా స్ఫూర్తిని కొనసాగించాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులను అధికారులు పరామర్శించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే

గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళు

లర్పించారు. అమరవీరుల త్యాగం చిరస్మరణీయం.. వారి సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకం. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ శాఖ అంకితభావంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక పండుగ సాయన్న!

● అక్టోబర్ 22న గ్రామగ్రామాన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి
● కొల్లాపూర్‌లో పోస్టర్ ఆవిష్కరణ.. బహుజన సమాజానికి నాయకుల పిలుపు

**చిన్నంబావి , అక్టోబర్ 21 (ప్రజావాణి):**తెలంగాణరాబిన్‌హుడ్‌గా ప్రజల్లో గుర్తింపు పొందిన పండుగ సాయన్న జయంతిని ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో ఘనంగానిర్వహించాలని తెనుగోళ్ల తాలూకా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచిన పండుగ సాయన్న జీవిత చరిత్రను, ఆయన పోరాట స్ఫూర్తిని, ఆశయాలను ప్రజల్లోకివిస్తృతంగా తీసుకెళ్లాలనే సంకల్పంతో కొల్లాపూర్‌లో జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. కొల్లాపూర్‌లోని గంగాభవాని ఆలయ ప్రాంగణంలో తెనుగోళ్ల తాలూకా కమిటీ అధ్యక్షుడు గడ్డికోపులశివప్రసాద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంనిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పండుగ సాయన్న జయంతి కేవలం వేడుక

మాత్రమే కాదని, బహుజన సమాజంలోసామాజిక చైతన్యాన్ని పెంపొందించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు.

పండుగ సాయన్న స్ఫూర్తిని భావితరాలకు అందించాలి!

పండుగ సాయన్న చరిత్రను ప్రతి ఒక్కరూతెలుసుకోవాలని, ఆయన పేరునుగ్రామగ్రామానమారుమోగించాలని నాయకులు పిలుపునిచ్చారు. బహుజన వర్గాల ప్రజలు ఐక్యంగా ముందుకు వచ్చి జయంతివేడుకలను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహించాలని

ప్రకటించిన నేపథ్యంలో, అక్టోబర్ 22న ప్రతి గ్రామంలో జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి పండుగ సాయన్నకు ఘననివాళులర్పించాలనిసూచించారు.

గ్రామగ్రామాన సాయన్న నినాదం.. బహుజన సమాజంలో నూతన చైతన్యం!

పండుగ సాయన్న ఆశయాలు, ప్రజల్లో ఆయనకు ఉన్న గుర్తింపు, ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాల్సిన అంశాలనుయువతకు వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు మృతి పోలీస్ శాఖకు తీరని లోటు!

● అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన ఎస్పీ డా. జి. జానకి షర్మిల
● బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, అక్టోబర్ 21:**-నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గడపలే బాబు (హెచ్‌సీ 2228) రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో గత రాత్రి భైంసా పట్టణంలో జరిగిన ప్రమాదంలో ఆయన మృతి చెందారు. ఆయన మరణం పోలీస్ శాఖకు తీరని లోటని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పేర్కొన్నారు. హెడ్ కానిస్టేబుల్ గడపలే బాబు స్వగ్రామమైన నిర్మల్ జిల్లా తానూర్ మండలం బెంబేరా గ్రామంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆయన పార్థివదేహంపై పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకున్నారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని, అవసరమైన సహాయ

సహకారాలు అందిస్తుందని ఎస్పీ భరోసా కల్పించారు. విధి నిర్వహణలో గడపలే బాబు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భైంసా ఏఎస్పీ ఎస్. సాయికిరణ్, ఐపీఎస్, ముధోల్ సీఐ రవీందర్ నాయక్, తానూర్

ఎస్ఐ షేక్ జుబేర్ ఖాన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు దండేకర్ సాయికుమార్, పోలీస్ సిబ్బంది, బంధుమిత్రులు పాల్గొని గడపలే బాబుకు కన్నీటి నివాళులర్పించారు.

# కార్మిక హక్కుల కోసం సీఐటీయూ సమరభేరి

■ ఈ నెల 25,26 తేదీల్లో చలో హైదరాబాద్ మహాధర్నా.
■ కార్మికులు,ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలి.
■ కార్మిక సంఘం సిఐటియూ పిలుపు.

**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి అక్టోబర్ 21**రామగుండం గోదావరిఖని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 25,26 తేదీల్లో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న 'చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం రామగుండం-2 ఏరియాలోని ఓసీపీ త్రి కృషి భవన్‌లో మహాధర్నా వాల్ పోస్టర్లను పిట్ కమిటీ నాయకులు,కార్మికుల సమక్షంలో ఆవిష్కరించారు.

కార్మికుల హక్కులను కాపాడుకోవాలి.....

ఈ సందర్భంగా సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి కుంట

ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ..కార్మికుల హక్కులను పరిరక్షించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,ప్రతి కార్మికుడికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత,సమగ్ర సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిలిపివేసి, వాటిని పరిరక్షించాలని కోరారు.సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు.

రెండు రోజులపాటు మహాధర్నా...

ఈ నెల 25న ఆదివారం పారిశ్రామిక రంగం, ప్రైవేటు పరిశ్రమలు,సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ శాఖలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు,కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు మహాధర్నాలో పాల్గొననున్నట్లు నాయకులు తెలిపారు. 26న సోమవారం అంగన్‌వాడీ,ఆశా, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, హమాలీలు, బీడీ కార్మికులు, మున్సిపల్, వైద్య సిబ్బంది, రవాణా కార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పెన్షనర్లు,ఇతర అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని తమ నిరసన తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు.రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించనున్న ఈ మహాధర్నాకు కార్మికులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను సాధించుకోగలమని స్పష్టం చేశారు.పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నరసాంబరావు, రాంప్రసాద్, వినేష్‌తో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# బైంసాలో చర్మవ్యాధులతో వీధి కుక్కల సంచారం!

- చిన్నారుల భద్రతపై అధికారుల నిర్లక్ష్యమెందుకు? ప్రజారోగ్యంపై ఆందోళన

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, అక్టోబర్ 21:-**బైంసా పట్టణంలోని పలు ప్రాంతాల్లో చర్మ సమస్యలతో బాధపడుతున్నట్లు కనిపిస్తున్న వీధి కుక్కల సంచారం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా వాసవి హైస్కూల్, నరసింహ నగర్, మార్కెట్ ఏరియా, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మటన్ మార్కెట్ పరిసరాల్లో ఇలాంటి కుక్కలు కనిపిస్తున్నాయనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కుక్కల శరీరంపై వెంట్రుకలు రాలిపోవడం, చర్మం నల్లగా మారడం,పొలుసులు ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నారా? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

పాఠశాలల పరిసరాల్లో చిన్నారులకు ముప్పు ఉందా?

విద్యార్థులు రాకపోకలు సాగించే పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో వీధి కుక్కల సంచారం తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తోంది. చర్మవ్యాధుల లక్షణాలతో కనిపించే కుక్కలను చిన్నారులు ఆసక్తితో దగ్గరకు వెళ్లి తాకే ప్రమాదం ఉంది. కొన్ని రకాల చర్మవ్యాధులు, ముఖ్యంగా గజ్జి, ఫంగల్ ఇన్ఫెక్షన్లు జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. అయితే కేవలం ఫొటోలు లేదా బాహ్య లక్షణాలను బట్టి కుక్కలకు ఏ వ్యాధి ఉందో నిర్ధారించడం సాధ్యం కాదు. పశువైద్యులు పరీక్షలు నిర్వహించి వాస్తవ పరిస్థితిని వెల్లడించాలి.

ప్రజారోగ్యంపై ముందస్తు చర్యలు ఎక్కడ?

సమస్య తీవ్రమైన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అప్రమత్తమై చర్యలు చేపట్టడం అధికారుల బాధ్యత. వ్యాధి లక్షణాలతో కనిపించే వీధి కుక్కలను గుర్తించి పశువైద్య పరీక్షలు

నిర్వహించడం, అవసరమైన చికిత్స అందించడం, కుక్కల టీకాలు మరియు ప్రజల భద్రతకు సంబంధించిన చర్యలను సమన్వయంతో చేపట్టడం అత్యవసరం. బైంసా మున్సిపల్ అధికారులు, పశువైద్యశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

చర్మవ్యాధుల లక్షణాలు కనిపించే వీధి కుక్కలను చేతులతో తాకకూడదు. చిన్నారులను వాటికి దూరంగా ఉంచాలి. కుక్కను తాకినట్లయితే చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. కుక్క కరిచినా, గీరినా లేదా దాని లాలాజలం తెరిచి ఉన్న గాయం, కళ్లలో లేదా నోటిలో తగిలినా వెంటనే గాయాన్ని సబ్బు, ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలు కడిగి వైద్య సహాయం పొందాలి. రేబిస్ నివారణ చికిత్స అవసరమైతే ఆలస్యం చేయకూడదు.

మూగజీవాల సంరక్షణతోపాటు ప్రజల భద్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలి

వీధి కుక్కలను క్రూరంగా తరిమేయడం లేదా హింసించడం

సమస్యకు పరిష్కారం కాదు. వాటికి తగిన వైద్య చికిత్స అందించడంతోపాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలి. జంతు సంక్షేమం, ప్రజారోగ్యం రెండింటినీ దృష్టిలో ఉంచుకుని అధికారులు వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారా?

వాసవి హైస్కూల్, నరసింహ నగర్, మార్కెట్ ఏరియా, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మటన్ మార్కెట్. పోలీస్ స్టేషన్ ఏరియా పరిసరాల్లో పరిస్థితిని అధికారులు స్వయంగా పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాధి లక్షణాలతో కనిపించే కుక్కలకు వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతోపాటు పాఠశాలల పరిసరాల్లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజల్లో భయాందోళనలు పెరగకముందే అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలి. బైంసా పట్టణ ప్రజల ఆరోగ్యం, చిన్నారుల భద్రత, మూగజీవాల సంరక్షణపై సంబంధిత శాఖలు ఇప్పటికైనా దృష్టి సారిస్తాయా? అన్నది వేచి చూడాలి.

# కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

- విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే.. బీఆర్ఎస్ నేతల సందడి

**కూకట్‌పల్లి అక్టోబర్ 21 (ప్రజావాణి):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాలను అందించాలని కోరుకున్నారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్ కుమార్, పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి తదితరులు కేటీఆర్‌ను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ మర్యాదపూర్వక భేటీతో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుల మధ్య పండుగ సందడి నెలకొంది.

# మహిళా సమైక్య భవనం, సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ శేట్కర్ గారు,గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు

**నారాయణఖేడ్ నియోజకవర్గం :-(ప్రజావాణి) ఇంచార్జ్ మదుసుదన్** నారాయణఖేడ్ మండల పరిధిలోని పిప్రి గ్రామంలో ఈరోజు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని, అలాగే సీసీ రోడ్డును గౌరవ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ సురేష్ కుమార్ శేట్కర్ గారు, గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో మహిళల అభ్యున్నతికి, వారి సంఘటిత శక్తిని మరింత బలోపేతం చేయడానికి మహిళా సమైక్య భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంలో సీసీ రోడ్డు కీలక పాత్ర పోషిస్తుందని నాయకులు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళా సాధికారత, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ సర్పంచ్ మారుతి, పండరి రెడ్డి నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తాహెర్ అలీ సీనియర్ నాయకులు,షారూఖాన్ మున్సిపల్ కౌన్సిలర్, రామచందర్ నాయక్ మాజీ ఎంపీపీ, నెహ్రూ నాయక్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాన్న కష్టాలకు కూతురి విజయంతో గౌరవం!

- శవాలకు పోస్టుమార్టం చేసే చిన్న ఉద్యోగి కూతురు.. నీట్‌లో ప్రతిభ చాటి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన తాడేవార్ నిఖిల
- విద్యార్థినిని సన్మానించిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, భైంసా, అక్టోబర్ 21:--**కష్టాలు ఎన్నున్నా కూతురి చదువే తన జీవితానికి వెలుగునిస్తుందని నమ్మిన ఓ తండ్రి.. తండ్రి పడుతున్న కష్టాలను దగ్గరగా చూసి, ఆయనకు గౌరవం తీసుకురావాలనే సంకల్పంతో చదువులో రాణించిన ఓ కుమార్తె.. ఈ ఇద్దరి జీవితాల్లో చోటుచేసుకున్న భావోద్వేగ ఘట్టమిది. భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన తాడేవార్ కరుణాకర్ కుమార్తె తాడేవార్ నిఖిల సాధించిన విజయం పలువురికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

భైంసా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ విభాగంలో పోస్టుమార్టం నిర్వహించే వైద్యులకు సహాయకుడిగా తాడేవార్ కరుణాకర్ విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ ఉద్యోగంతో కుటుంబాన్ని పోషిస్తూ, తన కుమార్తె ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తండ్రి కష్టాలను దగ్గరగా చూస్తూ పెరిగిన నిఖిల కూడా ఆయన ఆశయాన్ని తన లక్ష్యంగా మార్చుకుంది. వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పట్టుదలగా చదివి నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచింది. తెలంగాణ రాష్ట్రంలో మంచి మార్కులు సాధించి, కొడంగల్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. ఒకవైపు ఆసుపత్రి మార్చురీ విభాగంలో విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న తండ్రి.. మరోవైపు వైద్యురాలిగా ఎదగాలనే లక్ష్యంతో కష్టపడి చదివిన కుమార్తె. వీరి ప్రయాణం తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని, వారి కలలను నెరవేర్చాలనే తపనకు నిదర్శనంగా నిలుస్తోంది. తండ్రి వృత్తి చిన్నదా, పెద్దదా అన్నది కాకుండా, కుటుంబం కోసం ఆయన పడుతున్న శ్రమను గుర్తించి, ఆయనకు గర్వకారణంగా నిలవాలనే

నిఖిల సంకల్పం ఆమె విజయానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. తాడేవార్ నిఖిల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన విషయం తెలుసుకున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు. సాధారణ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న కరుణాకర్ కుమార్తె వైద్య విద్యలో సీటు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావడం గర్వకారణమని, విద్యతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని అన్నారు. నిఖిల భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఆమె తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి సైతం తాడేవార్ నిఖిల సాధించిన విజయాన్ని అభినందిస్తూ ఆమెను సన్మానించారు. కష్టపడి చదివి వైద్య విద్యలో సీటు సాధించడం గర్వకారణమని పేర్కొంటూ, నిఖిల భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. కుమార్తె ఉన్నత విద్య కోసం కృషి చేసిన తండ్రి




కరుణాకర్‌ను కూడా అభినందించారు. తండ్రి కష్టానికి కూతురి విజయమే నిజమైన గౌరవం. మార్చురీ విభాగంలో వైద్యులకు సహాయకుడిగా పనిచేస్తున్న కరుణాకర్ కుమార్తె భవిష్యత్తులో తెల్లకోటు ధరించి వైద్యురాలిగా ప్రజలకు సేవ చేయబోతుండటం ఆ కుటుంబానికి మధురమైన గర్వకారణం. తాడేవార్ నిఖిల సాధించిన ఈ విజయం కష్టపడి చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చని నిరూపించడమే కాకుండా, తల్లిదండ్రుల త్యాగాలను గుర్తించి వారి కలలను సాకారం చేయాలనుకునే ప్రతి విద్యార్థికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# రిటైర్డ్ సింగరేణి కార్మికుడి ఆత్మహత్య

- నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు.

**కమాన్‌పూర్,మన సమగ్ర ప్రజావాణి అక్టోబరు 21** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు వైనాల సాంబయ్య 72 బుధవారం మృతి చెందాడు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కమాన్‌పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. మరణంలోనూ మానవత్వం చాటిన కుటుంబం....సాంబయ్య మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులు,ఇతరులకు చూపునిచ్చే గొప్ప నిర్ణయం తీసుకున్నారు.మృతుడి నేత్రాలను దానం చేసేందుకు కుమారులు వైనాల రాజు, వినోద్,కుమార్తె లావణ్యతో పాటు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు.దీంతో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.సాంబయ్య నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి చూపు లభించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. విషాద సమయంలోనూ నేత్రదానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు,పలువురు రాజకీయ నాయకులు అభినందించారు. నేత్రదానంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సాంబయ్య కుటుంబం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.

# స్వర్ణగిరిలో ఘనంగా పవిత్రోత్సవాలు...

- అక్టోబర్ 22 నుంచి 26 వరకు.
- పలు వాహనాలపై దర్శనమివ్వనున్న స్వర్ణగిరీషుడు.
- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలను పొందాలి.
- స్వర్ణగిరి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు.
- పవిత్రోత్సవాలను విజయవంతం చేయాలి ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీ మన్నారాయణ రామా నుజ జీయర్ స్వామి మంగళా శాసనాములతో, శ్రీమద్ ఉభయ వేదాంతా చార్య పీఠం శ్రీరంగం వారి సాంప్రదాయ సలహాలు , సూచనలతో స్వర్ణ గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి పవిత్రోత్సవాలను అక్టోబర్ 22 నుంచి 26 వరకు ఐదు రోజులపాటు వైదిక క్రతువులు విశేష పూజలు , పవిత్ర సమర్పణలు , వాహన సేవలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సనాతన ధర్మ సాంప్రదాయంలో పవిత్రోత్సవాలకు విశేష మైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందన్నారు. ఆలయంలో నిత్యం నిర్వహించే పూజలు , అర్చనలు , కైంకర్యాలు , తదితర ధార్మిక కార్య క్రమాలలో తెలిసి తెలియక సంభవించిన లోపాలకు ప్రాయశ్చిత్తంగా ఆలయ పవిత్రతను మరింత పరిరక్షిస్తూ సర్వలోక క్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఈ ఉత్స వాలను నిర్వ హిస్తారు. స్వామివారి దివ్య అనుగ్రహం సమస్త

భక్తజనులపై ప్రసరించాలని , ప్రజలందరికీ ఆయు రారోగ్యాలు , సుఖ శాంతులు సౌభాగ్యాలు కలగాలని ప్రార్థిస్తూ పవిత్రోత్సవాలను సంప్రదాయబద్ధంగా జరుపుతున్నట్లు తెలిపారు. వేదమంత్రాలు నడుమ జరిగే పవిత్ర క్రతువులు , హోమాలు విశేష అర్చనలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించనున్నాయి. స్వర్ణగిరీషుడు వివిధ వాహనాలపై కొలువుదీరి భక్తులకు దర్శనం ఇవ్వడం ఈ ఉత్సవాలలో మరో గొప్ప విషయం. భక్తి వైదిక సాంప్రదాయం ఆధ్యాత్మిక వైభవాల సమ్మేళనంగా స్వర్ణగిరి క్షేత్రంలో ఐదు రోజులపాటు పండుగ వాతావరణం సంతరించు కుంటున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పవిత్రోత్సవాలలో భాగంగా అక్టోబర్ 22 గురువారం రోజు ఉత్సవ ప్రారంభం స్నపన తిరు మంజనం (అభిషేకం) , ఉదయం సూర్యప్రభ వాహన సేవ , సాయంత్రం పెద్ద శేష వాహన సేవ , అక్టోబర్ 23 శుక్రవారం రోజున వేద పారాయ ణం ఉదయం గజవాహన సేవ అంకురారోపణం , పవిత్రధివాసము , సాయంత్రం హనుమంత వాహన సేవ , అక్టోబర్ 24 శనివారం రోజున పవిత్ర ఆదివాస హోమం , వసంతోత్సవం ఉదయము కల్పవృక్ష వాహన సేవ , సాయంత్రం చంద్రప్రభ వాహన సేవ అక్టోబర్ 25 ఆదివారం రోజున సహస్ర తులసినామార్చన ఉదయం చిన్న శేష వాహన సేవ , సాయంత్రం సర్వ భూపాల వాహన సేవ , అక్టోబర్ 26 సోమవారం రోజున అష్టోత్తర శతకల శాభిషేకం , మహా పూర్ణాహుతి , పవిత్ర అవరోహణం , ఉదయం మహా కుంభ ప్రోక్షణ , పవిత్ర ప్రధానం , సాయంత్రం గోదోహణం , శరత్ పౌర్ణమి గరుడవాహన సేవలను నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఐదు రోజులపాటు జరిగే ఈ పవిత్రోత్సవాలలో భక్తులందరూ కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య మంగళ దర్శనాన్ని చేసుకుని స్వామి వారి కృప కటాక్షాలను పొంద గలరని తెలిపారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలతో కలిసి అలై బలై వేడుకల్లో పాల్గొన్న

- జీ ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ నాయకులు గుల్లపు మచ్చేందర్ -- ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 21 సంగారెడ్డి జిల్లా**నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలందరితో పండుగ ఆనందాన్ని పంచుకున్న గుల్లపు మచ్చేందర్ నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా విజయదశమి (దసరా) పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలతో కలిసి అలై బలై కార్యక్రమంలో పాల్గొని పండుగ సంతోషాలను పంచుకున్న GMR ఫౌండేషన్ చైర్మన్, BRS పార్టీ నాయకులు గుల్లపు మచ్చేందర్ అలై బలై కార్యక్రమం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ ప్రజల మధ్య ఆప్యాయతను, సోదరభావాన్ని, ఐకమత్యాన్ని చాటిచెప్పింది. ఈ వేడుకలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొనడంతో పండుగ వాతావరణం సందడిగా మారింది. ప్రజలతో మమేకమైన గుల్లపు మచ్చేందర్ అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సంతోషాలు నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు పరస్పర ప్రేమాభిమానాలతో, ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరుకున్నారు.ప్రజలతో మమేకమవుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు గౌరవం ఇస్తూ, పండుగ వేళ అందరితో ఆనందాన్ని పంచుకున్న +వీ= పాల్గొనడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకతను సంతరించుకుంది. విజయదశమి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి నివాసంలో ఘనంగా 'అలయ్-బలయ్' వేడుకలు

**నారాయణఖేడ్ నియోజకవర్గం:- (ప్రజావాణి) ఇంచార్జ్ మదుసుదన్** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి స్వగృహంలో 'అలయ్-బలయ్' కార్యక్రమం అత్యంత ఉత్సాహపూరిత, ఆత్మీయ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారితో పాటు సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి గారు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి గార్లను నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ 'అలయ్-బలయ్' శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## దసరా సెలవుల అనంతరం పాఠశాల పునఃప్రారంభం

- ఇంటర్ విద్యార్థులకు అక్టోబర్ 22 నుంచి తరగతులు.. 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు 23న ప్రారంభం

**మడికొండ, అక్టోబర్ 21 (ప్రజావాణి):** దసరా సెలవులు ముగియడంతో మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల పునఃప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపాల్ జి. జయశ్రీ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు అక్టోబర్ 22వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం కానుండగా, 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అక్టోబర్ 23వ తేదీ నుంచి పాఠశాల పునఃప్రారంభం కానుందని ఆమె వెల్లడించారు.
విద్యార్థులు నిర్ణీత తేదీల్లో పాఠశాల, కళాశాలకు హాజరై తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని ప్రిన్సిపాల్ జి. జయశ్రీ సూచించారు. సెలవుల అనంతరం విద్యార్థులంతా తిరిగి తరగతులకు హాజరయ్యేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి

- దసరా సందర్భంగా ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన 'రేవంతన్న టీం' సభ్యుడు

**ఘట్ కేసర్, అక్టోబర్ 21 (ప్రజావాణి):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని 'రేవంతన్న టీం' సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాల తో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం శ్రీకాంత్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంచాల మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు

- పార్టీ నాయకులు, సీనియర్ నే తలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా. అక్టోబర్ 21 (ప్రజావాణి)మంచాల:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచాల మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తమ వ్యవసాయ క్షేత్రంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడంతో వ్యవసాయ క్షేత్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్దూరు పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ

**మద్దూరు అక్టోబర్21, ప్రజా వాణి,** మద్దూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో దసరా పండుగను పురస్కరించుకొని ఎస్సై మహమ్మద్ ఆసీఫ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు పూజలు చేసిన అనంతరం మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు, సుఖ సంతోషాలతో కలిసి మెలిసి ప్రశాంత వాతావరణంలో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై తిరుమల బాబు, అర్చకులు పానుగంటి తిరుపతయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుడు ప్రమోద్ కుమార్‌కు ఘన నివాళి

- అంబేద్కర్ పార్కులో జ్ఞానమాల నిర్వహ ణ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**కూకట్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జ్ఞానమాల నిర్వహణ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని అంబేద్కర్ పార్కులో కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. గత ఏడాది నిజామాబాద్‌లో రౌడీషీటర్ చేతిలో హత్యకు గురైన సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్‌ను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు మాట్లాడుతూ.. దేశ భద్రతలో సైన్యం, పారామిలిటరీ బలగాలు, రాష్ట్ర పోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. దేశ సరిహద్దులను కాపాడటంలో సైన్యం, అంతర్గత భద్రతలో పారామిలిటరీ బలగాలు, స్థానికంగా శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించే పోలీసుల సేవలు మరువలేనివని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పించిన ఆయన, కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ మరణం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఆయన కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి అండగా నిలవాలని కోరారు. ముఖ్యంగా ప్రమోద్ కుమార్ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించి, ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన దిలీప్, జ్ఞానమాల సలహాదారులు బేగరి నరసింహ, పోతురాజు రమేష్, పసులది రాములు తదితరులు పాల్గొన్నారు. ఎంపల్లి ప్రమోద్ కుమార్

## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం...

- పోలీసుల సేవలు పోలీసు శాఖకు స్ఫూర్తిదాయకం
- అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం.
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జిల్లా ఎ స్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్
- సైదాపూర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21** యాదాద్రి భువనగిరి జిల్లా సైదాపూర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజు సంస్మరణ పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. పోలీస్ మాన్యు వల్ ప్రకారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ అమరవీరుల స్తూపం వద్ద పుష్ప గుచ్ఛాలు సమర్పించి వీర పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పరేడ్ కమాండర్ ఆర్ఐ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో సంస్మరణ పరేడ్ నిర్వ హించి , అమరవీరులకు శోక శస్త్రం సమర్పించారు. తదుపరి అధికారులు, పోలీసు సిబ్బంది అందరూ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ లాస్ట్ పోస్ట్‌కు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ ఆప్యాయంగా మాట్లాడి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసు కున్నారు. అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణ లో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని , వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. క్రింది అమర వీరుల కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. స్వర్గీయులు సంగి లక్ష్మీనారాయణ నల్గొండ , స్వర్గీయ ఎం.డి. అఫ్జల్ షరీఫ్ నల్గొండ ,స్వర్గీయ ఎం.డి. అహ్మద్ మొయినుద్దీన్ నల్గొండ , వి. లింగయ్య రామన్న పేట , శోభనాద్రిపురం , సి. హెచ్. నాగరాజు రసూల్ గూడెం , కట్టం గూర్ మండలాల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు లక్ష్మీనారాయణ, వినోద్ కుమార్ , డీఎస్పీ లు శ్రీనివాస్ నాయుడు , రవీందర్ , మధుసూధన్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , సురేష్ , సీఐలు శంకర్ , చంద్రబాబు , భాస్కర్ , మధుసూదన్ , ఆర్ఐలు శ్రీనివాస్ నాయుడు , లతీ ఫుద్దీన్ , జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్ఓ లు , ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాలోత్ నెహ్రూ నాయక్

- తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారులకు రూ.లక్ష ఆర్థిక భరోసా

**దోర్నకల్ నియోజకవర్గ ప్రతినిధి, అక్టోబర్ 21, ప్రజావాణి:** ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, తల్లిని కోల్పోయి దుఃఖంలో ఉన్న ఇద్దరు చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆర్థిక భరోసా కల్పించారు. చిన్నారుల భవిష్యత్తుకు అండగా నిలవాలనే ఉద్దేశంతో గతంలో ఇచ్చిన హామీ మేరకు బుధవారం రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
కురవి మండలం గాజా తండా గ్రామపంచాయతీ పరిధిలోని టేకులతండాకు చెందిన గూగులోత్ నరేష్ భార్య కళ్యాణి కుటుంబ కలహాల నేపథ్యంలో రెండు నెలల క్రితం ఆత్మహత్య చేసుకోవడం విషాదాన్ని నింపింది. తల్లిని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల పరిస్థితిని తెలుసుకున్న మాలోత్ నెహ్రూ నాయక్, వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఒక్కో చిన్నారి పేరుపై రూ.50 వేల చొప్పున మొత్తం రూ.లక్ష డిపాజిట్ చేస్తానని ప్రకటించారు. ఈ క్రమంలో ఇచ్చిన మాట ప్రకారం బుధవారం టేకులతండాలోని చిన్నారుల ఇంటికి స్వయంగా వెళ్లి, ఇద్దరు చిన్నారుల కోసం మొత్తం రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని తన చర్యతో చాటిచెప్పారు.

మానవత్వమే నాయకత్వానికి నిదర్శనం
రాజకీయాలకు అతీతంగా మానవత్వానికి ప్రాధాన్యతనిస్తూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. తల్లిని కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తుపై భరోసా కల్పించేందుకు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మాలోత్ నెహ్రూ నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.
మాటలు చెప్పడం కాదు.. చేతల్లో చూపించడమే నిజమైన నాయకత్వం. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, అవసరమైన సమయంలో ఆదుకునే నాయకులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.
పలువురు నాయకుల పాల్గొనడం
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు శివలాల్, ఉప సర్పంచ్ హాసిలి వీరన్న, గ్రామ అధ్యక్షుడు వాసు నాయక్, వార్డు సభ్యుడు నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కిషన్, విజయ్, వెంకన్న, శంకర్, సూర్య, వీరన్న, నరీయ తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో ఘనంగా జమ్మి పూజలు!

- దసరా పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవాదాయ కమిటీ సభ్యులు
- గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డిఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేడుకలు

**చిన్నంబావి , ప్రజావాణి: అక్టోబర్ 21** దసరా పండుగను పురస్కరించుకుని గూడెం గ్రామంలో జమ్మి పూజలను భక్తిశ్రద్ధలతో,ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలునిర్వహించి, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం గ్రామంలోఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది. దేవాదాయ కమిటీ అధ్యక్షుడు మేకల హుస్సేన్ యాదవ్,ఉపాధ్యక్షుడు గొంది పర్ల శివ యాదవ్,తూముకుంట కుర్మయ్యతో పాటు గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జమ్మి పూజాకార్యక్రమాలనుఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జమ్మి ఆకుల ప్రాముఖ్యతను, దసరా పండుగలో వాటికి ఉన్న విశిష్టతను గుర్తుచేసుకుంటూ సంప్రదాయాలను కొనసాగించారు. దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకులను పరస్పరం అందించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం మన సంస్కృతిలో ప్రత్యేకమైన ఆచారమని పెద్దలు పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమిని జరుపుకుంటూ, గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామంలో పండుగ సంప్రదాయాలను కాపాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. జమ్మి పూజలతో గూడెం గ్రామంలో దసరా పండుగ సందడి నెలకొంది.

## బీఆర్ఎస్‌కు షాక్.. కాంగ్రెస్‌లోకి యువ నాయకులు

- బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన సల్లకొండ శ్రీకాంత్
- ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక
- మాజీ కౌన్సిలర్ ఎల్లేష్, యువ నాయకుడు ఎన్నం శ్రీకాంత్ సైతం హస్తం గూటికి
- కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఆకర్షితులై చేరిక

**కాగజ్‌నగర్, (ప్రజావాణి):** పట్టణంలోని మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ సల్లకొండ భాగ్యలక్ష్మి కుమారుడు, యువ నాయకుడు సల్లకొండ శ్రీకాంత్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎల్లేష్, యువ నాయకుడు ఎన్నం శ్రీకాంత్ సైతం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు గారికి జుక్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన విజయ్ కుమార్ సైన్యం

**మన ప్రజావాణి ఆర్ సి ప్రతినిధి 21**కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దసరా పండుగ సంధర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారికి బొంపల్లి వార్ విజయ్ కుమార్ సైన్యం జుక్కల్ గ్రామ యువకులు , గ్రామస్తులతో కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు మాట్లాడుతూ...

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమ దసరా పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన రోజుగా, శ్రీరాముడు రావణాసురుడిపై విజయం సాధించిన సందర్భానికి గుర్తుగా దసరా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

తెలంగాణలో దసరా పండుగకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంది. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని తొమ్మిది రోజులపాటు వివిధ రూపాల్లో అలంకరించి భక్తులు ప్రత్యేక పూజలు

నిర్వహిస్తారు. బతుకమ్మ వేడుకలతో తెలంగాణ పల్లెలు, పట్టణాలు పూల సౌందర్యంతో కళకళలాడుతాయి. విజయదశమి రోజున కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఒకచోట చేరి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. ఈ పండుగ ప్రజల మధ్య ప్రేమాభిమానాలను పెంపొందించడంతోపాటు ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను చాటిచెబుతుంది. చెడు ఆలోచనలను విడనాడి మంచి మార్గంలో పయనించాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని దసరా పండుగ సందేశమిస్తోంది. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో

సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారులు అందరూ అభివృద్ధి సాధించాలని కోరుకుంటూ ప్రజలందరికీ దసరా పండుగ శు భాకాంక్షలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. బొంపల్లి వారి విజయ్ కుమార్ సైన్యం. తో పాటు వార్డ్ నెంబర్ సజ్జనవార్ సాయినాథ్, మోతే తుకారం పటేల్, నిరిది ప్రకాష్, యాదు, నర్సింగ్, రాజు, రవీందర్ బాలు, కుశాల్, యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దసరా అలయ్ బలయ్ ఆత్మీయ సమ్మేళనంలో

- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఎ.చంద్రశేఖర్ ని కలిసిన
- జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 21 సంగారెడ్డి జిల్లా**జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రివర్యులు డా॥ఏ. చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో దసరా పండుగను పురస్కరించుకొని నిర్వహించిన దసరా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డా॥ఎ.చంద్రశేఖర్ ని నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఆప్యాయంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజలతో ఆయన ఆత్మీయంగా ముచ్చటిస్తూ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలతో మమేకమవుతూ, వారి ఆప్యాయతను స్వీకరిస్తూ, పరస్పర స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు.

## యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

- భారత రాజ్యాంగమే మన దేశానికి దిక్సూచి
- అంబేద్కర్ యువజన సంఘం మహబూ బాబాద్ జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు

**గూడూరు మండల ప్రతినిధి:- అక్టోబర్ 21. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మధనాపురం గ్రామం లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం(1033/77) ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని, గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్కల ఆరోగ్యం (ఆకాష్)అధ్యక్షతన ఏర్పాటుచేసిన, ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు హాజరై, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, ఆయనను స్మరించుకున్నారు. అనంతరం కామ సంజీవరావు మాట్లాడుతూ... అంబేద్కర్ యువజన సంఘం మాతృ సంఘంగా గుర్తింపు పొందింది, సంఘంలో పనిచేసిన వారందరూ సంఘ భవిష్యత్తు కోసం అడుగులు వేయాలని, వినయ విధేయతలు సంఘానికీ ముఖ్యమని, సభ్యులంతా సంఘ ప్రాథమిక సభ్యత్వం తీసుకుపోవాలని, సంఘం ఆధ్వర్యంలో 50 సంవత్సరాల

కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ శాఖ సభ్యుడు సంఘ అభివృద్ధికి తోడ్పడాలని, యువకులు అంబేద్కర్ ను ఆదర్శం తీసుకొని గ్రామ అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించి సామాజిక చైతన్యం పొందాలని, సమాజాన్ని అభివృద్ధి పరచాలని, యువకులు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పనిచేసే సంఘ నిర్మాణం కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ఈదునూరు వెంకటేశ్వర్లు, మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు

కందిక సుమన్, పాపాయి పేట గ్రామ శాఖ అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్, అశోక్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్కల యాదగిరి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి బొక్కల మహేందర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మనుబోతుల సంపత్, వ్యవస్థాపక అధ్యక్షుడు బొక్కస్వామి,కోశాధికారి పులిపాక స్వామి,సలహదారులు సలహా దారుడు మట్టి రాజు, సీనియర్ సభ్యులు, మన్నోతుల స్వామి, బొక్కల ప్రతాప్, బొక్కల స్వామి, బొక్కల శ్రీను, మనుబోతుల యాకయ్య, పులిపాక కుమార్, మన్నోతుల శీను, బొక్కల శ్యామ్, ముదిగొండ సాయి, బొక్క నరేష్, ముదిగొండ వెంకటేష్, ముదిగొండ వేణు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తుల కోలాహలం మధ్య జగద్గురువు జన్మదిన వేడుకలు

- నరేంద్ర స్వామి 60వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు
- పల్లకిలో స్వామివారి చిత్రపటంతో భక్తుల ర్యాలీ
- భజనలు, భాజాభజంత్రీలతో ఆధ్యాత్మిక సందడి

**సిర్పూర్ (టి), (ప్రజావాణి):** మండలంలోని పారిగాం గ్రామంలో బుధవారం జగద్గురు రామానందాచార్య శ్రీ నరేంద్ర స్వామి 60వ జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక హనుమాన్ మందిరం నుంచి బస్టాండ్ కాలనీ వరకు స్వామివారి చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగించారు. భజనలు, భాజాభజంత్రీలు, ఆటపాటలతో ర్యాలీ సాగింది. అనంతరం హనుమాన్ మందిరంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. దీంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఆటపాటలతో శారదాదేవి ఊరేగింపు

- ఘనంగా నవరాత్రి ఉత్సవాలు
- ఆటపాటలతో అమ్మవారి ఊరేగింపు
- భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనం

**సిర్పూర్ (టి) (ప్రజావాణి):** మండలంలోని పారిగాం గ్రామం ఎలుములేవాడలో బుధవారం శారదాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు చివరి రోజు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం ఆటపాటలతో ఉత్సాహంగా అమ్మవారిని ఊరేగించి నిమజ్జనం చేశారు. భక్తుల కోలాహలం, అమ్మవారి నామస్మరణతో ఎలుములవాడలో సందడి నెలకొంది. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీక్లా తండాలో గుక్కెడు నీటి కోసం గోస.. పట్టించుకోని ప్రజా ప్రతినిధులు !

- ఎల్నియో ఎఫెక్ట్‌తో ఎండిపోతున్న గొంతుకలు.
- నెలలుగా మూతపడిన బాలవికాస్ ప్లాంట్.
- కలుషిత నీరు తాగుతూ రోగాల బారిన పడుతున్న తండా ప్రజలు.

**కేసముద్రం, అక్టోబర్ 21, ప్రజావాణి.**అధికారులు ఏసీ గదుల్లో సేదతీరుతుంటే.. అక్కడొక పల్లె గుక్కెడు స్వచ్ఛమైన నీటి కోసం అలమటిస్తోంది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల పరిధిలోని పీక్లా తండా గ్రామపంచాయతీలో త్రాగునీటి కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. నిత్యం వందలాది మందికి స్వచ్ఛమైన, సురక్షితమైన త్రాగునీరు అందించిన 'బాలవికాస్' నీటి కేంద్రం గత కొన్ని నెలలుగా మూతపడి దర్శనమిస్తోంది. దీనిపై పాలకులు కానీ, అధికారులు కానీ కనీసం కన్నెత్తి చూడకపోవడంపై తండా నివాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రైతుకు కరవు.. ప్రజలకు నీటి బరువు!

ఒకవైపు ఎల్నియో ప్రభావంతో వర్షాలు లేక, భూగర్భ జలాలు

అడుగంటిపోయి రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు తాగడానికి కూడా నీరు దొరక్క పీక్లా తండా ప్రజలు నరకం చూస్తున్నారు. బాలవికాస్ ప్లాంట్ బంద్ కావడంతో,మీటర్ల దూరం నడచి బావులు, వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి కలుషిత నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కలుషిత నీటిని తాగడం వల్ల తండాలో చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమస్య కాబట్టి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత స్థానిక పంచాయతీ అధికారులపై, మండల అధికారులపై ఉంది. కానీ నెలలు గడుస్తున్నా ప్లాంట్ రిపేరు చేయించాలన్న కనీస ఆలోచన అధికారులకు రాకపోవడం గమనార్హం. "మా ఓట్లతో గెలిచిన నాయకులు, జీతాలు తీసుకునే అధికారులు మా కష్టాలను ఎందుకు పట్టించుకోవడం లేదు?" అని తండా యువత ప్రశ్నిస్తోంది. ఈ తీవ్రమైన త్రాగునీటి సమస్యపై జిల్లా కలెక్టర్ , మండల పరిషత్ అధికారులు తక్షణమే స్పందించాలి. పీక్లా తండాలో మూతపడిన బాలవికాస్ నీటి కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, తండా ప్రజల ప్రాణాలతో ఆడుకోకుండా చూడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామస్థులంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని హెచ్చరిస్తున్నారు.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సతీష్ అరోరా

**కూకట్‌పల్లి అక్టోబర్ 21 (ప్రజావాణి):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)ను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా కూడా కేసీఆర్‌ను కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీలో పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు.

## ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు ఉచిత మందుల పంపిణీ

- ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలి
- అమెరికా డాక్టర్ నేరెళ్ల దామోదర్

**జమ్మికుంట అక్టోబర్ 21 (ప్రజావాణి)**జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని దుర్గామాత అమ్మవారి సన్నిధిలో శివాలయం దగ్గర చిన్నపిల్లలకు ఉచిత మందుల పంపిణీ కార్యక్రమంనిర్వహించారుఅమెరికా డాక్టర్ నేరెళ్ల దామోదర్ చేతుల మీదుగా చిన్నపిల్లలకు (0-16) సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మడిపల్లి గ్రామంలో గతంలో కూడా పెద్ద ఎత్తున అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులచే అన్ని రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఎంత ఎత్తుకు ఎదిగిన మూలాలు మర్చిపోకుండా పుట్టిన ఊరు పై ఉన్న మమకారంతో అమెరికా నుండి వచ్చి చిన్న పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వేద పండితులు రాజగోపాల్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి అర్చనలు ప్రత్యేక పూజలు చేశారుఈ సందర్భంగా డాక్టర్ నేరెళ్ల దామోదర్ మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊరుని ఎప్పుడూ మరిచిపోనని గ్రామానికి వైద్య పరంగా కానీ ఏ ఇతర మౌలిక అవసరాలకు గాని తన వంతు సహాయ సహకారాలు అందిస్తాననితెలిపారుదుర్గామాత ఆశీస్సులతో గ్రామంలోని

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలతో సిరి సంపదలు కలగాలని ప్రార్థించారుభక్తి భావంతో నిర్వహించిన పూజలతో అమ్మవారి సన్నిధిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోషిని సత్యనారాయణ శ్రీ దుర్గ భవాని అసోసియేషన్ సభ్యులు భవాని స్వాములు,భక్తులు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ ధర్మతేజ

- పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు, కార్యాచరణపై చర్చ

**బీర్కూర్:** బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగి ధర్మతేజ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు ప్రణాళికలు, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రి శివకుమార్ యాదవ్, కుర్రి కృష్ణ, విశాల్, రవి తదితరులు పాల్గొన్నారు.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళి

- వారి త్యాగాలు చిరస్మరణీయం.
- టూ టౌన్ సిఐ ప్రసాదరావు.

**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి అక్టోబర్ 21**పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు ఆధ్వర్యంలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరుడు కురుసం బాపు సమాధి వద్ద బుధవారం ఘనంగా నివాళులర్పించారు.సీఐ ప్రసాదరావు కురుసం బాపు సమాధికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది కొవ్వొత్తులు వెలిగించి అమరవీరులను స్మరించుకుంటూ మౌనం పాటించారు.

ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ.. ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో,ప్రజల ప్రాణాలు కాపాడటంలో పోలీసులు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని అన్నారు.పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రజాసేవకు అంకితం కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుధాకర్,కానిస్టేబుళ్లు సీహెచ్.రాజయ్య,జె. వెంకటేష్,ఎన్.విశ్వనాథ్, సీహెచ్.రామచంద్రం, ఎన్‌డీ.అఫ్రోజ్,మల్లేశ్వరి, శ్రీలత,అంజలి, హోంగార్డులు శ్రీధర్,మల్లేష్, విజయమణి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో కౌకొండ లయన్స్ వారియర్స్ జట్టు విజయం

- రూ.20 వేల ప్రథమ బహుమతి కైవసం.. విజేత జట్టుకు అభినందనలు

**కౌకొండ, అక్టోబర్ 21 (ప్రజావాణి):**దసరా పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా కౌకొండ గ్రామంలో రామంచ రాజేందర్, శనిగరపు సుహి ధర్ (లడ్డు)ఆధ్వర్యంలో అక్టోబర్ 15న ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. నడికూడ మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులను వివిధ జట్లుగా విభజించి ఈ పోటీలను నిర్వహించారు. టోర్నమెంట్ ఇన్‌చార్జిగా రామంచ రాజేందర్ వ్యవహరించారు.ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు అందజేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. పలు గ్రామాల జట్లు పోటీపడిన ఈ టోర్నమెంట్‌లో కౌకొండ గ్రామానికి చెందిన లయన్స్ వారియర్స్ జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.

జట్టు విజయంలో మేకల మధుకర్ కీలక పాత్ర

లయన్స్ వారియర్స్ జట్టు విజయానికి మేకల మధుకర్ కీలక పాత్ర పోషించారు. జట్టును ముందుండి నడిపిస్తూ విజయానికి కృషి చేశారు. గతంలో చర్లపల్లి జట్టుతో కలిసి పలు టోర్నమెంట్లలో పాల్గొని విజయాలు సాధించిన అనుభవం కూడా ఈ జట్టుకు ఉపయోగపడింది.

విజేతలకు బహుమతుల ప్రదానం

టోర్నమెంట్ ముగింపు సందర్భంగా గ్రామ ఓదెల శ్రీలత భాస్కర్ సర్పంచ్, ముక్కెర రాజు ఉపసర్పంచ్, మేకల సతీష్ మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యులు లింగాల తిరుప ఆర్ఎస్, పేర్వాల శరత్ , పూరెల్ల భాస్కర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, గుబిరే సుధాకర్ దీ=దా గ్రామ మాజీ ఉపాధ్యక్షుడు తదితరులు విజేత జట్టును అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతిని అందజేశారు. టోర్నమెంట్ ఇన్‌చార్జి రామంచ రాజేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజేత జట్టు సభ్యులు:

జన్నారపు శ్రీకాంత్ ( చంటి)

ఇల్లందుల నాగరాజు, మేకల మధుకర్, పసల వంశీ, చుక్క ప్రశాంత్, చుక్క రత్నాకర్, తాంపు రఘు, పున్నం చంద్రశేఖర్, మేకల రాజేష్, జన్నారం శ్రావణ్, చుక్క పవన్ కళ్యాణ్, కౌకొండ రాజు, కౌకొండ పూర్ణచందర్, ఎండి లాల్, ఎండి నవాబ్, చుక్క విజయ్.గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, యువకుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడానికి ఇటువంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో కౌకొండ లయన్స్ వారియర్స్ జట్టు విజయం

- రూ.20 వేల ప్రథమ బహుమతి కైవసం.. విజేత జట్టుకు అభినందనలు

**కౌకొండ, అక్టోబర్ 21 (ప్రజావాణి):**దసరా పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా కౌకొండ గ్రామంలో రామంచ రాజేందర్, శనిగరపు సుహి ధర్ (లడ్డు)ఆధ్వర్యంలో అక్టోబర్ 15న ప్రారంభమైన క్రికెట్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. నడికూడ మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులను వివిధ జట్లుగా విభజించి ఈ పోటీలను నిర్వహించారు. టోర్నమెంట్ ఇన్‌చార్జిగా రామంచ రాజేందర్ వ్యవహరించారు.ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.10 వేలు అందజేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. పలు గ్రామాల జట్లు పోటీపడిన ఈ టోర్నమెంట్‌లో కౌకొండ గ్రామానికి చెందిన లయన్స్ వారియర్స్ జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది.
జట్టు విజయంలో మేకల మధుకర్ కీలక పాత్ర
లయన్స్ వారియర్స్ జట్టు విజయానికి మేకల మధుకర్ కీలక పాత్ర పోషించారు. జట్టును ముందుండి నడిపిస్తూ విజయానికి కృషి చేశారు. గతంలో చర్లపల్లి జట్టుతో కలిసి పలు

టోర్నమెంట్లలో పాల్గొని విజయాలు సాధించిన అనుభవం కూడా ఈ జట్టుకు ఉపయోగపడింది.
విజేతలకు బహుమతుల ప్రదానం
టోర్నమెంట్ ముగింపు సందర్భంగా గ్రామ ఓదెల శ్రీలత భాస్కర్ సర్పంచ్, ముక్కెర రాజు ఉపసర్పంచ్, మేకల సతీష్ మాజీ ఎంపీటీసీ, వార్డు సభ్యులు లింగాల తిరుపతి, పేర్వాల శరత్ , పూరెల్ల భాస్కర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, గుబిరే సుధాకర్ దీ=దా గ్రామ మాజీ ఉపాధ్యక్షుడు తదితరులు విజేత జట్టును అభినందించారు. అనంతరం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా విజేతలకు బహుమతిని అందజేశారు. టోర్నమెంట్ ఇన్‌చార్జి రామంచ రాజేందర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
విజేత జట్టు సభ్యులు:
జన్నారపు శ్రీకాంత్ ( చంటి)
ఇల్లందుల నాగరాజు, మేకల మధుకర్, పసల వంశీ, చుక్క ప్రశాంత్, చుక్క రత్నాకర్, తాంపు రఘు, పున్నం చంద్రశేఖర్, మేకల రాజేష్, జన్నారం శ్రావణ్, చుక్క పవన్ కళ్యాణ్, కౌకొండ రాజు, కౌకొండ పూర్ణచందర్, ఎండి లాల్, ఎండి నవాబ్, చుక్క విజయ్.గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, యువకుల మధ్య ఐక్యతను బలోపేతం చేయడానికి ఇటువంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించిన దళిత సంఘాల ఐక్యవేదిక మాజీ చైర్మన్ మద్దెల సత్యనారాయణ

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 21 (ప్రజావాణి):** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ జన్మదినం సందర్భంగా బుధవారం నియోజకవర్గంలో ఆయన అనుచరులు, పార్టీ కార్యకర్తలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో దళిత సంఘాల ఐక్యవేదిక మాజీ చైర్మన్ మద్దెల సత్యనారాయణ, సలహాదారు ఎం. కిషన్‌రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 25 గుంటల భూమి విరాళం

**ఆచార్యులగూడెం, అక్టోబర్ 21 (ప్రజావాణి):**సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన దుస్స వెంకట రామనరసయ్య 25 గుంటల వ్యవసాయ భూమిని బుధవారం విరాళంగా అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడేందుకు సబ్‌స్టేషన్ నిర్మాణం దోహదపడుతుందనే ఉద్దేశంతో ఆయన భూమిని అందించేందుకు ముందుకొచ్చారు.గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ భూమిని విరాళంగా ఇవ్వడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ ప్రజల అవసరాన్ని గుర్తించి, విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం విలువైన 25 గుంటల భూమిని విరాళంగా అందించిన దుస్స వెంకట రామనరసయ్య సేవాభావం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామాభివృద్ధికి ఆయన అందించిన ఈ సహకారం మరువలేనిదని, ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ్డుపల్లి లక్ష్మి బిక్షం,ఉప సర్పంచ్ నెమ్మాది.విరబాబు, మోలారిశెట్టి.రాంబాబు,గట్టు విరయ్య,సారెడ్డి.నర్సిరెడ్డి,మైలారిశెట్టి.చిన్న యలమందయ్య, ముషి.శ్రీనివాస్,బొల్లెపల్లి.రామయ్య,మైలారిశెట్టి.వెంకయ్య,ముషి.రామయ్య, లక్ష్మారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,కె.విరయ్య,బిక్షం, వినోద్ రెడ్డి,ఆదినారాయణ,ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# గ్యాస్ లీకేజీ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.14,600 ఆర్థిక సాయం

- ఆపదలో మిత్రుడికి అండగా 2015--16 బ్యాచ్ విద్యార్థులు

**చిలుకూరు అక్టోబర్21(ప్రజావాణి):** ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే నిజమైన మానవత్వమని చాటుతూ 2015--2016 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు గుంజ శివకోటికి అండగా నిలిచారు.బేతవోలు గ్రామంలో ఇటీవల గ్యాస్ లీకేజీ కారణంగా ఇంట్లో మంటలు చెలరేగి శివకోటి, ఆయన తల్లి గాయపడిన విషయం తెలుసుకున్న మిత్రులు స్పందించి,తమకు తోచినంత ఆర్థిక సాయం అందించారు.మిత్రుడి కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాన్ని గుర్తించిన బ్యాచ్ సభ్యులు పరస్పరం సహకరించుకుని మొత్తం రూ.14,600 సేకరించి శివకోటికి అందజేశారు.ఈ సహాయ కార్యక్రమంలో బాలురు, బాలికలు కలిసి పాల్గొని తమ స్నేహబంధాన్ని, సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఆపద సమయంలో బాధితులకు అండగా నిలవడం ద్వారా వారికి మనోధైర్యాన్ని కల్పించవచ్చని ఈ సందర్భంగా మిత్రులు తెలిపారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ శివకోటి కుటుంబానికి అండగా నిలిచిన బ్యాచ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.మిత్రుడి కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన 2015--2016 బ్యాచ్ విద్యార్థుల సేవాభావంపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

# అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు

**రాయికల్;అక్టోబర్ 21 (ప్రజావాణి)** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో బుధవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగాయి.తొమ్మిది రోజుల పాటు తమ ఇళ్లలో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి పూజించిన ఆడపడుచులు, చివరి రోజైన సద్దుల బతుకమ్మ సందర్భంగా గ్రామ పెద్దవాగు వద్దకు భారీ ఎత్తున చేరుకున్నారు.ఉదయం నుండే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు గునుగు, తంగేడు, బంతి, చేమంతి, కట్ల పూలతో రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చారు. కొత్త పట్టుచీరలు కట్టుకుని, నుదుట బొట్టు, కాళ్లకు పసుపుతో, చేతిలో బతుకమ్మతో వాగు వైపు బయలుదేరిన మహిళలను చూస్తే గ్రామమంతా పూల వనంలా మారింది.పెద్దవాగు వద్దకు చేరుకున్న తర్వాత మహిళలందరూ వలయంగా ఏర్పడి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో"...... అంటూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సందడి చేశారు. చిన్నారుల నుండి వృద్ధుల

వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొనడంతో పెద్దవాగు పరిసరాలన్నీ ఆడపడుచుల ఆటపాటలతో మార్మోగిపోయాయి. ఆ పాటల్లో తెలంగాణ సంస్కృతి, ఆడబిడ్డల అనుబంధం, కుటుంబ క్షేమం కోసం చేసే ప్రార్థన ప్రతిధ్వనించింది.అనంతరం సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేసి, ఒకరికొకరు ప్రేమతో సద్దులు పంచుకుని, పెద్దల ఆశీర్వాదాలు

తీసుకున్నారు. పుట్టింటికి వచ్చిన ఆడబిడ్డలకు సారె పెట్టి అత్తగారి ఇంటికి సాగనంపారు.ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఇటిక్యాలలో జరిగిన ఈ సద్దుల బతుకమ్మ వేడుకలు కేవలం పండుగ మాత్రమే కాదు, తెలంగాణ ఆడబిడ్డల ఐక్యతకు, సంస్కృతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి.

# ఎంపీ నివాసంలో ఘనంగా 'అలయ్-బలయ్' వేడుకలు

**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 21 సంగారెడ్డి జిల్లా** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ నివాసంలో 'అలయ్-బలయ్' వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆత్మీయత, సోదరభావం, ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పరస్పరం ఆత్మీయంగా కలుసుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ

'అలయ్-బలయ్' సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహభావాన్ని, పరస్పర ఐక్యతను చాటిచెప్పాయి.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి

ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తండ్రా పాపారాయుడు విగ్రహ స్థాపనకు 25 ఏళ్లు.. కూకట్‌పల్లిలో ఘనంగా రజతోత్సవ వేడుకలు!

- చారిత్రక వారసత్వాన్ని చాటిచెప్పేలా వేడుకలకు ఏర్పాట్లు

**కూకట్‌పల్లి అక్టోబర్ 21 (ప్రజావాణి):** కూకట్‌పల్లిలో వీర యోధుడు తండ్రా పాపారాయుడు విగ్రహ స్థాపనకు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 20, 2026, మంగళవారం సాయంత్రం 4 గంటలకు కూకట్‌పల్లిలోని తండ్రా పాపారాయుడు విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.తండ్రా పాపారాయుడు వీరత్వం, ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. విగ్రహ స్థాపనకు 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చారిత్రక వారసత్వాన్ని గౌరవిస్తూ ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సీతారామచంద్ర దేవస్థానం మాజీ చైర్మన్ మొలుగు ఆనంద్ రావు,మాధవరం భాస్కర్‌రావు (ఎంఎస్), గౌతుముక్కల భాస్కర్‌రావు (జీబీఆర్), అరిశనపల్లి పండు రంగారావు, మాకపాటి కృష్ణారావు, మొలుగు వెంకట్రావు, మాకపాటి రామాంజనేయులు తదితరులు కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తున్నారు.తండ్రా పాపారాయుడు చరిత్రను స్మరించుకుంటూ, ఆయన వీరత్వాన్ని గౌరవించే ఈ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# భూపాలపల్లిలో ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**జయశంకర్ భూపాలపల్లి, బ్యూరో అక్టోబర్ 21( మన ప్రజావాణి):** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మృతి పరేడ్ నిర్వహించి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 155 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ నరేష్ కుమార్ చదివి వినిపించారు. అనంతరం అమరవీరులకు గౌరవ వందనం సమర్పించి పుష్పాంజలి ఘటించారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్పీ

ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం: కలెక్టర్

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. దేశం, సమాజం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

ప్రజల భద్రత కోసం పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ వారి సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

అమరవీరుల కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ

కార్యక్రమానికి హాజరైన పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆత్మీయంగా పరామర్శించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వారి సంక్షేమానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

రక్తదాన శిబిరం ప్రారంభం

అనంతరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. అమరవీరుల సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, రెహమాన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీస్ సంఘం అధ్యక్షుడు నరేష్, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు చూపిన సేవా మార్గంలో పయనిస్తూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు పిలుపునిచ్చారు.

# రాజారాంపల్లిలో నూతన శివాలయ నిర్మాణానికి మూల రాతి ప్రతిష్ఠాపన

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శివాలయ రాతి కట్టడ పనులకు విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రోజున మూల రాతి ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో, దాతల ఉదార స్వభావం, ప్రజల సహకారంతో ఈ నూతన శివాలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ శుభ సందర్భంలో గ్రామానికి చెందిన ఇరుకుల్ల సంతోష్ కుమార్ ఆలయ నిర్మాణ నిమిత్తం రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయల) విరాళాన్ని అందజేసి తన ఆధ్యాత్మిక ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా, అందరి సహకారంతో ఈ నూతన శివాలయ నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి కావడానికి దాతలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ మూల రాతి ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఉపసర్పంచ్ మెరుగు జంపయ్య (జానీ), ఏలేటి వంశీయులు శైలేందర్ రెడ్డి, చంద్రా రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బీపీ, షుగర్ ఉన్నవారు మందులు క్రమం తప్పకుండా వేసుకోవాలి: జగ్గారెడ్డి

- సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో అంబరాన్నంటిన దసరా సంబురాలు

**మన ప్రజావాణి అక్టోబర్ 21 సంగారెడ్డి: జిల్లా ప్రతినిధి** బీపీ, షుగర్‌తో బాధపడుతున్న వారు వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలని జగ్గారెడ్డి ప్రజలకు సూచించారు. ఇంట్లో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల ఆరోగ్యంపై కొడుకులు, కుమార్తెలు, కోడళ్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

సంగారెడ్డి పట్టణంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఏటా అంబేద్కర్ స్టేడియంలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకల్లో భాగంగా తొలుత పట్టణంలోని రామమందిరంలో ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. భజన మండలి సభ్యులు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా శావను తీసుకొని రామమందిరం నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఊరేగింపుగా తరలివచ్చారు. స్టేడియంలో మహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు జమ్మిపూజ నిర్వహించారు. అనంతరం చేపట్టిన రావణ దహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీగా తరలివచ్చిన ప్రజలు రావణ దహనాన్ని ఆసక్తిగా తిలకించారు. బాణసంచా వెలుగులు, డ్రోన్ల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోగా, ప్రముఖ సినీ నేపథ్య గాయకులతో నిర్వహించిన సంగీత విభావరి అలరించింది.

సంగారెడ్డి ప్రజలే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చారు

ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తనకు సంగారెడ్డి ప్రజలతో నాలుగు దశాబ్దాలుగా అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు.

"నా దగ్గర చాలా డబ్బులు ఉన్నాయని అందరూ అనుకుంటారు. కానీ ప్రతి ఏటా సంగారెడ్డి ప్రజల కోసం పండుగలు నిర్వహించడానికి ఖర్చు చేస్తున్నాను. 40 ఏళ్ల క్రితం చిన్న వయసులో ఇదే మైదానంలో నా స్నేహితులతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్నాను. అప్పటి నుంచి నేటి వరకు సంగారెడ్డితో నా అనుబంధం కొనసాగుతోంది. నన్ను కౌన్సిలర్ స్థాయి నుంచి ఈ స్థాయికి తీసుకొచ్చింది సంగారెడ్డి ప్రజలే" అని అన్నారు.

దసరా వేదికను తాను ఎప్పుడూ రాజకీయాల కోసం ఉపయోగించుకోలేదని, ఈ వేదికపై నుంచి ఓట్లు అడగలేదని పేర్కొన్నారు. అయితే తన మనసులోని భావాలను ప్రజలతో పంచుకుంటానని తెలిపారు.

సంగారెడ్డి ప్రజలంతా నా కుటుంబమే

"నా కుటుంబం అంటే కేవలం భార్య, పిల్లలు మాత్రమే కాదు. సంగారెడ్డి ప్రజలందరినీ నా కుటుంబ సభ్యులుగానే భావిస్తాను. అందుకే ప్రతి ఏటా అందరితో కలిసి పండుగలు జరుపుకుంటాను" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

వృద్ధాప్యంలో తల్లిదండ్రుల ఆరోగ్య సంరక్షణకు కుటుంబ సభ్యులు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బీపీ, షుగర్‌తో బాధపడేవారు వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకునేలా చూడాలన్నారు. పెద్దల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అవసరమైన వైద్య సంరక్షణ అందించాలని కోరారు.

"కాళ్లు, చేతులు పడిపోయిన తర్వాత ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా ప్రయోజనం ఉండదు. అందుకే ముందుగానే తల్లిదండ్రుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి" అని జగ్గారెడ్డి సూచించారు.

పండుగలు కేవలం ఆటపాటలు, వినోదానికే పరిమితం కాకుండా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను పెంపొందించే సందర్భాలని ఆయన పేర్కొన్నారు. దసరా ఉత్సవాల్లో జగ్గారెడ్డి చేసిన ప్రసంగం కుటుంబ బంధాలు, పెద్దల ఆరోగ్య సంరక్షణ ప్రాధాన్యాన్ని చాటిచెప్పింది.

# యుద్ధంతో కాదు.. ధర్మంతో సామ్రాజ్యాన్ని గెలిచిన మహనీయుడు అశోక చక్రవర్తి!

- రామబాయి అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగూరు పూర్ణిమ పాండు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి):** యుద్ధంతో సాధించిన విజయాల కంటే ధర్మంతో, కరుణతో ప్రజల హృదయాలను గెలుచుకోవడమే గొప్ప విజయమని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు అశోక చక్రవర్తి అని రామబాయి అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగూరు పూర్ణిమ పాండు అన్నారు. అశోక విజయదశమి సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హింసకు బదులుగా కరుణను, అధికారానికి బదులుగా ప్రజాసేవను, యుద్ధ విజయానికి బదులుగా ధర్మ విజయాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప చక్రవర్తి అశోకుడు అని కొనియాడారు. బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి శాంతి, సమానత్వం, మానవత్వం వంటి విలువలకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అశోక విజయదశమి ప్రజలకు ధర్మం, శాంతి, సామాజిక సమానత్వం పట్ల అవగాహన కల్పించే గొప్ప సందర్భమని తెలిపారు. అశోక చక్రవర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సోదరభావం, మానవత్వం, ప్రజాసేవా స్ఫూర్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు, కార్యదర్శి మద్దెల గిరి, సలహాదారులు బేగారి నర్సింలు, రాజేష్ పాశ్వాన్, పసులాది రాములు, యువ నాయకులు నీరజ్ పాశ్వాన్, జేయాన్స్ రెడ్డి, రోహన్ పాశ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత శోభాయాత్ర ఊరేగింపు.

**ఏటూరునాగారం అక్టోబరు 21 ప్రజావాణి:** శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి శోభాయాత్ర, ఊరేగింపు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. నవరాత్రులంతా ప్రత్యేక పూజలు, అలంకరణలతో దేదీప్యమానంగా వెలిగిన అమ్మవారిని దివ్య సుందరంగా అలంకరించి భక్తులు వీధుల్లో ఊరేగించారు. ఈ శోభాయాత్రలో మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, భక్తుల నామస్మరణలు, కోలాటాలు మరియు జైకారాలతో పట్టణంలోని ప్రధాన వీధులన్నీ ఆధ్యాత్మికతతో మార్మోగాయి. భక్తులందరూ అమ్మవారికి కర్పూర హారతులు సమర్పించి, తమ కుటుంబాల చల్లని దీవెనలు కోరుతూ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానికుల సహకారంతో కార్యక్రమం శాంతియుతంగా, కన్నులపండువగా ముగిసింది. ఊరేగింపు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పాలారం మేజర్ కాలువపై అధికారుల చిన్నచూపు!

- పక్క కాలువకు నిరంతర నీటి ప్రవాహం.. 14బి కెనాల్ రైతులకు మాత్రం ఇబ్బందులా?
- కాలువల రీ-డిజైన్ చేపట్టి చి వరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని రైతుల విజ్ఞప్తి

**ప్రజావాణి అనంతగిరి** సాగర్ కాలువకు అనుసంధానంగా ఉన్న అనంతగిరి మండలం పాలారం మేజర్ కాలువ, 14బి కెనాల్ విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. ఇదే తరహాలో ఉన్న మరో కాలువలో నిరంతరంగా నీటి ప్రవాహం కొనసాగుతున్నప్పటికీ, పాలారం 14బి కెనాల్ పరిధిలోని రైతులకు సాగునీటి విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఒకే సాగునీటి వ్యవస్థకు అనుసంధానంగా ఉన్న కాలువల మధ్య నీటి సరఫరాలో వ్యత్యాసం ఎందుకు ఉంటోందని రైతులు ప్రశ్నిస్తున్నారు. పాలారం మేజర్ కాలువతో పాటు 14బి కెనాల్ పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను గుర్తించాలని కోరుతున్నారు. కాలువల ప్రస్తుత

నిర్మాణం, నీటి ప్రవాహ సామర్థ్యం, నీటి పంపిణీ విధానాన్ని సమీక్షించి అవసరమైన చోట పునఃరూపకల్పన మరమ్మతులు, ఆధునికీకరణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

సాగునీరు పంటలకు అవసరమైన సమయంలో అందకపోతే రైతులు పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా ప్రణాళిక రూపొందించాల్సిన బాధ్యత సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులపై ఉందని పేర్కొంటున్నారు. మరో కాలువలో నీటి సరఫరా కొనసాగుతున్నప్పుడు, తమ కాలువలో ఎదురవుతున్న సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

ఉన్నతాధికారులు స్పందించాలి

జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాలారం మేజర్ కాలువ, 14బి కెనాల్‌ను పరిశీలించి నీటి సరఫరాలో వ్యత్యాసానికి గల కారణాలను గుర్తించాలని రైతులు కోరుతున్నారు. అవసరమైన సాంకేతిక సర్వే నిర్వహించి, కాలువల రీ-డిజైన్, పూడికతీత, మరమ్మతులు, నీటి పంపిణీ వ్యవస్థలో మార్పులపై చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతుల పట్ల వివక్ష ఉందనే భావన కలగకుండా అన్ని ఆయకట్టు ప్రాంతాలకు సమాన ప్రాధాన్యంతో సాగునీరు అందించాలి. సమస్యను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించి, పంటలకు సకాలంలో నీరు అందేలా ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని పాలారం రైతులు కోరుతున్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి నిమజ్జనోత్సవం

**చిలుకూరు,అక్టోబర్ 21 (ప్రజావాణి):** చిలుకూరు మండలవ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్న కనకదుర్గ అమ్మవారి నిమజ్జనోత్సవాన్ని బుధవారం భక్తులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఊరేగింపులు భక్తజన సందోహం మధ్య ఉత్సాహంగా సాగాయి. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. నవరాత్రుల ముగింపు సందర్భంగా పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను అలంకరించి, మేళతాళాలు, భక్తుల జయజయధ్వానాల మధ్య ఊరేగింపులు నిర్వహించారు. మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాల్లో సందడి చేశారు. కోలాటాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అమ్మవారి నామస్మరణ చేస్తూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తుల రాకతో ఆలయాలు, ఊరేగింపు మార్గాలు సందడిగా మారాయి. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాలతో నవరాత్రి వేడుకలకు ముగింపు పలికారు. ఈ కార్యక్రమాల్లో దుర్గామాత భక్తులు, గ్రామస్తులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు: గణపవరం జట్టు విజేత

**?చింతలపాలెం అక్టోబర్ 21 (ప్రజావాణి)** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో దసరా సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి. హోరాహోరీగా సాగిన ఫైనల్లో మదీనా యూత్ (చింతలపాలెం) జట్టుపై గణపవరం జట్టు గెలుపొంది ట్రోఫీని కైవసం చేసుకుంది.?ముగింపు సభలో సీపీఎం గ్రామ కార్యదర్శి జంగాల పుల్లయ్య, శివగంగ లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకట్ రెడ్డి, యూత్ నాయకులు యరబోలు నాని మాట్లాడారు. యువత క్రీడలతో పాటు విద్య, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని సూచించారు.

బహుమతుల వివరాలు:

ప్రథమ (రూ. 12,000): గణపవరం (దాత: శ్రీ వెంకటేశ్వర యూత్, చింతలపాలెం)

ద్వితీయ (రూ. 10,000): మదీనా యూత్, చింతలపాలెం (దాత: మామిడి వెంకటేశ్వర్లు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి)

తృతీయ (రూ. 8,000): శ్రీ వెంకటేశ్వర యూత్ (దాత: కర్లపూడి అప్పారావు, కొత్తగూడెం)

నాల్గవ (రూ. 6,000): గాంధీనగర్ తండా జట్టు (దాత: తన్నీరు శివ, ఆలయ చైర్మన్)

ఐదవ (రూ. 4,016): ఫ్రెండ్స్ యూత్ (దాత: చింత్రియాల బాలచంద్రుడు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు)

ఉత్తమ బ్యాటర్, బౌలర్లకు ట్రోఫీలు అందజేశారు. క్రీడాకారులకు జమ్ జమ్ కేఫ్ అధినేత షేక్ అబ్దుల్ రహీం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు వెంకటేష్, సాయి, హనుమంతరావు, దుర్గారావు, అనిల్, నవీన్, రవి పాల్గొన్నారు.

## 50% సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**అక్టోబర్ 21.ప్రజావాణి న్యూస్/ సంగెం** సంగెం మండల రైతుల కోసం 80 క్వింటాళ్ల కదిరి లేపాక్షి--1812 రకం వేరుశనగ విత్తనాలు 50% సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయి.

విత్తన రకం: కదిరి లేపాక్షి--1812

సంచి బరువు: 20 కిలోలు

ఎకరానికి అవసరం: 60 కిలోలు.

ఈ రకం తక్కువ వర్షపాతం, నీటి ఎద్దడి పరిస్థితులను కొంతవరకు తట్టుకోగలదు.వర్షాధార ప్రాంతాలకు అనుకూలమైన ఈ రకం త్వరగా కోతకు వస్తుంది.సరైన పంట యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడులు పొందవచ్చు.విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో సంగెం రైతు వేదికను సంప్రదించగలరు.

## శ్రీ దుర్గామాత నిమజ్జన పూజలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ హేమలత సతీష్ దంపతులు

**దండేపల్లి, అక్టోబర్ 21 (ప్రజావాణి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామంలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గామాతకు నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు ముగిసిన సందర్భంగా బుధవారం అమ్మవారికి అభిషేకం చేసి, నిమజ్జన పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపేట గ్రామ మాజీ ఎంపీటీసీ హేమలత సతీష్ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపేట గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, శ్రీ దుర్గామాత ఆశీస్సులు గ్రామస్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. అమ్మవారి కృపతో గ్రామంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

## రామాపురంలో ఘనంగా అయ్యప్ప స్వామికి పాలాభిషేకం, పల్లకి సేవ

**చిలుకూరు,అక్టోబర్ 21 ( ప్రజావాణి):** చిలుకూరు మండలం రామాపురం గ్రామంలోని అయ్యప్ప స్వామి మందిరంలో బుధవారం బసవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పాలాభిషేకం నిర్వహించి,అనంతరం పల్లకి సేవను ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత భక్తులు,అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బసవయ్య గురుస్వామి,రాయబారపు వెంకటరమణ స్వామి,నాగరాజు స్వామి, మహేష్ స్వామి, వేమూరి లక్ష్మణ్ స్వామి, బసవయ్య స్వామి, వేమూరి జానకి స్వామి, అమరగాని నరసింహారావు స్వామి, నర్సింగ్ శ్రీను స్వామి, చారి, సోమయ్య స్వామి, జల్లపెల్లి నరేష్ స్వామి, పోలంపల్లి సైదులు స్వామి, సాయి స్వామి, శ్రీను స్వామి, వెంకటేశ్వర్ల స్వామి, కలకోవ కోటయ్య స్వామి, అమరగాని మనోజ్ చంద్ర స్వామి, బారి రామారావు స్వామి, అమరగాని కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు

- మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్

జహీరాబాద్ పట్టణంలో అశోక్ చెంద్రె నివాసంలో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు , మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ శివకుమార్ ,మాజి మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ , మాజి రైల్వే బోర్డు మెంబర్ షేక్ ఫరీద్ , బరూర్ దత్తాత్రి పాల్గొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అలయ్ బలయ్ కార్యక్రమం ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆత్మీయత ను పెంపొందిస్తుందని వారు పేర్కొన్నారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర ప్రేమాభిమానాలను పెంపొందిస్తాయని తెలిపారు.

## వైభవంగా శ్రీదుర్గమ్మ వారి శోభాయాత్ర

- మడిపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఊరేగింపు

**జమ్మికుంట అక్టోబర్ 21 (ప్రజావాణి)** జమ్మికుంటమండల పరిధిలోని మడిపల్లి గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాన్ని పూలమాలలు, వివిధ రకాల అలంకరణలతో అందంగా ముస్తాబు చేసి శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు. శోభాయాత్రలో అమ్మవారి నామస్మరణలు, భక్తుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కనకదుర్గమ్మను ప్రార్థించారు. భక్తి వాతావరణంలో శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది డీజే పాటలు కోలాట బృందాలుఈ కార్యక్రమంలోశ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భూపాలపల్లిలో రావణ వధ ఉత్సవాల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో అక్టోబర్ 21 (మన ప్రజావాణి):-** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, చెడును దూరం చేసి మంచితో స్నేహం చేయడమే దసరా పండుగ ముఖ్య ఉద్దేశమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.మంగళవారం విజయదశమి సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రావణ వధ, దసరా ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ లతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రపంచంలో పూలను పూజించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సింగరేణి, జెన్‌కోతో పాటు వివిధ శాఖల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దుర్గామాత ఆశీస్సులు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. రావణ దహనం ద్వారా మనలోని అహంభావం, దురాశ, అసత్యం వంటి దుర్గుణాలను తొలగించుకోవాలనే సందేశం ఈ పండుగ అందిస్తుందన్నారు.జిల్లా ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించడం తెలంగాణ ప్రజల ప్రత్యేకత అని, బతుకమ్మ పండుగ మహిళా శక్తిని గౌరవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# విలేకరుల పేరుతో మద్యం బాటిళ్ల దందా

- గల్లీకో బెల్టు షాపుఅధికారుల దృష్టికి రావడం లేదా
- ఒక్కో వైన్స్ నుంచి 12 బా టిళ్ల చొప్పున వసూళ్లా పంపిణీలోనూ వివక్షేనా
- 14 వైన్స్‌లు3 బార్లు గల్లీకో బెల్టు షాపు ఆరోపణలు
- గాంధీ జయంతి రోజున మద్యం లభించిందంటూ ఫిర్యాదు
- తనిఖీల పేరుతో హడావుడి బెల్టు షాపులపై చర్యలు ఏవీ
- ఎక్సైజ్ శాఖ తీరుపై అనేక అనుమానాలు ఉన్నతాధికారులు విచారణ జరపాలి

**జమ్మికుంట అక్టోబర్ 21 (ప్రజావాణి)** మద్యం అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖపైనే ఆరోపణలు వెల్లువెత్తడం కలకలం రేపుతోంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో మద్యం దుకాణాల తనిఖీల పేరుతో ఏం జరుగుతోంది? విలేకరుల పేర్లు చెప్పి వైన్స్‌ల నుంచి మద్యం బాటిళ్లు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందిసేకరించిన బాటిళ్లను అందరికీ ఇవ్వకుండా కొంతమందికే పంపిణీ చేశారనే ఆరోపణల వెనుక అసలు కథ ఏమిటి? మరోవైపు గ్రామాలు, పట్టణ వీధుల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే విమర్శలపై అధికారులు ఎందుకు సమర్థవంతంగా స్పందించడం లేదనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి17 మద్యం దుకాణాలుబాటిళ్ల సేకరణపై ఆరోపణలుజమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో 14 వైన్స్‌లు, మూడు బార్లు కలిపి మొత్తం 17 మద్యం దుకాణాలు ఉన్నట్లు సమాచారం. ఈ దుకాణాల్లో ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుళ్లు తనిఖీలు నిర్వహించే క్రమంలో ఒక్కో వైన్స్ నుంచి 12 బాటిళ్ల చొప్పున విలేకరుల పేరుతో సేకరించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మీడియా ప్రతినిధులకు అందజేయాలనే ఉద్దేశంతో బాటిళ్లు ఇవ్వాలని నిర్వాహకులకు చెప్పినట్లు సమాచారంఅయితే ఇక్కడే అసలు ప్రశ్న మొదలైంది. బాటిళ్లు ఎవరి ఆదేశాల మేరకు సేకరించారు ఎన్ని బాటిళ్లు సేకరించారు వాటిని ఎవరెవరికి అందజేశారు పంపిణీకి ఏమైనా అధికారిక అనుమతులు ఉన్నాయా సంబంధిత వివరాలు ఏవైనా నమోదు చేశారాఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. సేకరించిన బాటిళ్లలో కొంతమందికే ఇచ్చి, మిగిలిన వారికి ఇవ్వకుండా వ్యవహరించారనే ఆరోపణలు మరింత అనుమానాలకు తావిస్తున్నాయిప్రశ్నిస్తే యూనియన్ల పేరు చెప్పి తప్పించుకుంటారావిలేకరుల పేరుతో బాటిళ్లు సేకరించి కొందరికే పంపిణీ చేశారనే అంశంపై ప్రశ్నించగా యూనియన్ల పేర్లు ప్రస్తావిస్తూ సమాధానం దాటవేసే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అసలు ఈ వ్యవహారానికి యూనియన్లకు సంబంధం ఏమిటి ఏ యూనియన్ ఆదేశాలిచ్చింది ఎవరు జాబితా తయారు చేశారు బాటిళ్ల పంపిణీకి బాధ్యత వహించింది ఎవరు అనే ప్రశ్నలుఎదురవుతున్నాయిప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వ శాఖలో ఇలాంటి వ్యవహారం జరిగిందనే ఆరోపణలు రావడం ఆందోళనకరం. ఆరోపణలు నిజమైతే, వాటిపై విచారణ జరిపి బాధ్యులెవరో తేల్చాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంది. ఆరోపణలను ఖండించడం లేదా వివరణ ఇవ్వడం మాత్రమే కాకుండా, సేకరణ నుంచి పంపిణీ వరకు జరిగిన వ్యవహారంపై వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందిగల్లీకో బెల్టు షాపుఅధికారుల దృష్టికి రావడం లేదామరోవైపు బెల్టు షాపుల వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది. వైన్స్‌లు, బార్లలో తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖకు, అనధికారికంగా మద్యం విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బెల్టు షాపులు ఎందుకు కనిపించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయిజమ్మికుంట పరిధిలో ఎన్ని బెల్టు షాపులు ఉన్నాయివాటిని ఎవరు నిర్వహిస్తున్నారు ఎక్కడి నుంచి మద్యం సరఫరా అవుతోంది అనుమతులు లేని చోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నాయా వాటిపై ఇప్పటివరకు ఎన్ని తనిఖీలు నిర్వహించారుఎన్ని కేసులు నమోదు చేశారు? ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనే వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉందితనిఖీల సమయంలో పెద్ద పెద్ద దుకాణాల వద్దకు వెళ్లడం మాత్రమే సరిపోదు. అక్రమ విక్రయాలపై నిర్దిష్ట సమాచారం ఉన్నప్పుడు వాటిని పరిశీలించి, ఆధారాలు లభిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. లేకపోతే తనిఖీలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలకు అవకాశం కలుగుతుంది గాంధీ జయంతి రోజున మద్యం లభించిందంటూ ఫిర్యాదుగాంధీ జయంతి రోజున ఒక బెల్టు షాపులో మద్యం లభించినట్లు ఆధారాలతో ఫిర్యాదు సమర్పించినప్పటికీ ఆశించిన చర్యలు కనిపించలేదని ఫిర్యాదుదారులు ఆరోపిస్తున్నారు ఆ ఫిర్యాదుపై అధికారులు ఏం చేశారు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారా మద్యం ఎక్కడి నుంచి వచ్చింది? అక్రమ విక్రయాలు జరిగినట్లు నిర్ధారణ అయిందాఫిర్యాదుపై తీసుకున్న చర్యలేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందిఫిర్యాదు అందినప్పుడు దానిని పరిశీలించి వాస్తవాలను నిర్ధారించడం అధికారుల బాధ్యత. ఆధారాలు ఉన్నాయని ఫిర్యాదుదారులు చెబుతున్న నేపథ్యంలో వాటిని పరిశీలించకుండా వదిలేశారనే భావన కలగకుండా సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలి ఫిర్యాదుపై చర్యలు తీసుకోకపోతే ప్రజలు అధికారుల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేయడం సహజమేమామూళ్ల ఆరోపణలపై విచారణ ఎప్పుడుఎక్సైజ్ శాఖ అధికారుల వ్యవహారశైలిపై స్థానికంగా అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. మామూళ్ల కారణంగానే బెల్టు షాపులపై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ ఆరోపణలు నిర్ధారణ కావాల్సి ఉంది. వాటిని తేల్చేందుకు స్వతంత్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందివైన్స్‌ల నుంచి మద్యం బాటిళ్లు సేకరించారనే ఆరోపణలపై సంబంధిత దుకాణాల నిర్వాహకుల నుంచి వివరాలు సేకరించాలిబాటిళ్ల పంపిణీ జరిగిందాజరిగితే ఎవరి సూచనల మేరకు జరిగింది అధికారిక రికార్డులు ఉన్నాయా అనే అంశాలను పరిశీలించాలి అదే సమయంలో బెల్టు షాపులపై వచ్చిన ఫిర్యాదులను సమీక్షించి, అక్రమ విక్రయాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలిజిల్లా ఉన్నతాధికారులుస్పందించాలిఎక్సైజ్ శాఖ అనేది మద్యం విక్రయాల నియంత్రణ, అక్రమ మద్యం విక్రయాల నిరోధానికి బాధ్యత వహించే విభాగం. అలాంటి శాఖపై ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని తేలికగా తీసుకోకుండా విచారణ జరపాలి జమ్మికుంటఇల్లందకుంట వీణవంక మండలాల్లోని మద్యం దుకాణాల తనిఖీల వివరాలు, బెల్టు షాపులపై నమోదైన ఫిర్యాదులు, తీసుకున్న చర్యల వివరాలను జిల్లా ఉన్నతాధికారులు సమీక్షించాలని స్థానికులు కోరుతున్నారుఒకవైపు మద్యం బాటిళ్ల సేకరణపై ఆరోపణలు మరోవైపు బెల్టు షాపులపై చర్యల విషయంలో ప్రశ్నలు ఇంకోవైపు ఫిర్యాదులపై స్పందన లేదనే విమర్శలుఈ పరిణామాలన్నింటిపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయిప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు ప్రతి ప్రశ్నకు పారదర్శకంగా సమాధానం చెప్పాలి ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలిఅవాస్తవాలైతే ఆధారాలతో ఖండించాలి అంతేగానీ మౌనం వహించడం వల్ల అనుమానాలు మరింత పెరిగే ప్రమాదం ఉందిఇప్పుడు ప్రజల ముందున్న ప్రశ్న ఒక్కటే: మద్యం అక్రమ విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖ ఈ ఆరోపణలపై ఎప్పుడు స్పందిస్తుందిబెల్టు షాపులపై సమగ్ర తనిఖీలు ఎప్పుడు నిర్వహిస్తుంది విలేకరుల పేరుతో బాటిళ్లు సేకరించారనే ఆరోపణలపై నిజానిజాలను ఎప్పుడు వెల్లడిస్తుంది జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకుంటారాఈ ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

## ఘనంగా న్యాయవాది నాథన్ డ్యానీ జన్మదిన వేడుకలు

- అంబేద్కర్ భవన్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు

**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 21 సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ప్రముఖ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ మానూర్ మండల సీనియర్ నాయకుడు నాథన్ డ్యానీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం ఆధ్వర్యంలో బుధవారం ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నాథన్ డ్యానీ కేక్ కట్ చేశారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నాథన్ డ్యానీ సమాజానికి, కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ ప్రతినిధులు, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నాథన్ డ్యానీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ముక్కపాటి శ్రీనివాసరావు పార్థివదేహానికి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి నివాళులు

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం అక్టోబర్ 21** మిర్యాలగూడ లయన్స్ క్లబ్ సభ్యులు ముక్కపాటి వెంకటేశ్వరరావు గారి కుమారుడు ముక్కపాటి శ్రీనివాసరావు అకాల మరణం చెందడం పట్ల మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రెడ్డి కాలనీలోని శ్రీనివాసరావు స్వగృహానికి చేరుకున్న వారు, ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ముక్కపాటి శ్రీనివాసరావు తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ మాజీ ఎమ్మెల్యేలు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సతీమణి నల్లమోతు జయ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్ , పోనాటి లక్ష్మీనారాయణ ,కోణాల గోపాలకృష్ణ, తీర్పునేని శరత్ బాబు, కర్నాటి రమేష్, గౌరు శ్రీనివాస్ ,కూటాల రాంబాబు, నాయుడు, దుర్గా, తుమ్మల ఫణి కుమార్, నరసింహారావు, మహేష్ తదితరులు పాల్గొని శ్రీనివాసరావు గారికి నివాళులర్పించారు.

# ధర్మసాగర్‌పల్లిలో సీఎం, మంత్రి చిత్రాలతో రావణాసురుడి ఫ్లెక్సీ దహనం

● ఆరుగురిపై కేసు నమోదు చేసిన హుస్నాబాద్ ఏసీపీ సదానందం

**బెజ్జంకి--కోహెడ, అక్టోబర్ 21 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ పరిధిలోని కోహెడ పోలీస్‌స్టేషన్ పరిధి ధర్మసాగర్‌పల్లిలో ముఖ్యమంత్రి, మంత్రి చిత్రాలతో కూడిన రావణాసురుడి ఫ్లెక్సీని దహనం చేసిన ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఏసీపీ సదానందం తెలిపారు.గ్రామ సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. అక్టోబర్ 20న రాత్రి దసరా వేడుకల సందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద కొందరు యువకులు ముందస్తు అనుమతి లేకుండా గుమిగూడినట్లు పోలీసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి,

హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చిత్రాలతో రావణాసురుడి రూపంలో ఫ్లెక్సీ తయారు చేయించి దహనం చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు.కోహెడలోని మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్స్ నిర్వాహకుడు ఎండీ ఆరిఫ్ సహాయంతో ఫ్లెక్సీ తయారు చేయించి, దహనం చేసిన ఘటనను వీడియోలుగా చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై కోహెడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ధర్మసాగర్‌పల్లికి చెందిన పోతరవేణి రాకేష్, లోనే హరీష్, మొతుకురు శ్రీకాంత్, గొండ అజయ్ కుమార్ అలియాస్ అభి, బండ అభిషేక్‌తో పాటు కోహెడకు చెందిన మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్స్ నిర్వాహకుడు ఎండీ ఆరిఫ్‌పై కేసు నమోదు చేసినట్లు ఏసీపీ వెల్లడించారు.సామాజిక మాధ్యమాల ద్వారా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా,వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఏసీపీ సదానందం హెచ్చరించారు.

# సామాన్య రైతు బిడ్డకు సముచిత ప్రాధాన్యం!

● సిద్ధిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా చల్లారం మల్లారెడ్డి

● చల్లారం మల్లారెడ్డి

**ప్రజావాణి,నంగునూరు, అక్టోబరు 21:** సిద్ధిపేట జిలా నంగునూరు మండలం తిమ్మాయిపల్లిలోని సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన చల్లారం మల్లారెడ్డికి రాజకీయంగా కీలక బాధ్యతలు దక్కాయి. తెలంగాణ రక్షణ సేన (టీఆర్‌ఎస్) పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఆయనను నియమిస్తూ పార్టీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. తిమ్మాయిపల్లికి చెందిన చల్లారం మల్లారెడ్డి సామాన్య రైతు. తనకు ఉన్న వ్యవసాయ భూమిలో వివిధ పంటలతోపాటు కూరగాయలు సాగు చేసి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. సామాన్య కుటుంబ నేపథ్యం,సామాజిక చైతన్యం కలిగిన మల్లారెడ్డి వ్యవసాయం చేసుకుంటూనే కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన ఏర్పాటు చేసిన వెంటనే కవితను కలిసి ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమంలో చురుగ్గా

పాల్గొన్నారు. మల్లారెడ్డి అంకిత భావాన్ని గుర్తించిన కవిత తెలంగాణ రక్షణ సేన సిద్ధిపేట నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించారు. తనకు సముచిత ప్రాధాన్యత కల్పించి, కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల మల్లారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు చల్లారం మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మల్లారెడ్డి తెలిపారు. ప్రజలకు చేరువగా ఉంటూ, పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతానని వెల్లడించారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన నాయకుడికి నియోజకవర్గ స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# విద్యుత్ షాక్‌తో గాయపడిన హెల్పర్!

● ఫీడర్ ఆన్ చేయడంలో పొరపాటే ప్రమాదానికి కారణమని గ్రామస్థుల ఆరోపణ

**ప్రజావాణి,నంగునూరు, అక్టోబరు 21:** ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విధులు నిర్వహిస్తున్న ఓ విద్యుత్ హెల్పర్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడు. నంగునూరు మండలం సిద్దన్నపేటలో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ సరఫరా కావడంతో వస్తాదుల లక్ష్మయ్య షాక్‌కు గురై స్తంభంపై నుంచి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలతో రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. నంగునూరులోని విద్యుత్ ఉపకేంద్రం నుంచి సిద్దన్నపేట ఫీడర్‌కు ఎల్‌సీ (లైన్ క్లియర్) తీసుకున్న లక్ష్మయ్య, గ్రామంలో విద్యుత్ స్తంభంపై ఉన్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేపట్టాడు. ఈ క్రమంలో విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ నిర్వహణకు సంబంధించి జరిగిన పొరపాటు కారణంగా సిద్దన్నపేట ఫీడర్‌కు విద్యుత్ సరఫరా

అయినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీంతో స్తంభంపై పనిచేస్తున్న లక్ష్మయ్య ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు క్షణం ఆలస్యం చేయకుండా లక్ష్మయ్యను రక్షించేందుకు ముందుకొచ్చారు. తీవ్ర గాయాలతో బాధపడుతున్న అతడిని వెంటనే సిద్ధిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం లక్ష్మయ్య ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు సకాలంలో స్పందించి ఆస్పత్రికి చేర్చడంతో ప్రాణాపాయం తప్పినట్లు సమాచారం. రోజువారీ విధుల్లో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేస్తూ ప్రమాదానికి గురైన కార్మికుడి పరిస్థితి స్థానికులను కలచివేసింది.విద్యుత్ ఉపకేంద్రంలో ఫీడర్ ఆన్ చేసే సమయంలో జరిగిన పొరపాటే ఈ ప్రమాదానికి కారణమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎల్‌సీ ఇచ్చిన ఫీడర్‌ను కాకుండా మరో ఫీడర్‌ను ఆన్ చేయాల్సిన క్రమంలో పొరపాటు జరిగి సిద్ధన్నపేట ఫీడర్‌కు విద్యుత్ సరఫరా అయిందని వారు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.ప్రజలకు వెలుగులు అందించేందుకు నిరంతరం శ్రమించే విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత శాఖ అధికారులపై ఉంది. ఫీడర్ నిర్వహణలో సమన్వయం, ఎల్‌సీ విధానాల అమలు, మరమ్మతులు పూర్తయ్యే వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత వంటి భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రమాదానికి దారితీసిన కారణాలను గుర్తించాలని, బాధ్యుల నిర్లక్ష్యం తేలితే తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అదే సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మయ్య త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# గ్రామీణ వాహనదారులకు స్థానికంగానే సేవలు.. పోత్కపల్లిలో నూతన వాహన సర్వీసింగ్ కేంద్రం ప్రారంభం

● రాజమ్మ కిష్టయ్య స్మారకంగా రాచర్ల తిరుపతి సేవా కేంద్రం ఏర్పాటు

**ఓదెల, పెద్దపల్లి తెలంగాణ గళం ప్రతినిధి:** ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాచర్ల తిరుపతి వాహన సర్వీసింగ్ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. రాజమ్మ కిష్టయ్య స్మృతిలో ఏర్పాటు చేసిన ఈ సేవా కేంద్రం గ్రామీణ ప్రాంత వాహనదారులకు ఎంతగానో ఉపయోగపడనుంది. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేలా వివిధ రకాల వాహన సేవలను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకుడు రాచర్ల తిరుపతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సేవలను అందుబాటు ధరల్లో అందించడమే తమ ప్రధాన లక్ష్యమని

పేర్కొన్నారు. వాహనదారులు చిన్నచిన్న మరమ్మతులు, సర్వీసింగ్ కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోత్కపల్లిలోనే అవసరమైన సేవలు పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ సర్వీసింగ్ కేంద్రంలో కార్లు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, వాణిజ్య వాహనాలు, ట్రాక్టర్లకు సర్వీసింగ్ సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించిన డీఓ సేవలతో పాటు రుణాలు, ఇతర ఆర్థిక సేవలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. దీంతో రైతులు, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, ఇతర వాహనదారులకు సమయం ఆదా కావడంతో పాటు స్థానికంగానే అవసరమైన సేవలు పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి సేవా కేంద్రాల ఏర్పాటు ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విజయ దశమి వంటి శుభపర్వదినాన ప్రారంభమైన ఈ కేంద్రం పోత్కపల్లితో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కూడా ఉపయోగకరంగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# దుర్గామాత పూజలో పాల్గొన్న మాజీ హైకోర్టు న్యాయమూర్తి

**అక్టోబర్ 21 ప్రజావాణి న్యూస్/సంగెం** సంగెం మండలంలోని గవి చర్ల శ్రీ రామలింగేశ్వర సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన దుర్గామాత పూజా కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ నరసింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన దుర్గామాత శోభాయాత్రలో ఆయన పాల్గొని, భక్తులతో కలిసి అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. శోభాయాత్ర అనంతరం భక్తిశ్రద్ధలతో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ గుండా బ్రహ్మయ్య దేవాలయంలో దుర్గ మాత శోభాయాత్రతో ప్రారంభం చేసిన గ్రామ సర్పంచ్ సదయ్య ఉపసర్పంచ్ సంపత్ ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు అందరూ పాల్గొని యూత్ పిల్లలు శోభాయాత్ర ప్రారంభం చేసి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లింగాల సరిత భాస్కర్ రెడ్డి గ్రామ సర్పంచ్ సదయ్య ఉపసర్పంచ్ సంపత్ మాజీ జడ్పిటిసి సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ రమా శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు మహిళలు అందరూ పాల్గొని శోభయాత్రకు సంతోషంగా భజనలు చేస్తూ సాగ పంపారు

# మాజీ జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు

● జమ్మి ఆకు అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్‌ఎస్ నాయకులు

**మన సమగ్ర ప్రజావాణి అక్టోబర్ 21 అందోల్ : జిల్లా ప్రతినిధి** దసరా పండుగ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి పి. మంజుశ్రీ జైపాల్‌రెడ్డిని మాజీ ఏఎంసీ చైర్మన్ డి.బి. నాగభూషణం, డాకూర్ సర్పంచ్ వసంత్‌రెడ్డి తదితర బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జమ్మి ఆకు అందించి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బిర్ల శంకర్, ఉల్వల వెంకటేశం, ఖాజా పాషా, రఫిక్, దాసరి దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

● విజయదశమి పర్వదినం సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మేయర్ బృందం

**మేడిపల్లి అక్టోబర్ 21( మన ప్రజావాణి)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ,విజయదశమి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెంగిచర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి హరినాథ్ రెడ్డి,ఉపాధ్యక్షుడు రాపోలు ఉపేందర్, మైనారిటీ సెల్ నాయకుడు మహమ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఫెడరేషన్ చైర్మన్ రాములు

**మేడిపల్లి అక్టోబర్ 21(మన ప్రజావాణి)** విజయదశమి పర్వదినం సందర్భంగా మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణను వారి నివాసంలో ఫెడరేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ రాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి,విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దసరా పర్వదినం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు,శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని నింపాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ,నాయకులు దానగాళ్ళ యాదగిరి, ఫెడరేషన్ వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి రామకృష్ణ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంభవి సేన ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల్లో భాగంగాఆకుల సతీష్ కు ఘన సన్మానం

● ఉత్తమ పౌరోహిత అవార్డు గ్రహీతశ్రీ మండలేముల కపర్తి శర్మ

**జమ్మికుంట అక్టోబర్ 21 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోనిమోత్కులగూడెం లోని శాంభవి సేన ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా మన గ్రామస్తుడైన ఆకుల సతీష్ పటేల్ కరీంనగర్ పోలీస్ సంఘం జిల్లా అధ్యక్షుడు అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేయడం జరిగిందిఈ సందర్భంగా వచ్చే నెలలో జరగనున్న రాష్ట్ర పోలీస్ సంఘం ఎన్నికలలో భాగంగా వారు రాష్ట్ర అధ్యక్షులుగా గెలుపొందాలని ఉత్తమ పౌరోహిత అవార్డు గ్రహీతశ్రీ మండలేముల కపర్తి శర్మ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించి, సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో శాంభవి సేన ఉత్సవ కమిటీ పాల్గొనడం జరిగింది

# మాజీ మంత్రులకు మల్లారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలిపిన మంద సంజీవరెడ్డి

● విజయదశమి పర్వదినం సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే,సిద్దిపేట ఎమ్మెల్యే లను కలిసిన బోడుప్పల్ సర్కిల్ బీఆర్‌ఎస్ పార్టీ బృందం

**మేడిపల్లి అక్టోబర్ 21( మన ప్రజావాణి)** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి హరిష్ రావు,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలను వారి నివాసంలో బోడుప్పల్ సర్కిల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి,దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు,శాంతి సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు, విజయాలు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ శుభాకాంక్షలు తెలిపినవారు జి కుమార్, శ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ఎం డి అలీం తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుఅమరవీరుల త్యాగాలుచిరస్మరణీయం వారి సేవలు భావితరాలకు స్పూర్తిదాయకం ప్రాణాలర్పించిన వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువలేనివి

**ప్రజావాణి శాయంపేట** ప్రజలకు నిబద్ధతతో సేవ చేయడమే అమరవీరులకు నిజమైన నివాళి అమరవీరుల త్యాగం వృథా కానివ్వం ప్రజల నమ్మకాన్ని నిలబెడతాం చట్టాన్ని గౌరవిస్తాం న్యాయాన్ని పరిరక్షిస్తాం ప్రజాసేవలో ముందుంటుశాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో అమరులైన పోలీసు వీరుల త్యాగాలుచిరస్మరణీయం వారికి ఇవే మా నివాళులు అని ఎస్సై జక్కుల పరమేశ్వర్ అన్నారు. పోలీసుఅమరవీరుల సంస్మరణ దినం, పోలీసు,ఫ్లాగ్ డే సందర్భంగా బుధవారం శాయంపేట మండల కేంద్రంలా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు విది నిర్వహణలో ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందో తెలియని పరిస్థితుల్లోనూ ప్రజల రక్షణే లక్ష్యంగా పోలీసులు ముందుకు సాగుతారని పేర్కొన్నారు. పోలీసు యూనిఫాం కేవలం దుస్తులు మాత్రమే కాదని, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకానికి, గౌరవానికి ప్రతీక అని తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది బాధ్యత అని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు.

**కొండాపూర్ అక్టోబర్ 21(ప్రజావాణి):** సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను బీఆర్ఎస్ పార్టీ తొగర్‌పల్లి గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి (దసరా) పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ తొగర్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల రవి, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బుచ్చయ్య, మాజీ సొసైటీ డైరెక్టర్ శివరాజ్, పార్టీ నాయకుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట పోలీస్ స్టేషన్లో ఆయుధపూజ

**ప్రజావాణి శాయంపేట** మండల కేంద్రంలోని శాయంపేట పోలీస్ స్టేషన్ లో విజయదశమి సందర్భంగా స్టేషన్లో మంగళవారం ఆయుధపూజ నిర్వహించారు. ఈ పూజలో భాగంగా సీఐ సుధాకర్ రెడ్డి, ఎస్సై పరమేశ్వర్ మరియు పోలీస్ సిబ్బంది పోలీసులు ఉపయోగించే విపన్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ద

## దుర్గామాత చీరలు బూడిద గుమ్మడికాయ,వేలం

**చిలిపిచెడ్.అక్టోబర్ 21 మన ప్రజావాణి.నియోజక వర్గం ప్రతినిధి**మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలం ఫైజాబాద్ గ్రామంలో అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా. హనుమాన్ దేవాలయ ప్రయాణంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా దేవి మాత పూజలు తొమ్మిది రోజులు చేసిన శేష వస్త్రాలు (చీరలు), బూడిద గుమ్మడికాయ,వేలం నిర్వహించారు.మ్యకల జనార్దన్ 4100 రూ,,చీర.మ్యకల ప్రభాకర్4000రూ,,చీర. మ్యకల రవీందర్ఢ గంగయ్య6000రూ ,, చీర. కుమ్మరి రవీందర్ 10000రూ,,చీర. కర్కని విఠల్ ఢదుర్గయ్య 9500రూ,, చీర.తలారి మోహన్ 3500రూ,,చీర.హనుమడ్ల కాడి మధు 8100రూ,,చీర.కుమ్మరి సుజాత(మంగళవర్తి) 7100రూ,,చీర.కంబరి రాములుఢపెద్ద బాలయ్య 7100రూ,, చీర.ముప్పారం కిష్టయ్యఢ మల్లయ్య 7200రూ,,6600రూ,,చీరలు.తలారి బిక్షపతి 20500రూ,,చీర.గొల్ల రవి ఢ ఎర్ర మల్లయ్య 2500 రూ,,బూడిద గుమ్మడి కాయ...వేలం పాట ద్వారా గైకొన్నారు. దుర్గా భవాని యూత్ అసోసియేషన్ కు వేలంపాట ద్వారా 87700రూ,, ఆదాయం వచ్చిందని అధ్యక్షులు తలారి మహిపాల్ తెలియజేశారు.

## కూటమి అభ్యర్థిగా పెద్దఆర్యూర్ ఎంపీటీసీ అభ్యర్థిగా సోమక సత్యనారాయణ నామినేషన్ దాఖలు

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం, అక్టోబర్ 21** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం పెద్దాఆర్యూర్ ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం – జనసేన – బీజేపీ కూటమి అభ్యర్థిగా సోమక సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కూనవరం 1 ఎంపీటీసీ అభ్యర్థిగా. కోయ్యల కనక లక్ష్మీ ప్రసన్న కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వెంకటాయపాలెం ఎంపిటిసి అభ్యర్థిగా ధన్నూరి రమాదేవి నామినేషన్ జరిగింది ఈ సందర్భంగా సత్యనారాయణ.మాట్లాడుతూ కూటమి నాయకులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ అభివృద్ధి, సంక్షేమ పథకాలే తన విజయానికి బాటలు వేస్తాయని తెలిపారు.పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, ముంపు ప్రజలకు ఆర్ అండ్ ఆర్ స్టేక్కర్ వచ్చే విధంగా ప్రభుత్వ తెలియజేస్తూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు – టీడీపీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు , టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు భరపాటి ప్రకాష్ రావు, కో క్లస్టర్ రసూల్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుంగల కన్నారావు మాజీ సర్పంచ్ కారం రాణి మహిళ అధ్యక్షులు సోడే ధనలక్ష్మి, రాష్ట్ర ఎస్టీ కార్యవర్గ సభ్యులు సోడే మధుసూదన్ రావు జనసేన మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర, మాజీ సర్పంచ్ హేమంత్ గాంధీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్నీ, గ్రామ కమిటీ అధ్యక్షులు హెచ్ రవి పండు, పారి సోమయ్య బోడ వెంకటేశ్వర్లు నాచుపల్లి వెంకటేశ్వర్లు దన్నూరి శీను సోమేశ్వరరావు శ్రీమంతుల సతీషు ఎలాజీ, గంపల ప్రశాంత్, మేడిది నాగార్జున తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముర్కుంజాల్‌లో దుర్గాభవాని మాతకు ఘనంగా వీడ్కోలు

- అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక ఆకర్షణగా అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న
- సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్

**నారాయణఖేడ్, అక్టోబర్ 21 (ప్రజావాణి):** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని ముర్కుంజాల్ గ్రామంలో దుర్గాభవాని మాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి.తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్థులు అమ్మవారికి భక్తిపూర్వకంగా వీడ్కోలు పలికారు. డప్పు చప్పుళ్లు, డీజే పాటలు, కోలాటాలతో సాగిన ఊరేగింపు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపింది.ఈ సందర్భంగా సర్పంచ్ సారంగి అనూష లాల్ కుమార్ మాట్లాడుతూ.. దుర్గాభవాని మాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామంలో శాంతి, ఐకమత్యం నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఉత్సవాలను విజయవంతం చేసిన గ్రామస్థులకు, యువతకు, మహిళలకు, భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్థుల ఐక్యతే ఉత్సవాల విజయానికి బలంగా నిలిచింది.ఉత్సవాల నిర్వహణలో గ్రామ ప్రజలు సమష్టిగా భాగస్వాములై తమ భక్తిభావాన్ని చాటుకున్నారు.మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొనగా, జై దుర్గాభవాని నినాదాలతో గ్రామం మార్మోగింది.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రత్యేక ఆకర్షణ

అమ్మవారి ఊరేగింపు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో సాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం కూడా కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచింది. ఆధ్యాత్మిక భక్తిభావంతోపాటు సామాజిక చైతన్యం, సమానత్వ సందేశాన్ని గుర్తుచేసేలా ఈ కార్యక్రమం సాగింది. గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ, ఐకమత్యాన్ని చాటిచెప్పడంలో గ్రామస్థుల భాగస్వామ్యం ప్రశంసనీయంగా నిలిచింది.గ్రామ ప్రజల సహకారం, యువత ఉత్సాహంతో ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో ముర్కుంజాల్‌లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయరావు పాటిల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకుల వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, భవాని మాత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలాస మున్సిపాలిటీ లో ప్రజాస్వామ్యాన్ని బ్రతికించండి

- నిస్వార్థ ప్రజా సేవ కోసం ముందుకొచ్చిన జెన్ జి సభ్యురాలు డాక్టర్ దువ్వాడ శ్రీజ ను మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి కు మద్దతు ఇవ్వండి
- టెక్కలి వైసిపి ఎంఎల్సి దువ్వాడ శ్రీనివాస్ వెల్లడి
- నాలుగు సార్లు కౌన్సిల రుగా ఎన్నికైన దువ్వాడ శ్రీకాంత
- పలాస అభివృద్ధి కోసవ ు నిత్యము కృషి చేస్తున్న దువ్వాడ శ్రీధర్ (బాబా)
- వారసురాలు (రాజకీయ) డాక్టర్ దువ్వాడ డాక్టర్ శ్రీజ కు మద్దతు ఇచ్చారు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** జిల్లాల్లో ప్రత్యేకత సంతరించుకున్న పలాస మున్సిపాలిటీ కు ఎన్నికలు జరుగుతున్నాయి. తెలుగు దేశము పార్టీ కు నమ్ముకొని ఉన్న దువ్వాడ శ్రీకాంత కు అదికార పార్టీ పట్టించుకోక పోవడము తో ఇక్కడ రాజకీయ పరిస్థితికి కారణంగా ఉందని పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.. అయితే తప్పని సరి పరిస్తుత్తులో ఇండిపెండింటే అభ్యర్థిగా దువ్వాడ శ్రీకాంత కుమార్తె డాక్టర్ దువ్వాడ శ్రీజ ను మున్సిపాలిటీ చైర్మన్ పదవి కోసం నిలబెట్టారు.ఒక డాక్టర్ గా ప్రజలకు సేవ చేసేందుకు వీలుగా దువ్వాడ కుటుంబ సభ్యులు రంగము లోకి దించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో జరుగుతున్నా తప్పుడు విధానాలకు వ్యతికేతకంగా ఏర్పడిన జెన్జి గ్రూపుకు సంబంధించిన వ్యక్తి డాక్టర్ దువ్వాడ శ్రీజ అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వెల్లడి చేశారు.

పలాస మున్సిపాలిటీ ప్రజలు ఆలోచన చేసి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా దువ్వాడ డాక్టర్ శ్రీజ ను గెలిపించాలని ఎనెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. ఎన్నికల సంఘం మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆమె ఎన్నికల గుర్తు కొబ్బరి కాయని వెల్లడి చేశారు.

ప్రజలు కోసము పనిచేసేందుకు ముందుకొచ్చినా డాక్టర్ దువ్వాడ శ్రీజ ను గెలిపించాలని సామాజిక సేవా సంఘము నాయకుడు సాయి బాబా టెస్టు అధినేత దువ్వాడ శ్రీధర్ బాబా కోరారు.

ప్రజల కోసం రెండు దశాబ్దాలుగా మున్సిపాలిటీ లో ప్రజలు కోసము పనిచేసినా దువ్వాడ శ్రీకాంత సేవలను అధికార పార్టీ పట్టించు కాలేదని కన్నీటి పర్యవంతమయ్యారు.

తండ్రి, శ్రీకాంత ,బాబాయి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మరో బాబాయి దువ్వాడ శ్రీధర్ ( బాబా)

ఆశీస్సులతో పాటు, పట్టణ ప్రజలు అభిమానులు అండదండలతో మున్సిపాలిటీ చైర్మన్ గా పోటీలు నిలబడ్డారని అభ్యర్థి దువ్వాడ డాక్టర్ శ్రీజ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ మున్సిపాలిటీలు మహిళలకు ఎలాంటి సౌకర్యాలు లేవని అవన్నీ పరిశీలన చేశాను ని అలాగే, తాగునీటి సమస్య కూడా ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా మద్యం విధానములు నిబంధనలు విరుద్ధంగా అమ్మకాలు జరుగుతున్నాయని అప్పుడే తన దృష్టికి వచ్చింది అని గుర్తు చేశారు.

పలాస మున్సిపాలిటీ ప్రజలు తనను ఎందుకంటే ప్రజాస్వామ్యాన్ని బ్రతికిస్తానని వెల్లడి చేశారు. అందరికీ ఎంతో మేలు జరిగేందుకు వీలుగా ఉన్నటువంటి దేవుని దర్శనానికి ఉపయోగించే కొబ్బరికాయ గుర్తును ఎన్నికల కమిషన్ తనకు కేటాయించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు నిస్వార్థంగా కొబ్బరికాయ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు.

## కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే.. అవినీతికి అనుమతిచ్చినట్లే

- మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తో కలిసి వైసీపీ నేతల ప్రెస్‌మీట్

**అనంతపురం బ్యూరో అక్టోబర్ 21 మన ప్రజా వాణి** అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేస్తే.. ప్రజలు అవినీతికి అనుమతిచ్చినట్లేనని వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను గెలిపించాలని కోరారు. బుధవారం వైఎసఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానంతోపాటు 60 డివిజన్లలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, మరో రెండు డివిజన్లలో సీపీఐ అభ్యర్థులు పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అందరినీ ఆశీర్వదించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురంలో దాడులు, దౌర్జన్యాలు, అరాచకాలు పెట్రేగిపోయాయన్నారు. 2019 నుంచి 2024 వరకు జిల్లా కేంద్రమైన అనంతపురం నగరం ప్రశాంతతకు మారుపేరుగా ఉండేదని తెలిపారు. ఈ రెండున్నరేళ్లలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు అన్నీ సవ్యంగానే జరిగాయని, నామినేషన్ల ఉపసంహరణ తర్వాత వైసీపీ అభ్యర్థులకు బెదిరింపులు మొదలయ్యాయని తెలిపారు. ఎన్నికల్లో ప్రచారం చేస్తే.. దాడులు చేస్తామని, కేసులు నమోదు చేయిస్తామని మధ్యవర్తుల ద్వారా కూడా బెదిరింపులకు దిగుతున్నారన్నారు. గత ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తెస్తే.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కంటే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చంద్రబాబు హామీనిచ్చారని గుర్తు చేశారు. అప్పట్లోనే చంద్రబాబు అధికారంలోకి వస్తే.. చంద్రముఖి నిద్రలేపినట్లేనని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని, ఈ విషయం రెండున్నరేళ్లలోనే ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. సంక్షేమ పథకాలకు ఎగనామం పెట్టి, ప్రచార ఆర్భాటానికే పరిమితమయ్యారని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా.. అనేకచోట్ల దాడులు, దౌర్జన్యాలు చేశారని, ఉమ్మడి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 19 చోట్ల నామినేషన్ల స్వీకరణకు సమయం ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి చెంపదెబ్బ వంటిదని తెలిపారు. అనంతపురం అభివృద్ధి చెందాలంటే యువకుడైన రమేష్ గౌడ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కార్పొరేటర్ అభ్యర్థులుగా తమ పార్టీ ఎక్కువ శాతం యువతకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఐక్యమత్యంగా అనంత కార్పొరేషన్‌ను గెలుచుకుంటాం అని తెలిపారు.

మన అనంతపురంను మనం కాపాడుకుందాం.."

వైసీపీ నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగరంలో 2014 నుంచి 2019 వరకు మడు ముక్కలాటలా పాలన సాగిందన్నారు. అభివృద్ధికి ప్రజలను దూరం చేశారని దుయ్యబట్టారు. 2019 నుంచి 2014 వరకు ప్రతి గుమ్మం వద్దకు సంక్షేమ పథకాలను తీసుకెళ్లామని తెలిపారు. అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో 50 డివిజన్లలో 1200 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రతి డివిజన్‌లోనూ మౌలిక సదుపాయాలు కల్పించినట్లు గుర్తు చేశారు. వరదలు, కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో అనంత వెంకటరామిరెడ్డితోపాటు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలిచారన్నారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గడిచిన రెండున్నరేళ్లలో ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. తోపుడుబండి వ్యాపారి నుంచి పెద్ద వ్యాపారి వరకు బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. నగర ప్రజలకు ప్రశాంతత కరువైందని చెప్పారు. "మన అనంతపురంను మనం కాపాడుకుందాం.." అనే నినాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందన్నారు. రెండున్నరేళ్లపాటు జరిగిన అన్యాయాలకు గుణపాఠంగా కూటమి అభ్యర్థికి ప్రజలు తమ ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. తాము ప్రజల పక్షంలోనే ఉన్నామని, కార్పొరేషన్ ఎన్నికల్లో తనతోపాటు కార్పొరేటర్ అభ్యర్థులకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. నగరంలో ఉన్న మేధావులు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. రమేష్ గౌడ్‌ను గెలిపించండి :లి వైసీపీ సీనియర్ నాయకులు చవ్వా రాజశేఖరరెడ్డి, మహాలక్ష్మి శ్రీనివాస్, మహ్మద్ వసీం, నదీం అహ్మద్, వైటీ శివారెడ్డి, కోగటం విజయభాస్కరరెడ్డి, మీసాల రంగన్న, కాగజ్‌ఘర్ రిజ్వాన్ మాట్లాడుతూ.. సౌమ్యుడు, మృదుస్వభావి అయిన రమేష్ గౌడ్‌ను అనంతపురం మేయర్ అభ్యర్థిగా గెలిపించాలని కోరారు. తప్పకుండా కార్పొరేషన్‌లో మెజార్టీ స్థానాలతోపాటు కార్పొరేటర్ల సీట్లను గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. నాయకులంతా కలిసికట్టుగా ప్రచారం నుంచి పోలింగ్, కౌంటింగ్ వరకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అనంతపురం కార్పొరేషన్‌ను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇస్తామన్నారు. కూటమి నాయకుల బెదిరింపులు, దౌర్జన్యాలకు ఎవరూ భయపడద్దని తెలిపారు. అనంతపురం నగరాన్ని అందరం కలిసికట్టుగా ప్రశాంతంగా ఉంచుకుందామని పేర్కొన్నారు.

## రూ. 30,100లకు దుర్గామాత ముక్కుపుడక, పట్టు వస్త్రాలు కైవసం

- భక్తిశ్రద్ధలతో దక్కించుకున్న గోవా సునీత-శ్రీనివాసులు దంపతులు
- హర్షం వ్యక్తం చేసిన 11వ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్

**పరిగి /కులకచర్ల, అక్టోబర్ 20(ప్రజావాణి ):**కులకచర్ల మండల కేంద్రంలోని అంతెలేని గుట్ట (11వ వార్డు) శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా ముగిశాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని భవానీ దుర్గామాత విగ్రహం వద్ద నిర్వహించిన ప్రత్యేక వేలంపాటలో అమ్మవారి ముక్కుపుడక, పట్టు వస్త్రాలను గోవా సునీత–శ్రీనివాసులు దంపతులు రూ. 30,100 చెల్లించి దక్కించుకున్నారు.ఈ సందర్భంగా 11వ వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్ మాట్లాడుతూ, తన సోదరి గోవా సునీత–శ్రీనివాసులు కుటుంబం వేలంపాటలో అమ్మవారి పవిత్ర వస్త్రాలు, ముక్కుపుడకను కైవసం చేసుకోవడం ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందన్నారు. ఇది తమ కుటుంబానికి దక్కిన పరమ పవిత్రమైన అదృష్టమని, జగన్మాత చల్లని ఆశీస్సులు తమ కుటుంబంతో పాటు మండల ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. విజయదశమి ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, విజయాలు నింపాలని, అంతా ఐకమత్యంతో వర్ధిల్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు శివ, సంతోష్, చందు, రాఘవేంద్ర చారి, శ్రీకాంత్, మల్లేష్‌లతో పాటు వార్డు ప్రజలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామినేషన్లు అడ్డుకుంటారా? ప్రజాస్వామ్యాన్ని..! కాపాడేందుకు ప్రతి మండలానికీ వస్తా..!

- గురువారం ఆరు మండ లాల్లో నామినేషన్ కేంద్రాలకు వస్తా..!
- అధికారుల కోసం మా పార్టీ అభ్యర్థులు వెళ్తే దాడులు.. నామినేషన్ పత్రాలు చించివేస్తారా.
- ఒక్కో మండలానికి ఒక్కో సామంతరాజులా నీ తమ్ముళ్లు.
- 1995లో జరిగిన పరిణామాలే నన్ను ప్రజాజీవితంలోకి తెచ్చాయి..!
- ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రక్తపాతం జరగకుండా చూశా.
- పరిటాల సునీతమ్మా.. ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను చూడు.
- రాప్తాడు మాజీ ఎ మ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంత పురం బ్యూరో అక్టోబర్ 21 ప్రజా వాణి** మునిసిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ సాగించిన దమనకాండతో ఇతర రాష్ట్రాలు సైతం ఎన్నికలు ఇలా కూడా నిర్వహిస్తారా? అని ఆలోచించే పరిస్థితిని చంద్రబాబు తీసుకొచ్చారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైఎస్సార్‌సీపీ 19 మునిసిపాలిటీల్లో నామినేషన్ల గడువు పొడిగింపునకు సంబంధించి న్యాయపరమైన ఊరట పొందిందన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడిన అధికార పార్టీ, ఇప్పుడు మండల, గ్రామస్థాయి ఎన్నికల్లోనూ అదే ధోరణి అవలంబిస్తోందని మండిపడ్డారు. బుధవారం అనంతపురం నగర శివారులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "అధికారుల కోసం వెళ్తే దాడులు.. నామినేషన్ పత్రాలు చించివేత"ఎన్నికల విధుల పేరుతో పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో కార్యాలయాలకు పంపించారని, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన వీఆర్వోలు, తహసీల్దార్లు అందుబాటులో ఉండటం లేదని ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులనే లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. అధికారుల కోసం ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్తే టీడీపీ వర్గీయులు దాడులకు దిగుతున్నారని, కార్యాలయాల లోపల, బయట భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంపై డీఐజీతోపాటు అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఎస్పీలకు పలుమార్లు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాల్సి వచ్చిందన్నారు. ఆత్మకూరులో వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ అభ్యర్థి వెంకటేష్‌నాయక్‌పై పరిటాల సునీత సోదరుడు బాలాజీ, ఆయన బంధువులు శశాంక్, అనిల్‌చౌదరి తదితరులు దాడి చేశారని ఆరోపించారు. బయటి ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి అక్కడ గూండారాజ్యం నడిపారని విమర్శించారు. తమ పార్టీ నాయకుడు బాలపోతన్నపై బండి పరుశురాం, మరికొందరు దాడి చేశారని తెలిపారు. అనంతపురం రూరల్ ఎంపీడీవో కార్యాలయంలోకి వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త శ్రీరామిరెడ్డిపై పోలీసుల సమక్షంలోనే దాడి చేశారని ఆరోపించారు. చియ్యేడు దళిత మహిళా ఎంపీటీసీ అభ్యర్థి నామినేషన్ పత్రాలను తీసుకెళు తుండగా భరత్, చల్లా జయకృష్ణ, కుమ్మరి రామాంజనేయులు తదితరులు అడ్డుకుని దాడి చేసి పత్రాలను చించివేశారని పేర్కొన్నారు. తమ పార్టీ అభ్యర్థి గోపిపై చల్లా జయకృష్ణ దాడికి పాల్పడ్డారన్నారు. మరూరులో నామినేషన్ పత్రాలు లాక్కుని చించేశారు"రాప్తాడు మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తలారి శేఖర్ ఇంటిపై టీడీపీ వర్గీయులు దాడి చేశారని, ఈ ఘటనలో పాల్గొన్నవారిలో బయటి ప్రాంతాల నుంచి వచ్చినవారే ఎక్కువగా ఉన్నారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. మరూరు ఎంపీటీసీ అభ్యర్థిని ప్రతిమ ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేస్తున్న సమయంలో దగ్గుపాటి శ్రీనివాసులు, ఉప్పర శ్రీనివాసులు, కొత్తపల్లి మోహన్‌రెడ్డి, మరూరు చీర్ల వెంకటేశు, కొత్తపల్లి చాకలి నారాయణస్వామి, బుక్కచెర్ల బ్రహ్మ, గోవిందరెడ్డి, కొత్తపల్లి లోకేష్‌నాయుడు, పంపు కొండప్ప, గాండ్లపర్తి నరేష్, పుల్లలరేవు ప్రతాప్, బోగినేపల్లి చాకలి రాము తదితరులు దాడి చేసి నామినేషన్ పత్రాలను లాక్కుని చించేశారని ఆరోపించారు. చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లికి చెందిన బ్రాహ్మణపల్లి శివయ్య నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తే, కార్యాలయంలో ఉన్న కొత్త వ్యక్తులు దాడి చేసి పత్రాలను లాక్కున్నారని తెలిపారు. అక్కడి ఎస్ఐ తమ అభ్యర్థినే దూషించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో బాధితులు మండలంలో 400 మందికి పైగా ఉన్నారని పేర్కొన్నారు.

"1995లో జరిగిన పరిణామాలే నన్ను ప్రజాజీవితంలోకి తెచ్చాయి"1995లో పరిటాల రవి హవా కొనసాగిన సమయంలో జెడ్పీటీసీ ఎన్నికల్లో బెదిరింపులతో నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని, బెదిరింపులను ఎదుర్కొని నామినేషన్లు వేసినవారిపై ఆత్మకూరులో పోలింగ్ సమయంలో స్టెన్‌గన్లతో కాల్పులు జరిపి రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. రౌడీలు రాజకీయాల్లోకి వచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంటే తట్టుకోలేక తాను తిరగబడ్డానన్నారు. కంప్యూటర్ ఇంజినీరింగ్ చదువుతున్న తాను ప్రజాజీవితంలోకి రావాల్సి వచ్చిందని, అప్పటి వ్యవస్థే ఆయుధాలు చేతపట్టే పరిస్థితి కల్పించిందని వ్యాఖ్యానించారు. అనంతరం జైలుకు వెళ్లి 30 నెలలు జీవితం గడిపానని గుర్తుచేసుకున్నారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత పోరాటాల ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడవచ్చనే నమ్మకంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానిగా, అనుచరుడిగా మారానన్నారు. ఫ్యాక్షన్ కు దూరంగా ఉండాలని, ప్రజలకు దగ్గరగా ఉండాలని వైఎస్సార్ సూచించిన మార్గంలో నడిచానని తెలిపారు. నీటి కోసం పోరాటాలు చేసి, త్యాగాలు చేసి, తమ సంపాదనను సైతం పేదలకు నీరందించేందుకు, వారి జీవితాలు మెరుగుపరిచేందుకు ఖర్చు చేశామని చెప్పారు. నియోజకవర్గంలో ఫ్యాక్షన్ లేకుండా చేసేందుకు కషి చేశామన్నారు.

"ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రక్తపాతం జరగకుండా చూశా"తాను ఏనాడూ ఫ్యాక్షన్ ను ప్రోత్సహించలేదని, ఎప్పటికీ దానికి వ్యతిరేకంగానే ఉంటానని ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రక్తపుచుక్క నేలరాలకుండా చూశానని, తమ పార్టీలోని ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు నచ్చజెప్పి ప్రశాంతతకు కృషి చేశానన్నారు. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో గొడవలు జరగకుండా సహకరించామని చెప్పారు. తమకు దగ్గరగా ఉండే పంచాయతీల్లోనూ ఓడిపోయినప్పటికీ అవమానంగా భావించలేదని, ప్రజల తీర్పును గౌరవించామని తెలిపారు. సొంత నిధులతో అనేక మంచి పనులు చేసినప్పటికీ గ్రామాల్లో ఇంకా వర్గాలు కొనసాగుతున్నాయనే బాధ కలిగిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే తమ లక్ష్యమని, ప్రాణాలు తీసే వ్యవస్థను ఎప్పుడూ ఏర్పాటు చేయలేదని అన్నారు. "ఒక్కో మండలానికి ఒక్కో సామంతరాజులా నీ తమ్ముళు "పరిటాల కుటుంబం స్థాయి ఏమిటో ప్రస్తుత పరిణామాలు చూపిస్తున్నాయని ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. పరిటాల సునీత సోదరులు ఒక్కొక్కరు ఒక్కో మండలానికి సామంతరాజుల్లా వ్యవహరిస్తూ, వ్యక్తులను పెట్టుకుని నామినేషన్లు వేయకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాము పోలీసులకు సంపూర్ణంగా సహకరిస్తామని, తమ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు వేసేలా చూడాలని కోరారు. ప్రస్తుతం ఎక్కడా శాంతిభద్రతలు సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శించారు. రామగిరి మండల వైఎస్సార్‌సీపీ నాయకులను సాయంత్రం వరకు చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారని, కనగానపల్లి మండలంలో అమర్‌నాథ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అనేక ప్రాంతాల్లో తమ అభ్యర్థులకు అవసరమైన పోలీసు క్లియరెన్స్ ఇంకా ఇవ్వలేదని ఆరోపించారు. నామినేషన్ల ప్రక్రియలోనే గెలవాలని భావిస్తే ఇక ఎన్నికలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు."

# మహిళా హెల్త్ వర్కర్ కోర్సు దరఖాస్తు గడువు పెంపు ..

**అనంత పురం అక్టోబర్ 21 ప్రజా ఉద్యమం** మల్టీపర్పస్ మహిళా హెల్త్ వర్కర్ కోర్సు (ఎంపీహెచ్డబ్ల్యూ) కోర్సు శిక్షణ పొందేందుకు ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాటానికి గడువు పొడిగించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్ల ఈ కోర్సు చేసేందుకు వయోపరిమితితో సంబంధం లేకుండా ఇంటర్మీడియట్ ఏ బ్రాంచ్ అయినప్పటికీ ఉత్తీర్ణత పొందిన వారు అర్హులని పేర్కొన్నారు.

http://cfw.ap.nic.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని భర్తీచేసి అక్టోబర్ 31 లోగా డీఎంహెచ్ఓ కార్యాలయంలో అందజేయాలని తెలియజేశారు. సెలెక్షన్ జాబితా 15.11.2026 వ తేదీన ప్రదర్శించడం జరుగుతుందని శిక్షణా కోర్సు కు ఎంపిక అయిన అభ్యర్థులకు 21.11.2026 వ తేదీన తరగతులు ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.

# రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి ఎక్కడ..?

- నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు...?
- కలెక్టర్‌ను వివరణ కోరిన ఎంపీ వంశీకృష్ణ.
- కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.
- ఏడు రోజుల్లో సమగ్ర కార్యాచరణ నివేదిక ఇవ్వాలని సూచన.



**పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి అక్టోబర్ 21**రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు,వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతిపాదించిన ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటులో పురోగతిపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జిల్లా కలెక్టర్‌ను వివరణ కోరారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు నుంచి పరిపాలనా అనుమతులు, నిధుల మంజూరు,నిర్మాణ పనుల ప్రారంభం వరకు పూర్తి వివరాలు అందించాలని కోరారు.

భూమి కేటాయింపుపై స్పష్టత ఏది...?

ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి భూమిని గుర్తించారా? గుర్తించిన స్థలం ఎక్కడ ఉంది? సర్వే నంబరు, విస్తీర్ణం ఎంత? భూమిని అధికారికంగా ఈఎస్ఐ సంస్థకు బదిలీ చేశారా? జిల్లా యంత్రాంగం నుంచి ప్రతిపాదనలు ఎప్పుడు పంపించారు..? పరిపాలనా,ఆర్థిక అనుమతులు మంజూరయ్యాయా? ఇంకా ఏవైనా అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయా.? అనే అంశాలపై సమగ్ర వివరాలు ఇవ్వాలని ఎంపీ కోరారు.

నిర్మాణ పనులు ఎప్పుడు మొదలవుతాయి..?

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పనిచేస్తున్న కార్మికులు,వారి కుటుంబాలకు ఈఎస్ఐ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే వైద్య సేవలు మరింత చేరువవుతాయని ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు. ఆసుపత్రి ఏర్పాటులో ప్రస్తుతం ప్రాజెక్టు ఏ దశలో ఉందో వివరించాలని, పనుల ప్రారంభానికి అడ్డంకిగా ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వెల్లడించాలని కోరారు.

ఏడు రోజుల్లో నివేదిక ఇవ్వాలి.....కార్మికుల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటులో జాప్యానికి గల కారణాలను స్పష్టం చేయాలని ఎంపీ సూచించారు. నిర్మాణ పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయో తెలియజేయడంతోపాటు, ప్రాజెక్టు పురోగతి, పెండింగ్ అంశాలు,వాటి పరిష్కారానికి చేపట్టనున్న చర్యలతో కూడిన సమగ్ర కార్యాచరణ నివేదికను ఏడు రోజుల్లో అందించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# 26 ఏళ్ల సంప్రదాయానికి 'సమ్మయ్య గౌడ్' చేయూత!

- ఉప్పరపల్లిలో వైభవంగా రావణ వధ.. ప్రతిమను విరాళంగా అందజేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సమ్మన్న గౌడ్ !
- సొంత ఊరిలా ఆదరిస్తూ యువతకు ప్రోత్సాహం.. గ్రామస్థుల హర్షం!

**కేసముద్రం, అక్టోబర్ 21, ప్రజావాణి.**గ్రామీణ సంస్కృతీ సంప్రదాయాలు కాల గర్భంలో కలిసిపోతున్న నేటి రోజుల్లో.. ఒక ఊరి యువత పాతికేళ్లకు పైగా ఒకే పట్టుదలతో తమ సంప్రదాయాన్ని కాపాడుకుంటూ రావడం అభినందనీయం. మహోన్నతమైన ఆ సంస్కృతిని గౌరవిస్తూ, యువత ఉత్సాహానికి రాజకీయాలకు అతీతంగా అండగా నిలిచారు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్.మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో యువత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గత 26 ఏళ్లుగా రావణ వధ కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయం ఎలాంటి ఆటంకం లేకుండా సాగాలనే సత్సంకల్పంతో, సమ్మయ్యగౌడ్ తన సొంత ఖర్చులతో రావణ వధ భారీ ప్రతిమను (బొమ్మను) విరాళంగా అందించి తన మంచితనాన్ని చాటుకున్నారు. గత ఏడాది కూడా ఆయనే ఈ బొమ్మను విరాళంగా ఇవ్వడం విశేషం.

సొంత ఊరి బంధం..!

ఉప్పరపల్లి గ్రామాన్ని కేవలం ఒక ఊరిలా కాకుండా, తన సొంత గ్రామంగా భావిస్తూ ఇక్కడి ప్రజలతో ప్రత్యేక అనుబంధాన్ని పెంచుకున్నారు సమ్మయ్యగౌడ్. కేవలం పండుగలే కాకుండా, గ్రామంలో జరిగే ప్రతి సేవా కార్యక్రమానికి ఆయన ముందుండడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పెద్దలు, దాతల సహకారంతోనే ఈ 26 ఏళ్ల ప్రయాణం సాధ్యమైంది. ముఖ్యంగా సమ్మయ్యగౌడ్ వరుసగా రెండో ఏడాది కూడా రావణ వధ ప్రతిమను విరాళంగా ఇచ్చి మమ్మల్ని ప్రోత్సహించడం మరువలేనిది. ఆయన అందించిన ఈ తోడ్పాటు మా యువతలో మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని నింపింది" అని యువత యూత్ క్లబ్ అధ్యక్షుడు తండ శ్రీనివాస్ కృతజ్ఞతాపూర్వకంగా తెలిపారు.

సంస్కృతిని కాపాడుకోవడం మన బాధ్యత: సమ్మయ్యగౌడ్!

ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ.. నగరీకరణ వైపు పరుగులు తీస్తున్న ఈ కాలంలో, పల్లెటూరి యువత అంతా ఐక్యంగా ఉండి మన సంస్కృతిని భావితరాలకు అందించేలా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గర్వకారణం. ఉప్పరపల్లి ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానం. ఈ గ్రామాభివృద్ధికి, ఇక్కడ జరిగే ప్రతి సాంస్కృతిక, సేవా కార్యక్రమాలకు నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుంది అని స్పష్టం చేశారు.రాజకీయ నాయకుడంటే కేవలం ఓట్ల కోసం వచ్చే వ్యక్తి కాదని, ఊరి సంప్రదాయంలో భాగస్వామి అయ్యే నమ్మకస్తుడని సమ్మయ్యగౌడ్ మరోసారి నిరూపించారని స్థానికులు కొనియాడుతున్నారు.

# బాచేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు

**నారాయణఖేడ్ నియోజకవర్గం (ప్రజావాణి) ఇంచార్జ్ మదుసుదన్:-** నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో లిగౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారులి పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ పత్రి లక్ష్మీ శ్రీకాంత్ గారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎమ్మెల్యే గారు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన సెంటర్ లైటింగ్, రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. అలాగే ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

బాచేపల్లి అభివృద్ధికి రూ.1.57 కోట్ల నిధులు కేటాయించడం అభినందనీయం

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పత్రి లక్ష్మీ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ, డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి నేటి వరకు బాచేపల్లి గ్రామ అభివృద్ధికి మొత్తం రూ.1 కోటి 57 లక్షల నిధులు మంజూరు చేసి, గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించినందుకు గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే గారు అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధే మా లక్ష్యం

అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ, బాచేపల్లి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు, మహిళా సమైక్య భవనాలు, రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి సదుపాయాలను కల్పించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

రూ.65 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుకు కృషి ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం కారణంగా భవిష్యత్తులో తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలందరూ నీటిని, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు.సింగూరు కాలువ నుంచి నల్లవాగు వరకు లిఫ్ట్ ఇరిగేషన్ పథకం కోసం త్వరలోనే రూ.65 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం అమలులోకి వస్తే కల్హేర్, నిజాంపేట్, సిర్గాపూర్, నగల్ గిద్దా మండల తదితర ప్రాంతాల పరిధిలోని రైతులకు సాగునీటి సదుపాయాలు మెరుగుపడటంతో పాటు ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు బాచేపల్లి గ్రామానికి ఇప్పటికే 25 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని, ఇంకా అర్హులైన లబ్ధిదారులకు కూడా విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, మహిళల ఆర్థిక సాధికారత, పేదలకు సంక్షేమ పథకాల అమలే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్రీ గారి లక్ష్మీ శ్రీకాంత్, లింగ రెడ్డి నిజాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శంకర్ గౌడ్ మాజీ సర్పంచ్, ప్రింట్ అయ్యావ్ ఉప సర్పంచ్, దుర్గారెడ్డి మాజీ పిఎస్సెచ్ చైర్మన్, నిజాంపేట్ మండలానికి సంబంధించిన సర్పంచులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మోహనశ్రీ కి ఘన సన్మానం

- గాజుల గట్టు కురుమ సంఘం ఆధ్వర్యంలో

**గూడూరు మండల ప్రతినిధి:- అక్టోబర్ 21. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు మారుమూల పల్లెల్లో నిరుపేద కుటుంబం లో జన్మించిన గంధసిరి శ్రీనివాస్ మౌనిక దంపతుల పెద్ద కూతురు మోహనశ్రీ, గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి క్రికెట్ క్రీడల్లో కాకతీయ యూనివర్సిటీ నుండి జట్టు లో స్థానంతో పాటు, జట్టు సారథ్య బాధ్యతలు చేపట్టే స్థాయి వరకు ఎదిగిన తీరు ప్రశంసనీయం. గతంలో పలుమార్లు జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాల్లో పాల్గొని, జట్టు విజయానికి కీలకపాత్ర పోషించిన, యువతి గంధసిరి మోహనశ్రీ భవిష్యత్తులో ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని, గాజుల గట్టు గ్రామానికి, గూడూరు మండలం లోని గ్రామాలన్నింటి లో ఉన్నతమైన స్థానాన్ని కల్పించే విధంగా కృషి చేయాలని, దానికి తోడు ఆ భగవంతుని ఆశీర్వచనాలు దక్కాలని కోరుకుంటూ... గాజులగట్టు కురుమ సంఘం నాయకులు, గౌడ జాతికి చెందిన గౌడ సింగం యువతి మోహనశ్రీ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే గౌడ కుల బిడ్డను, గౌడ సంఘం గుర్తించకపోవడం గమనహర్వం?. గౌడ కులం ప్రత్యేకమైన గుర్తింపును ఇవ్వడం విస్మరించినా?, కురుమ సంఘం వారు గుర్తించి, మా గాజులగట్టు గ్రామాని కి క్రీడారంగంలో యువతి గంధసిరి మోహన శ్రీ ద్వారా ప్రత్యేకమైన గుర్తింపు లభించాలనే దృఢసంకల్పంతో ప్రోత్సహిస్తూ... శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు చీర అశోక్ కురుమ, కోరే గౌరయ్య, కోరే దేవేందర్, దయ్యాల అనిల్, సౌట చేరాలు, చీర కుమారస్వామి, కుండే కిరణ్, ఆరె మల్లయ్య, సౌటా కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు శిరస్మరణీయం ప్రజల రక్షణే మా లక్ష్యం

● విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ రామగుండం కమిషనరేట్ లో ఘన నివాళి

**మంచిర్యాల, ప్రజావాణి రిపోర్టర్, అక్టోబర్ 21 :** మంచిర్యాల ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని, పోలీసు అమరవీరుల త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ప్రాంగణంలోని అమరవీరుల స్తూపం వద్ద బుధవారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుంచి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసు అమరవీరుల పేర్లను అడిషనల్ డీజీపీ (అడ్మిన్) శ్రీనివాస్ చదివి వినిపించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పెద్దపల్లి డీసీపీ బి. రాములు రెడ్డి, ఆర్ఐ-1 జీ.ఎం. లలిత్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.అనంతరం ఆర్ఐఎం షెడ్ ఆధ్వర్యంలో సాయుధ పోలీసులతో గౌరవ వందనం నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాల మౌనం పాటించి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడం, శాంతిభద్రతలను కాపాడడం, అంతర్గత భద్రతను పరిరక్షించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యతలని తెలిపారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ప్రజలకు రక్షణ కల్పించడంలో పోలీసులు ముందుండాలని, ప్రతి అధికారి, సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, నిజాయితీతో, అంకితభావంతో నిర్వహించాలని సూచించారు.పోలీసు శాఖను ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావంతో విధులు కొనసాగించాలని అన్నారు. అమరవీరుల త్యాగాలు, ధైర్యం, దేశభక్తి ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నిరంతరం స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.

# అక్రమ సంబంధం నేపథ్యంలో యువకుడి దారుణ హత్య..

● ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్ తరలింపు

**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, వెల్గటూర్ అక్టోబర్ 21 (ప్రజావాణి):** యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వ్యక్తిపై కక్ష గట్టిన తండ్రీకొడుకులు ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో అర్ధరాత్రి దారుణానికి ఒడిగట్టారు. పాత గొడవలను మనసులో పెట్టుకుని ఓ యువకుడిని కత్తితో పొడిచి హత్య చేసిన ఘటనలో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ధర్మపురి సిఐ ఎ రామ్ నరసింహారెడ్డి, వెల్గటూరు ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన బొంతు మల్లయ్య (42) ప్రస్తుతం ధర్మారం గ్రామంలో నివాసం ఉంటున్నాడు. మల్లయ్య భార్యకు, అదే ప్రాంతానికి చెందిన శివరాత్రి మల్లేష్ (40) అనే వ్యక్తికి మధ్య అక్రమ సంబంధం కొనసాగుతోంది. ఈ విషయంపై ఇరు కుటుంబాల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మొన్నటి ఆదివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో మల్లయ్య కుమారుడు బొంతు సంతోష్ (17) రాజారాంపల్లి గ్రామంలోని పాతగూడూరు చౌరస్తా వద్ద ఉన్నాడు. పాత కక్షలను మనసులో ఉంచుకున్న శివరాత్రి మల్లేష్, ఆయన కుమారుడు శివరాత్రి అనిల్ కుమార్ (21) అక్కడకు చేరుకున్నారు. తండ్రి మల్లేష్ ప్రోత్సాహంతో అనిల్ కుమార్ సంతోష్‌పై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావమైన సంతోష్‌ను వెంటనే అంబులెన్స్ ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ ఘటనపై మృతుని తండ్రి బొంతు మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్గటూరు ఎస్సై పి. ఉదయ్ కుమార్ కేసు నమోదు చేశారు. ధర్మపురి సిఐ ఎ. రామ్ నరసింహారెడ్డి దర్యాప్తు చేపట్టి, నేడు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. అనంతరం వారిని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# టేకుమట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆయుధ పూజ

**టేకుమట్ల/అక్టోబర్ 21:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఐ జి అమూల్య మాట్లాడుతూ ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

● అమరుల సేవలు ప్రతి పోలీసుకు స్ఫూర్తిదాయకం: ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

● భూపాలపల్లిలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

● అమరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ

● స్మృతి పరేడ్, రక్తదాన శిబిరం నిర్వహణ

**భూపాలపల్లి, అక్టోబర్ 21**

దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ నేతృత్వంలో స్మృతి పరేడ్ నిర్వహించారు. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన 155 మంది పోలీసు అమరవీరుల పేర్లను అదనపు ఎస్పీ నరేష్ కుమార్ చదివి వినిపించారు. అనంతరం అమరులకు గౌరవ వందనం సమర్పించి పుష్పాంజలి ఘటించారు.

**అమరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: ఎస్పీ**

ఈ సందర్భంగా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణతోపాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసుల సేవలు ఎంతో కీలకమన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, వారి స్ఫూర్తితో తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు.

**పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి: ఎమ్మెల్యే**

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రాణాలను సైతం పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొని యాడారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశ యాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**అమరుల కుటుంబాలకు భరోసా**

సంస్మరణ కార్యక్రమానికి హాజరైన పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులను ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసు శాఖ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**రక్తదాన శిబిరం ప్రారంభం**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. అమరవీరుల సేవా స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ పోలీసులు ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీలు సంపత్ రావు, సూర్యనారాయణ, రెహమాన్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీసు సంఘం అధ్యక్షుడు నరేష్, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుండ్ల సింగారంలో ఘనంగా బొడ్రాయి వేడుకలు

● బాలాజీ బంజారా కాలనీలో సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు

● గ్రామ శ్రేయస్సు కోసం యాటపోతు, సొరకాయ సమర్పణ

● వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్

**హనుమకొండ, అక్టోబర్ 21**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో గ్రామ బొడ్రాయి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను అనుసరిస్తూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సంప్రదాయంలో భాగంగా మాజీ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ యాటపోతును బలి ఇవ్వగా, భూక్య కమల హరి సింగ్ నాయక్ సొరకాయను కోసి సమర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగించడం ద్వారా గ్రామంలో ఐకమత్యం, సోదరభావం పెంపొందుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లావుడియా పల్లవి రాజు నాయక్, హనుమంతు నాయక్, హరిలాల్ నాయక్, మంజీ నాయక్, కిషన్ నాయక్, తారాచంద్ నాయక్, రాజు చిన్న, సత్తయ్య నాయక్, మూడు రామ్ చందర్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, రాజేందర్ బోడ, పులి రాజు, జెట్ మాల్ నాయక్, వెంకన్న నాయక్, కిషన్, శంకర్, శ్రీనివాస్, ప్రతాప్, కళ్యాణ్, రమేష్, ప్రమోద్, లోకేష్, తిరుపతి, ఈశ్వర్, బిక్షపతి, అరుణ్, రవి, అరవింద్, విజయ్, మురళి, రవినాథ్, వెంకట్, కిరణ్, కిషోర్, యాకూబ్, ప్రసాద్, వినోద్, సైదులు, సుమన్, మోహన్ నాయక్, వెంకటేష్, రాజేందర్, రవీందర్, సునీల్, శ్రీను, సుశాంత్, పవన్ కుమార్, రంగన్న, మున్నా తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలంతా కలిసికట్టుగా నిర్వహించిన ఈ వేడుకలు బంజారా కాలనీలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. సంప్రదాయాల పరిరక్షణతోపాటు గ్రామ ప్రజల మధ్య ఐక్యతకు ఈ కార్యక్రమం ప్రతీకగా నిలిచింది.

# వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం - ఈ అంశాలపైనే చర్చ!

తెలుగు రాష్ట్రాల నీటి అంశాలకు సంబంధించి వచ్చే వారం రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల భేటీల్లో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాల వాటాకు సంబంధించి ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించిన పరస్పర ఫిర్యాదులు, పోలవరం, టెలీమెట్రీ పరికరాల ఏర్పాటు సహా ఇతర అంశాలు బోర్డు సమావేశాల్లో ప్రస్తావనకు రానున్నాయి.ఈనెల 26న కేఆర్?ఎంబీ సమావేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించిన అంశాలు మరోమారు చర్చనీయాంశం కానున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల అనుమతులు, పరస్పర ఫిర్యాదులపై చర్చించేందుకు ఈ నెలలో రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, 30వ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు పాల్గొననున్నారు. ఇప్పటికే పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల్లో జరిగే చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇటీవల సమావేశంలో కుదరని ఏకాభిప్రాయ.కృష్ణా నదీ జలాల పంపిణీ అంశం మరోసారి కేఆర్ఎంబీ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలపై ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. ఈనెల 26న జరిగే బోర్డు సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి వరకు 66, 34 నిష్పత్తిలోనే పంపకాలు జరగాలని ఏపీ అంటోంది. తెలంగాణ మాత్రం విభేదిస్తోంది. కృష్ణా బేసిన్ అధికంగా ఉన్నందున అందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలని అంటోంది. 70, 30 నిష్పత్తిన కృష్ణా జలాలు వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతోంది. రెండు రాష్ట్రాల భిన్న వాదనల నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో జరగనున్న చర్చ కీలకం కానుంది.ఆ అంశాలపై చర్చ జరిగే అవకాశంఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో కొద్దిపాటి ప్రవాహాల నేపథ్యంలో నీటి నిర్వహణ కీలకంగా మారింది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న జలాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ జలాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలు, నీటి విడుదలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. సాగునీటి అవసరాలతోపాటు పట్టణాలు, గ్రామాల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం కూడా కీలకంగా మారింది. రెండు రాష్ట్రాల నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు ఉన్నాయి.

# విశాఖకు విమాన సర్వీసుల నిలిపివేత పిల్‌పై జోక్యం చేసుకోలేం

**అమరావతి** :విశాఖ ఎయిర్‌పోర్ట్ సర్వీసుల నిలిపివేతపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వాణిజ్య, సివిల్ విమాన కార్యకలాపాలను నిలిపివేస్తూ, వాటిని కొత్తగా వస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి బదిలీ చేస్తూ కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై జోక్యం చేసుకోవడానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది. ఈ బదిలీని సవాలు చేస్తూ రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావుతో పాటు మరికొందరు దాఖలు చేసిన పిల్ (పిల్?) ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్ లతో కూడిన ధర్మాసనం తోసిపుచ్చింది. భోగాపురం – విశాఖల మధ్య ఆరు వరుసల జాతీయ రహదారి పూర్తయ్యే వరకైనా విశాఖ నుంచి డొమెస్టిక్ విమానాలను నడిపేలా ఆదేశించాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని కూడా కోర్టు తిరస్కరించింది.

రాకపోకలకు రవాణా సౌకర్యం : భోగాపురం నుంచి విశాఖపట్నానికి ఆరు వరసల జాతీయ రహదారిని(ఎన్‌హెచ్) పూర్తి చేసే వరకైనా డొమెస్టిక్ విమాన సర్వీసులను విశాఖపట్నం నుంచి నడిపేలా ఆదేశించాలని పిటిషనర్లు చేసిన అభ్యర్థనను సైతం ధర్మాసనం తోసిపుచ్చింది. భోగాపురంలో విమాన రాకపోకల వేళలకు అనుగుణంగా రవాణా సౌకర్యాలను కల్పించినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొందని కోర్టు గమనించింది. ఈ నేపథ్యంలో, ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)లో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి లీసా గిల్, న్యాయమూర్తి చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయాన్ని మౌఖికంగా పేర్కొంది.

రహదారి పూర్తయ్యే వరకు సేవల కొనసాగింపు : విశాఖపట్నంలో కార్యకలాపాలను నిలిపేసి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నిర్వహించేందుకు వీలు కల్పిస్తూ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ ఈ ఏడాది జులై 28న జారీచేసిన నోటిఫికేషన్?ను సవాలు చేస్తూ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఎం. రామారావు, మరో ఇద్దరు హైకోర్టులో పిల్ వేశారు. విశాఖ నుంచి భోగాపురం విమానాశ్రయానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం నామమాత్రంగా ఉందన్నారు. వారి తరఫున న్యాయవాది తాగూర్ యాదవ్ వాదనలు వినిపిస్తూ, విశాఖపట్నం నుంచి భోగాపురం చేరుకోవడానికి సుమారు రెండు గంటల సమయం పడుతుంది."విశాఖపట్నం నుంచి దేశీయ విమాన సేవలు అందుబాటులో ఉండేలా చూడాలని, కనీసం ఆరు వరుసల జాతీయ రహదారి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు ఈ సేవలను కొనసాగించాలని" వారు కోరారు. విమానాశ్రయానికి వెళ్లేందుకు వీలుగా రోజుకు 80 ట్రిప్పులు ఆర్టీసీ సర్వీసును నడుపుతున్నామన్నారు. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని పిల్‌ను కొట్టేయాలని కోరారు.

## ఏపీ స్థానిక ఎన్నికలు.. బ్యాలెట్ బాక్సుల భద్రతపై కీలక మార్గదర్శకాలు

**అమరావతి, అక్టోబర్ 21:**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సుల భద్రతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. బ్యాలెట్ బాక్సులను అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలోనే స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచాలని స్పష్టం చేసింది. స్ట్రాంగ్ రూమ్‌ల తాళాలకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు సొంత సీల్స్ వేసుకునే అవకాశం కల్పించింది. భద్రతను మరింత పటిష్ఠం చేసేందుకు డబుల్ లాక్ విధానాన్ని అమలు చేయాలని సూచించింది. రెండు తాళాలను వేర్వేరు అధికారుల వద్ద ఉంచేలా ఏర్పాట్లు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌లకు లోపలి వలయంలో రాష్ట్ర సాయుధ పోలీసులు, బయటి వలయంలో సివిల్ పోలీసులతో రెండంచెల భద్రత కల్పించనున్నారు. బ్యాలెట్ బాక్సుల భద్రతపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూమ్‌ల లోపల, ప్రవేశ ద్వారాల వద్ద, పరిసర ప్రాంతాల్లో 24 గంటల పాటు సీసీటీవీ నిఘా ఏర్పాటు చేయనున్నారు. స్ట్రాంగ్ రూమ్‌కు 100 మీటర్ల పరిధిలో సీసీటీవీ ఫుటేజ్‌ను నిరంతరం

పర్యవేక్షించేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అభ్యర్థులు, వారి ప్రతినిధులు అక్కడి నుంచి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించుకోవచ్చు. స్ట్రాంగ్ రూమ్‌లను తెరవడం, మూసివేయడం వంటి ప్రక్రియలను అభ్యర్థులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలోనే వీడియోగ్రఫీ రికార్డింగ్‌తో నిర్వహించాలి. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జనరేటర్లు, ఇన్వర్టర్లను సిద్ధంగా ఉంచాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంచడం, బ్యాలెట్ బాక్సుల భద్రతపై విశ్వాసం కల్పించడం ఈ మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశం.

## స్థానిక ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాలు.. ఎస్ఈసీ అత్యవసర భేటీ

**అమరావతి, అక్టోబర్ 21:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల నేపథ్యంలో ఏడు జిల్లాల ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి వచ్చిన ఫిర్యాదులు, ఆధారాలతోపాటు వాటిపై తీసుకున్న చర్యల గురించి ఆయా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో ఆయన మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు కాపీ వచ్చిన తరువాత మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా భావిస్తున్నట్లు తెలుస్తుంది. మరో వైపు ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్, రాష్ట్ర అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌తో ఎస్ఈసీ చర్చించారు. ఏడు జిల్లాలోని 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల్లో తమను నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకున్నారని అందువలన నామినేషన్ల గడువు పెంచాలంటూ సుప్రీంకోర్టును వైసీపీ ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వైసీపీ చేసిన ఫిర్యాదులను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది. అలాగే అక్టోబర్ 25వ తేదీన ఈ 19 పురపాలక సంఘాలు, నగర పంచాయితీల నుంచి బరిలో దిగిన అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఏడు జిల్లాల కలెక్టర్లతోపాటు ఎస్పీలతో ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా అత్యవసర సమావేశమయ్యారు.

# ఏపీలో మొదలైన పరిషత్ పోరు ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్లు

: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం మరింత వేడెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో పరిషత్ పోరుకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీలతో పాటు మండల, జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానాలకు ఇవాళ్టి నుంచి నామినేషన్ల పర్వం మొదలుకానుంది. ఉదయం 11 గంటల నుంచి అధికారులు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను చేపట్టనున్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఇందుకోసం ప్రత్యేకంగా అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజాపరిషత్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 663 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, అందులో 659 స్థానాలకు మాత్రమే ఇప్పుడు ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన నాలుగు స్థానాలకు అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదు. అలాగే మొత్తం 659 మండల ప్రజాపరిషత్‌ల పరిధిలో 9,858 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో 29 స్థానాలు మినహాయించి, మిగిలిన 9,829 ఎంపీటీసీ స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ మేరకు నేటి నుంచి అభ్యర్థులు తమ నామపత్రాలను దాఖలు చేయనున్నారు. అప్రమత్తమైన యంత్రాంగం : రాష్ట్రవ్యాప్తంగా పరిషత్ పోరులో ఓటర్ల సంఖ్య భారీగా ఉంది.

సుమారు 2 కోట్ల 81 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థుల సంఖ్య, వారి వెంట వచ్చే మద్దతుదారుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తమయ్యారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఈసీ ఆదేశాల మేరకు పకడ్బందీగా నామినేషన్ల స్వీకరణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. నేడే మున్సిపల్ బరిపై స్పష్టత : మరోవైపు పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికల ఘట్టం కీలక దశకు చేరుకుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి మధ్యాహ్నం 3 గంటలతో ముగియనుంది. దీంతో ప్రధాన పార్టీల నాయకులు బుజ్జగింపుల పర్వాన్ని వేగవంతం చేశారు. రెబల్స్ చేత నామినేషన్లు వెనక్కి తీసుకునేలా ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సాయంత్రానికి ఎంతమంది అభ్యర్థులు బరిలో ఉన్నారనేది స్పష్టంగా తెలిపోనుంది. ఏయే వార్డుల్లో ఏకగ్రీవాలు జరిగాయనే కచ్చితమైన లెక్క కూడా ఇవాళ సాయంత్రం నాటికి అధికారికంగా వెల్లడి కానుంది.

# కుప్పంలో వైభవంగా శ్రీ మహాలక్ష్మీ దీపోత్సవం – 16 వేల దీపకాంతులతో ఆధ్యాత్మిక శోభ

**కుప్పం:**కుప్పంలో శ్రీ మహాలక్ష్మీ దీపోత్సవం అత్యంత కన్నులపండువగా సాగింది. సకల సంపదలకు అధిష్ఠాత్రి అయిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి అనుగ్రహం కోసం టీటీడీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఉత్సవానికి మహిళా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 16 వేల మంది మహిళలు ఒకేచోట చేరి దీపాలు వెలిగించారు. సామూహికంగా అమ్మవారికి దీపారాధన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈ వేడుకకు హాజరయ్యారు. ఆమె ఎలాంటి హంగులు లేకుండా సామాన్య భక్తురాలిగా ప్రాంగణంలో కూర్చున్నారు. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పూజా ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. వేదమంత్రాల ఘోష, అన్నమాచార్య సంకీర్తనలతో ఆ ప్రాంతం మార్మోగింది. అంతకుముందు ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు శ్రీ మహాలక్ష్మీ దీపపూజ

ప్రాశస్త్యాన్ని భక్తులకు సవివరంగా తెలియజేశారు. తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు ప్రారంభించారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారికి విష్వక్సేన పూజ నిర్వహించారు. శ్రీ చతుర్భుజ మహాలక్ష్మీ అమ్మవారికి వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం పుణ్యాహవచనం, శ్రీనివాసార్చన జరిపించారు. సామూహిక దీపారాధనతో దేదీప్యమానం : వేద పండితులు భక్తిశ్రద్ధలతో విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని పారాయణం చేశారు. అనంతరం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు సమర్పించారు. అర్చకులు భక్తులందరితో మూడుసార్లు దీపమంత్రాన్ని పలికించారు. వేలాది మంది భక్తులు సామూహికంగా లక్ష్మీ నీరాజనం సమర్పించారు. భక్తులందరూ ఒకేసారి దీపాలు వెలిగించడంతో ఆ ప్రాంతమంతా దేదీప్యమానంగా వెలిగిపోయింది. 16 వేల దీపకాంతులు చూడముచ్చటగా కనిపించాయి. సంతృప్తి వ్యక్తం చేశారు."దీపం అనేది అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని వెలిగించే పవిత్ర ప్రతీక. సకల సంపదలు ప్రసాదించే అమ్మవారి దీపోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొనడం చాలా సంతోషకరం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేశాం."

## విజయవాడలో రూ.5.84 కోట్ల విలువైన బంగారం, విదేశీ కరెన్సీ సీజ్!

**విజయవాడ, అక్టోబర్ 21:**

హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ బంగారు స్మగ్లింగ్ ముఠాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ( అధికారులు పట్టుకున్నారు. స్మగ్లింగ్ ముఠా బంగ్లాదేశ్ నుంచి కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు బంగారం తరలిస్తుండగా అధికారులు భగ్నం చేశారు. ఈ ఆపరేషన్‌లో సుమారు 3.1 కేజీల బంగారం, భారీ మొత్తంలో విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకుని, ఐదుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌ను డీఆర్ఎఐ హైదరాబాద్ జోనల్, విజయవాడ రీజనల్ అధికారులు సంయుక్తంగా చేపట్టారు. హైదరాబాద్ వైపు వెళ్తున్న ఓ స్కార్పియో వాహనాన్ని విజయవాడ శివారులో అధికారులు తనిఖీ చేశారు. వాహనంలో ప్రత్యేకంగా తయారుచేసిన రహస్య బాక్స్‌లో విదేశీ కరెన్సీని గుర్తించారు. ఈ కరెన్సీ అక్రమ బంగార విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మేనని నిందితులు విచారణలో అంగీకరించారు.

## విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం

**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల తొలి రోజే ఉద్రిక్తతలు

**కడప జిల్లా:**రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఆఫీ సుల్లో నామినేషన్లు స్వీకరిస్తున్నారు. అయితే నామినేషన్లు ప్రారంభమైన తొలి రోజే ఉద్రిక్త తలు చోటు చేసుకున్నాయి. పలు జిల్లాల్లో నామి నేషన్ కేంద్రాల వద్ద గొడవలు, తోపులాటలు జరిగాయి. కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల వేళ పలుచోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎంపీ అవినాష్ రెడ్డి, రవీంద్రనా థ్ రెడ్డి సహా వైఎస్సార్సీపీ శ్రేణులు గుంపుగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నా రు. అదే సమయంలో పోలీసు భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రానికి తీసుకెళుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు వారిపై రాళ్లు విసిరారు. వైఎస్సార్సీపీ శ్రేణులు వారిపై తిరిగి రాళ్లు విసరటంతో కొద్దిసేపు గందర గోళం నెలకొంది. పోరుమామిళ్లలో వైఎస్సార్సీపీ

నాయకుడు కల్లూరి రమణారెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గృహ నిర్బంధం చేశారు. ఖాజీపేటలో నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీ నాయకులను పోలీసులు స్టేషన్?కు తరలించారు. ఇంకా నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ నాయకులు వస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకొని నామినేషన్ పత్రా లను చించివేశారు. వేంప ల్లిలో వైఎస్సార్సీపీ నాయ కుడు సతీష్ రెడ్డి సహా చక్రాయపేట, అట్లూరు, బి. కోడూరు, బద్వేలు, ప్రొద్దుటూరు తదితర మండలాల్లో పలు వురు వైఎస్సార్సీపీ నేతలను హౌస్ వైఎస్సార్సీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. వేంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్?లో వైఎస్సార్సీప కార్యకర్తలు, నాయకుల కోసం తయారు చేస్తున్న భోజనాలను టీడీపీ శ్రేణులు ధ్వంసం చేశారు. వేంపల్లె వైఎస్సార్సీపీ మాజీ జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తన ఇంటి నుంచి పార్టీ కార్యాలయానికి వెళ్లడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బ్రహ్మంగారిమఠంలో నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీప నాయకులు వస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకొని నామినేషన్ పత్రాలను చించివేశారు. పులివెందులలోని రుషి స్కూల్ వెనక శ్రీరాములు అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని, లక్ష్మీ థియేటర్ సమీపంలో ఉన్న ఆయిల్ మిల్లును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. అర్ధరాత్రి పులివెందులలో గుర్తు తెలియని వ్యక్తులు లారీకి నిప్పు పెట్టారు. అన్నమయ్య జిల్లా పుంగనూరులో నామినేషన్ల ప్రక్రియలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. పుంగనూరు మండల పరిధిలోని 16 ఎంపీటీసీ, ఒక జడ్పీటీసీ స్థానానికి మున్సిపల్? హైస్కూల్? కేంద్రంగా నామినేషన్ల దాఖలు ప్రక్రియ జరుగుతోంది. నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరినొకరు రాళ్లు, కర్రలతో దాడులకు పాల్పడ్డారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారు.

## సీఎంఆర్ఎల్ కేసు: పినరయి విజయన్ కుటుంబానికి సుప్రీంకోర్టులో ఊరట

**కేరళ :** సీ ఎంఆర్ఎల్–ఎక్సాలాజిక్ అవినీతి కేసులో కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్ష నేత పినరయి విజయన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. విజయన్, ఆయన కుమార్తె వీణ, అల్లుడు పీఏ మహమ్మద్ రియాస్‌లపై కేరళ విజిలెన్స్ విభాగం చేస్తున్న దర్యాప్తుపై వారం రోజుల పాటు స్టే విధిస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈరోజు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.దసరా సెలవుల సందర్భంగా ప్రత్యేకంగా సమావేశమైన జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఎఫ్ఐఆర్‌ను సవాలు చేసేందుకు పిటిషనర్లకు అవకాశం నిరాకరిస్తూ కేరళ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు పక్కనపెట్టింది. ఈ కేసులో వారం రోజుల్లోగా హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించి అప్పీల్ చేసుకునేందుకు వారికి అనుమతి ఇచ్చింది.కొచిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) నుంచి వీణకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ సంస్థకు ఎలాంటి సేవలు అందించకుండానే రూ. 2.78 కోట్లకు పైగా అక్రమంగా చెల్లింపులు జరిగాయనే ఆరోపణలపై ఈ కేసు నమోదైంది. ఈడీ ఇచ్చిన సమాచారం ఆధారంగా కేరళ విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ బ్యూరో (వీఏసీబీ) ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

## ఆర్ఎస్ఎస్ పురుషులకే పరిమితమైన సంస్థ మహిళల్ని తమ ఆస్తిగా చూస్తుంది

**న్యూ ఢిల్లీ :**రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులకే పరిమితమైన సంస్థ అని, మహిళలను కేవలం పురుషుల ఆస్తిగానే చూసే భావజాలాన్ని కలిగి ఉందని ఆరోపించారు. తాను మాత్రం శివశక్తిని విశ్వసిస్తానని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌తో రాజకీయ పోరాటం కొనసాగించడం సంతోషంగా ఉందని, ఆ సంస్థకు చెందిన పలువురు మహిళలు కూడా తన రాజకీయ పోరాటానికి మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు రాహుల్. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాహుల్ గాంధీ ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. భారతదేశ రాజ్యాంగాన్ని, మహిళా హక్కుల్ని రక్షించడానికి ఆర్ఎస్ఎస్‌తో పోరాడటమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గత కొంత కాలంగా రాహుల్ గాంధీ– ఆర్ఎస్ఎస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్న క్రమంలోనే తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.'ఆర్ఎస్ఎస్ అనేది కేవలం మగవారితో కూడిన, రాజ్యాంగ వ్యతిరేక కల్ట్. మహిళల్ని పురుషుల ఆస్తిగా భావించే ఈ భావజాలాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను. నేను శివ–శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విశేషం ఏంటంటే, ఆర్ఎస్ఎస్ సొంత మహిళల్లో చాలా మంది ఇప్పుడు నావైపు ఉన్నారు'– రాహుల్ గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేతఅక్టోబర్ 10న కూడా రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్, బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై (ూ×=) కొనసాగుతున్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తులు మహిళా నిరసనకారులు, యువతపై హింసకు పాల్పడ్డారని ఆరోపించారు. ఢిల్లీ పోలీస్ వ్యవస్థను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా నియంత్రణలోని ఢిల్లీ పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని, ఆర్ఎస్ఎస్– బీజేపీకి చెందిన వ్యక్తులు మహిళలు, యువతపై హింసకు పాల్పడేందుకు ప్రోత్సాహం ఇస్తున్నారని సోషల్ మీడియాలో ఆరోపించారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లను ఈ కథలో విలన్లుగా పేర్కొంటూ, వారిపై రాజకీయ ఒత్తిడి పెరుగుతోందని రాహుల్ వ్యాఖ్యానించారు. అధికారుల్ని ఉద్దేశించి 'మమ్మల్ని అందరినీ అరెస్ట్ చేయండి.' అంటూ సవాల్ విసిరారు. రాజ్యాంగాన్ని రక్షించడానికి తమ పోరాటం కొనసాగుతోందని, నిరసనల నుంచి వెనక్కి తగ్గబోమని అన్నారు.విజయదశమి ప్రసంగంలో భగవత్ కీలక వ్యాఖ్యలుమరోవైపు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ముగింపు సంవత్సరంలో భాగంగా నాగ్‌పూర్‌లోని రేషింబాగ్ మైదానంలో విజయదశమి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వాలను మార్చేందుకు జరిగే ఆందోళనలు మాత్రమే దేశంలోని ప్రాథమిక సమస్యలకు ఎప్పటికీ పరిష్కారం చూపలేవని అన్నారు. నిరసనలు రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే సాధనాలుగా మారితే సమాజంలో శాంతిని చేకూర్చడానికి బదులుగా అనవసరమైన విభజనలకు, చీలికలకు దారితీస్తాయని భగవత్ హెచ్చరించారు. పాలన మార్పు కోసం కొన్ని దుష్ట శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని పేర్కొన్నారు. అధికారంపై ఆశతో కొందరు ఈ దుష్ట శక్తులతో చేరి, అల్లర్లు సృష్టిస్తున్నారని విమర్శించారు. అయితే భారత్–ఆ దుష్ట శక్తులను సమర్థంగా ఎదుర్కొంటుందనే విశ్వాసం తనకు ఉందన్నారు. నిరసనల ద్వారా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలంటే వాటి వెనుక ఉన్న అసలు కారణాల్ని గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో సామరస్యం, జాతీయ సమైక్యతే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉద్ధవ్‌పై ఎన్డీయే ఎదురుదాడి.. 'అధికార మార్పిడి' వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం

**ముంబై:**శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే చేసిన 'అధికార మార్పిడి', 'కాషాయ గుర్తింపు' వ్యాఖ్యలపై ఎన్డీయే కూటమి నేతలు తీవ్రంగా స్పందించారు. ఆయన మాటలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని, తిరస్కరించడం ఖాయమని స్పష్టం చేశారు. ముంబైలోని చరిత్రాత్మక ఛత్రపతి శివాజీ మహారాజ్ పార్క్‌లో దసరా సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఉద్ధవ్ థాకరే ఈ వ్యాఖ్యలు చేశారు.దసరా ర్యాలీలో ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ.. తాము అధికార మార్పిడి కోసమే ఇక్కడకు వచ్చామని ప్రకటించారు. ప్రజా ప్రయోజనాలను విస్మరించిన ఏ ప్రభుత్వాన్నైనా మార్చాల్సిందేనని అన్నారు. "కాషాయం మా గుర్తింపు. దానిని ఎవరూ మా నుంచి దొంగిలించలేరు. ఈ పవిత్ర కాషాయ పతాకాన్ని మహారాష్ట్ర అసెంబ్లీపైనే కాకుండా, ఢిల్లీ పీఠంపై కూడా ఎగరేయాలి" అని ఉద్ఘాటించారు.ఉద్ధవ్ థాకరే వ్యాఖ్యలపై ఎన్డీయే నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడికి దిగారు. బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ "ఉద్ధవ్ ప్రసంగంలో 'ఆపరేషన్ టైగర్ 3' భయం స్పష్టంగా కనిపించింది. హిందుత్వాన్ని వదిలిపెట్టాననే పశ్చాత్తాపం ఆయన మాటల్లో కొట్టొచ్చినట్లు కనపడింది. అందుకే పదేపదే కాషాయం అనే పదాన్ని, ఛత్రపతి శివాజీ మహారాజ్ పేరును ఉచ్ఛరించారు" అని అన్నారు. సనాతన ధర్మాన్ని కించపరుస్తూ, కాషాయానికి ఉగ్రవాదాన్ని ముడిపెట్టే రాహుల్ గాంధీతో చేతులు కలపడం, అఫ్జల్ గురును కీర్తించే ఉమర్ ఖలీద్ వంటి వారికి మద్దతివ్వడం ఉద్ధవ్ థాకరే ద్వంద్వ వైఖరికి నిదర్శనమని రామ్ కదమ్ విమర్శించారు.శివసేన అధికార ప్రతినిధి షైనా ఎన్సీ స్పందిస్తూ, "ఉద్ధవ్ 'స్కార్ఫ్ ధరించే' హిందుత్వం వద్దంటున్నారు. కానీ 2019లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నప్పుడు 'టోపీ ధరించే' హిందుత్వాన్ని స్వీకరించారు కదా?" అని ప్రశ్నించారు. "బాలాసాహెబ్ థాకరే గర్వంగా హిందువులమని చెప్పమన్నారు. కానీ ఉద్ధవ్ మాత్రం గర్వంగా అధికార మార్పిడి కోసం పనిచేయాలని చెబుతున్నారు. ఒకరిది నిజమైన హిందుత్వం అయితే, మరొకరిది నకిలీ సెక్యులరిజం" అని ఆమె తెలిపారు..

## 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం

**న్యూ ఢిల్లీ :** : 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. ఢిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించ్ డం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరు గుతుంది."మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతు ందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, ఢిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.

## సీజేపీ నేతల పిటిషన్.. ఫ్రాన్స్ అల్లర్లను ప్రస్తావించిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ:**జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై నేడు విచారణ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు పోలీసు అనుమతుల వెనకున్న ఉద్దేశం నిరసనకారులను అడ్డుకోవడం మాత్రమే కాదని జస్టిస్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. నిరసనల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకూడదన్న లక్ష్యం కూడా ఉందని పేర్కొంది. అక్టోబర్ 13న జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ప్రయత్నించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సందర్భంగా సోమవారం వరకూ తమకు విధించిన జ్యుడీషియల్ కస్టడీని బుధవారం వరకూ మళ్లీ పొడిగించడాన్ని దాస్, రాంకా కోర్టులో సవాలు చేశారు.పిటిషన్లపై విచారణ సమయంలో న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జంతర్‌మంతర్ నిరసనలకు వేదిక కాదని ప్రభుత్వం ప్రకటించాక అక్కడకు దాస్, రాంకా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని కోర్టు ప్రశ్నించింది. 'బారికేడ్ల ఏర్పాటు వెనుక ఒక లక్ష్యం ఉంది. మీరు వాటిని లెక్కచేయక ముందుకు వెళితే మిగతా వారూ అలాగే చేసే అవకాశం ఉంది. అలాంటి వారిని మీరు అదుపు చేయలేకపోవచ్చు' అని పేర్కొంది.'ఇలాంటి పరిస్థితులను మనం విదేశాల్లో చూస్తున్నాము. మొదట విద్యార్థుల సారథ్యంలో మొదలైన నిరసనలు చివరకు తీవ్ర రూపం దాల్చాయి. భవనాలకు నిప్పు పెట్టడాలు, షాపుల్లో లూటీలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగకుండా ఉండేందుకే పోలీసు అనుమతులు ఉన్నాయి. వేరెవరైనా ఈ నిరసనల్లో చేరి మీ పేరు చెడగొట్టకుండా ఉండేందుకు పోలీసుల అనుమ తులు ఉపయోగపడ తాయి' అని కోర్టు పేర్కొంది. ఇక డీనో టిపై చేసిన ప్రాంతంలో నిరసన చేపట్టిన వారిపై ఏ స్థాయిలో చర్యలు తీసుకోవాలనే అంశాన్ని తదుపరి పరిశీలిస్తామని కూడా కోర్టు తెలిపింది. ఈ సందర్భంగా దాస్, రాంకాల వయస్సులను అడిగి తెలుసుకున్న న్యాయస్థానం ఏయే వయసుల వారిని జెన్ జీ, మిలీనియల్స్‌గా పిలుస్తారని సరదాగా ప్రశ్నించింది.

## మీరు జెన్ జీ కాదు: సీజేపీ నేతలతో ఢిల్లీ హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:**కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా తమ జ్యుడీషియల్ కస్ట డీ పొడిగింపును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం వెనక్కి తీసుకున్నారు. ప్రత్యామ్నాయ న్యాయపరమైన మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాస నం ప్రశ్నించడంతో వారు ఈ నిర్ణయం తీసుకు న్నారు.జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన కేసులో అరెస్టయిన సౌరవ్ దాస్ (27), అశుతోష్ రంకా (32) జ్యుడీషియల్ కస్టడీని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అక్టోబర్ 19న మరో రెండు రోజులు పొడిగిం చారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ వారు హైకోర్టును ఆశ్రయిం చారు.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యా య రు. పిటిషనర్ల వయసు గురించి న్యాయవాది చెప్పగా, 'అయితే మీరు జెన్ జీ కాదు' అని అన్నారు. రివిజన్ పిటిషన్ వేసే అవకాశం ఉన్న ప్పుడు, ఆర్టికల్ 226 కింద నేరుగా హైకోర్టుకు రావడంపై ఆయన ప్రశ్నించారు. "ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకుని, మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ఫలితం కోసం వేచి చూడటం మంచిది" అని ధర్మాసనం సూచించింది. హైకోర్టు సూచనను పరిగణనలోకి తీసుకున్న పిటిషనర్లు తమ పిటిషన్‌ను ఉపసంహరిం చుకున్నారు. దీంతో వారి పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ దోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

**న్యూఢిల్లీ:**భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది."దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్‌ను ప్రస్తావిస్తూ "దోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్–ఏ–తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001–2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్–పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు.

## భారత్‌తో కీలక అంశాల్లో అసాధారణ ఏకాభిప్రాయం

**న్యూఢిల్లీ:**భారత్, అమెరికా మధ్య కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నప్పటికీ.. రెండు దేశాల జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన కీలక విషయాల్లో అసాధారణ ఏకాభిప్రాయం ఉందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచ రాజకీయాలు, వాణిజ్యం, సాంకేతిక పరిజ్ఞానం, భద్రత వంటి అంశాల్లో ఇరు దేశాల భాగస్వామ్యం 21వ శతాబ్దపు ప్రపంచ గతిని ప్రభావితం చేయగలదని పేర్కొన్నారు. ముంబైలో మంగళవారం నిర్వహించిన 'ఫ్రీడమ్ 250' కార్యక్రమంలో పాల్గొన్న రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు.

భారత్ వంటి భారీ దేశంతో అమెరికాకు ఉన్న సంబంధాలు ఎంతో కీలకమని, కొన్ని అంశాల్లో విభేదాలు ఉన్నంత మాత్రాన మొత్తం భాగస్వామ్యాన్ని తక్కువగా అంచనా వేయకూడదని రూబియో అభిప్రాయపడ్డారు. భారత్ శక్తిమంతమైన, ప్రభావవంతమైన, అభివృద్ధి చెందిన దేశమని రూబియో ప్రశంసించారు. అమెరికాకు భారత్ బలమైన భౌగోళిక రాజకీయ భాగస్వామి అని పేర్కొన్నారు. వ్యక్తిగత గౌరవం, ప్రజాస్వామ్య సూత్రాలు, చట్టబద్ధ పాలన వంటి అంశాల్లో రెండు దేశాలకు ఉమ్మడి విలువలు ఉన్నాయని చెప్పారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు దగ్గరగా ఉన్నాయని రూబియో తెలిపారు. పరిష్కరించాల్సిన కొన్ని అంశాలు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు .ఏ రెండు దేశాలూ ప్రతి అంశంలోనూ ఒకే అభిప్రాయంతో ఉండలేవని రూబియో అంగీకరించారు . అయితే, జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేసే ప్రధాన అంశాల్లో భారత్, అమెరికా మధ్య ఉన్న సారూప్యతే తమ సంబంధాలకు బలమని స్పష్టం చేశారు. కాగా, ప్రపంచ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, రక్షణ, సాంకేతిక రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవడం కీలకమని ఇరు దేశాలు భావిస్తున్నాయి. రాబోయే రోజుల్లో వాణిజ్య ఒప్పందం, వ్యూహాత్మక భాగస్వామ్యంపై జరిగే చర్చలు భారత్–అమెరికా సంబంధాల భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# మీకు తగిన గణపతి స్వరూపం ఏంటో తెలుసా? ఏ నక్షత్రం వారు ఏ గణపతిని ఆరాధించాలి?




సమ్మరీ:గణపతిని ఆరాధించేటప్పుడు నక్షత్రానికి అనుగుణంగా ఆయా స్వరూపాలను పూజిస్తే శుభ ఫలితాలు శీఘ్రంగా లభిస్తాయని శాస్త్రం చెబుతోంది. ఏ నక్షత్రం వారు ఏ గణపతి స్వరూపాన్ని ఆరాధించాలో ఇప్పుడు తెలుసు కుందాం.హిందూ సంప్రదాయంలో గణపతిని ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరునిగా, జ్ఞానానికి, బుద్ధికి అధిపతిగా భావిస్తారు. ఏదైనా పనైనా, పూజైనా మొదలుపెట్టే ముందు మొదటి పూజ గణపతికే చేస్తారు కాబట్టి ఆయనను ప్రథమపూజ్యుడు అని పిలుస్తారు. అసలు గణనాథుని పూజించని వారంటూ ఉండరు. అయితే గణపతిని ఆరాధించేటప్పుడు కొన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని ఆరాధించడ ం వలన శుభ ఫలితాలు శీఘ్రంగా లభిస్తాయని తెలుస్తోంది. ఈ విషయం గురించి మరింత విపులంగా తెలుసుకుందాం.

గణపతి ఆరాధనలో ముఖ్యమైన విషయం వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం మనకు మొత్తం 27 నక్షత్రాలు, 12 రాశులు ఉన్నాయి. ప్రారంభించిన పనుల్లో విఘ్నాలు తొలగడం కోసం, శుభ ఫలితాలు వేగంగా పొందడం కోసం గణనాథుని పూజించాలని శాస్త్రం చెబుతోంది. అయితే గణేశా పురాణం ప్రకారం 32 గణేశా స్వరూపాలు ఉన్నాయని తెలుస్తోంది. ఏ నక్షత్రంలో జన్మించిన వారు ఏ గణపతి ం మంచిదో ఇప్పుడు చూద్దాం.

నక్షత్రం ఆధారిత గణపతి ఆరాధన -- ఒక తాత్విక విశ్లేషణ!

హిందూ సంస్కృతిలో, నక్షత్రాలు కేవలం ఖగోళ వస్తువులు మాత్రమే కాదు, అవి మానవ జీవితంపై ప్రభావం చూపే శక్తి కేంద్రాలుగా పరిగణించబడతాయి. ప్రతి నక్షత్రం ఒక ప్రత్యేకమైన శక్తిని, స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఈ శక్తులను సమతుల్యం చేసుకోవడానికి, ప్రతి నక్షత్రానికి ఒక దైవ స్వరూపాన్ని అనుసంధానం చేశారు. గణపతి వివిధ రూపాలను ధరించడానికి కారణం ఇదే. ఆయనలోని ప్రతి రూపం ఒక ప్రత్యేకమైన శక్తిని కలిగి ఉంటుంది, అది ఆయా నక్షత్రాల ప్రభావాన్ని నియంత్రించడానికి తోడ్పడుతుంది. ఈ సందర్భంగా ఏ నక్షత్రం వారు ఏ గణపతి స్వరూపాన్ని ఆరాధించడం మంచిదో చూద్దాం.

అశ్విని – ద్విముఖ గణపతి:
నక్షత్రాలలో మొదటిదైన అశ్విని నక్షత్ర జాతకులు వేగంగా, కొత్త ఆలోచనలతో ముందుకు వెళ్లే స్వభావాన్ని కలిగి ఉంటారు. ద్విముఖ గణపతి రెండు దిశల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించగలడు. అందుకే అశ్విని నక్షత్రం వారు ద్విముఖ గణపతి ఆరాధన వల్ల వేగంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఉన్న అడ్డంకులు తొలగుతాయి.

భరణి – సిద్ధ గణపతి:
భరణి నక్షత్ర జాతకులు కష్టపడి పని చేసే స్వభావాన్ని కలిగి ఉంటారు. వీరు సిద్ధ గణపతి ఆరాధన వల్ల, చేసే పనుల్లో విజయం, కార్యసిద్ధిని వేగంగా పొందుతారు.

కృత్తిక – ఉచ్ఛిష్ఠ గణపతి:
కృత్తిక నక్షత్ర జాతకులు చాలా శక్తివంతమైన, అగ్ని తత్వాన్ని కలిగి ఉంటారు. వీరు ఉచ్ఛిష్ఠ గవల్ల సంపదలు, అభీష్టసిద్ధిని పొందుతారు.

రోహిణి – విఘ్న గణపతి:
రోహిణి నక్షత్ర జాతకులు సృజనాత్మకతకు ప్రతీకగా ఉంటారు. కొత్త విషయాలు తెలుసుకోవడం పట్ల ఆసక్తి కలిగి ఉంటారు. వీరు విఘ్న గణపతిని ఆరాధించడం వలన సృజనాత్మక పనుల్లో ఎదురయ్యే అడ్డంకులు తొలగిపోతాయి.

మృగశిర – క్షిప్ర గణపతి:
మృగశిర నక్షత్ర జాతకులు చురుకుదనం కలిగి ఉంటారు. క్షిప్ర గణపతి ఆరాధన వల్ల వారి చురుకుదనాన్ని ఆటంకంగా లేకుండా పనులు వేగంగా, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తవుతాయి.

ఆరుద్ర – హేరంబ గణపతి:
ఆరుద్ర నక్షత్ర జాతకులు తీవ్రమైన, లోతైన ఆలోచనలు కలిగిఉంటారు. వీరు హేరంబ గణపతిని ఆరాధించడం వల్ల ధైర్యం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి.

పునర్వసు – లక్ష్మి గణపతి:
పునర్వసు నక్షత్ర జాతకులు దేనినైనా పునరుద్ధరించే శక్తి కలిగి ఉంటారు. వీరు లక్ష్మి గణపతిని ఆరాధించడం వల్ల సంపద, అదృష్టం, శ్రేయస్సు పొందుతారు.

పుష్యమి – మహా గణపతి:
పుష్యమి నక్షత్ర జాతకులు పోషణ భారాన్ని స్వీకరించే వారు, అభివృద్ధి మార్గంలో పయనించే వారై ఉంటారు. వీరు మహా గణపతిని ఆరాధించడం వలన వీరి అన్ని కోరికలు రి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.

ఆశ్లేష – విజయ గణపతి:
ఆశ్లేష నక్షత్ర జాతకులు జ్ఞానవంతులై, అంతర్దృష్టిని కలిగిఉంటారు. వీరు విజయ గణపతిని ఆరాధించడం వలన చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధిస్తారు.

మఖ – నృత్య గణపతి:
మఖ నక్షత్ర జాతకులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారు. ఈ జాతకులు నృత్య గణపతిని ఆరాధించడం వలన వీరి జీవితం ఆనందంగా, ఉత్సాహంగా సాగిపోతుంది.

పుబ్బ – ఊర్ధ్వ గణపతి:
పుబ్బ నక్షత్ర జాతకులు సంతోషవంతులై ఉంటారు. వీరు ఊర్ధ్వ గణపతిని ఆరాధించడం వలన వీరి జీవితం ఉన్నత స్థాయికి చేరుతుంది.

ఉత్తర – ఏకాక్షర గణపతి:
ఉత్తర నక్షత్ర జాతకులు స్థిరత్వం కలిగి ఉండి, ఎల్లప్పుడు విజయకాంక్ష కలిగి ఉంటారు. వీరు ఏకాక్షర గణపతిని ఆరాధించడం వలన ఏకాగ్రత, జ్ఞానం పెరుగుతాయి.

హస్త – వరద గణపతి:
హస్త నక్షత్ర జాతకులు క్రియాశక్తి, ప్రతిభకు ప్రతీకగా ఉంటారు. వీరు వరద గణపతిని ఆరాధించడం వలన వీరి కోరికలు తీరి, గణనాథుని ఆశీస్సులు లభిస్తాయి.

చిత్త – త్ర్యక్షర గణపతి:
చిత్త నక్షత్ర జాతకులు సృజనాత్మకత, కళాత్మకత కలిగి ఉంటారు. వీరు త్ర్యక్షర గణపతిని ఆరాధించడం వలన వీరి కళా నైపుణ్యాలు . సత్కారాలు అందుకుంటారు.

స్వాతి – క్షిప్రసాద గణపతి:
స్వాతి నక్షత్ర జాతకులు స్వతంత్ర స్వభావంతో పాటు, కొంత కోప స్వంభావాన్ని కూడా కలిగి ఉంటారు. వీరు క్షిప్రసాద గణపతిని ఆరాధించడం వలన పనులు వేగంగా పూర్తి అవుతాయి. కోరికలు త్వరగా నెరవేరుతాయి.

విశాఖ – హరిద్ర గణపతి:
విశాఖ నక్షత్ర జాతకులు స్వయం శక్తి, లక్ష్య సాధకులుగా ఉంటారు. వీరు హరిద్ర

# కవాసకి నుంచి మరో ప్రీమియం మోటార్‌సైకిల్- ధర ఎంతంటే?

: ప్రీమియం టూ-వీలర్ తయారీ సంస్థ కవాసకి ఇండియా భారత్?లో “2027 కవాసకి ౧1100” మోడల్?ను లాంఛ్ చేసింది. దీని ధరను రూ. 12.79 లక్షల (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న కంపెనీ షోరూమ్‌లలో దీని బుకింగ్స్ ప్రారంభమయ్యాయి.2027 కవాసకి ౧1100 పవర్?ట్రెయిన్: కంపెనీ ఈ మోడల్?లో ఎటువంటి యాంత్రిక మార్పులు చేయలేదు. ఈ ‘సూపర్-నేకెడ్’ మోటార్‌సైకిల్ అన్ని విధాలుగా దాని మునుపటి వెర్షన్‌నే పోలి ఉంటుంది. ఇందులో అదే 1099షిషి, లిక్విడ్-కూల్డ్, ఇన్‌లైన్ 4-సిలిండర్ ఇంజిన్‌ను కొనసాగించారు. ఈ ఇంజిన్ 136ప్తజూ పవర్, 113చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఇదే ఇంజిన్?ను ఇటీవల అప్డేట్ చేసిన అడ్వంచర్ టూరర్ “కవాసకి వెర్సిస్ 1100”లోనూ ఉపయోగించారు. అయితే దీని ట్యూనింగ్?లో స్వల్ప తేడా ఉంది. వెర్సిస్ 1100లో ఈ ఇంజిన్ 135ప్తజూ పవర్, 112చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది.2027 కవాసకి౧1100 హార్డ్?వేర్: ఈ మోటార్‌సైకిల్ హార్డ్‌వేర్ విషయానికి వస్తే, ఇందులో ట్యూబ్యులర్ డైమండ్ ఛాసిస్ ఉంది. ముందు భాగంలో 120ఎఎ ట్రావెల్‌తో 41ఎఎ ఖాణ ఫోర్కులు, వెనుక భాగంలో 136ఎఎ ట్రావెల్‌తో బ్యాక్-లింక్ మోనోషాక్ ఉన్నాయి. ఖాణ ఫోర్కుల్లో కంప్రెషన్, రీబౌండ్ అడ్జస్ట్‌మెంట్లు ఉండగా, మోనోషాక్‌లో ప్రీలోడ్, రీబౌండ్ సర్దుబాటు సౌకర్యాలు ఉన్నాయి.బ్రేకింగ్ కోసం, బైక్ ముందువైపు 310ఎఎ డ్యుయల్ కవాసకి-బ్రాండెడ్ బ్రెంబో డిస్క్?లు, వెనుకవైపు 260ఎఎ సింగిల్ డిస్క్ ఉన్నాయి.౧1100లో 5-అంగుళాల ఖీ డిస్‌ప్లే, బై-డైరెక్షనల్ క్విక్‌షిఫ్టర్, మూడు స్థాయిల కార్నరింగ్ ట్రాక్షన్ కంట్రోల్, డ్యుయల్-ఛానల్ ‍ాదీూ, క్రూయిజ్ కంట్రోల్, స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ వంటి అనేక రైడర్ సహాయక ఫీచర్లు ఉన్నాయి.కెర్బ్ వెయిట్ 220 కేజీలు అయినప్పటికీ, అన్ని రకాల రోడ్లపై చాలావరకు బైక్‌ను సులభంగా నియంత్రించవచ్చని కంపెనీ

చెబుతోంది.మార్కెట్లో దీని ప్రత్యర్థులు: దీని ధర రేంజ్?లో ఈ మోటార్‌సైకిల్ రూ. 13.29 లక్షల ధర కలిగిన “హోండా జదీ1000 హార్నెట్ ్రూ” వంటి మోడళ్లతో తలపడనుంది. మరోవైపు, దీని కంటే చిన్నదైన “కవాసకి౧900” రూ. 9.99 లక్షలకే అందుబాటులో ఉంది.ఇదిలా ఉండగా కంపెనీ ఇటీవలే తన౧- సిరీస్‌లో “కవాసకి ౧300” పేరుతో మరో సరికొత్త మోడల్‌ను ఆవిష్కరించింది. దీన్ని నింజా 300 ఆధారంగా రూపొందించారు. భారత మార్కెట్‌లో ఈ మోటార్‌సైకిల్ కంపెనీ ౧-సిరీస్?లో ఎంట్రీ-లెవల్ మోడల్‌గా నిలవనుంది. దీని మొత్తం డిజైన్‌ను ౧900 నుంచి తీసుకున్నప్పటికీ, ఇది క్లాసిక్ స్ట్రీట్‌ఫైటర్ లుక్‌లో వస్తోంది. ఈ బైక్‌లో నిటారుగా కూర్చునే రైడింగ్ పొజిషన్,౧900 నుంచి స్ఫూర్తి పొందిన స్టైలింగ్, అప్‌డేట్ చేసిన ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.ఈ మోటార్‌సైకిల్‌లో 17-లీటర్ల ఫ్యూయల్ ట్యాంక్ ఉంది. ఇది కొత్త కవాసకి౧1100 సుదూర ప్రయాణాలు చేయడానికి వీలు కల్పిస్తుంది. దీని

కెర్బ్ వెయిట్ 220 కేజీలు అయినప్పటికీ, అన్ని రకాల రోడ్లపై చాలావరకు బైక్‌ను సులభంగా నియంత్రించవచ్చని కంపెనీ చెబుతోంది.మార్కెట్లో దీని ప్రత్యర్థులు: దీని ధర రేంజ్?లో ఈ మోటార్‌సైకిల్ రూ. 13.29 లక్షల ధర కలిగిన “హోండా జదీ1000 హార్నెట్ ్రూ” వంటి మోడళ్లతో తలపడనుంది. మరోవైపు, దీని కంటే చిన్నదైన “కవాసకి౧900” రూ. 9.99 లక్షలకే అందుబాటులో ఉంది.ఇదిలా ఉండగా కంపెనీ ఇటీవలే తన౧- సిరీస్‌లో “కవాసకి ౧300” పేరుతో మరో సరికొత్త మోడల్‌ను ఆవిష్కరించింది. దీన్ని నింజా 300 ఆధారంగా రూపొందించారు. భారత మార్కెట్‌లో ఈ మోటార్‌సైకిల్ కంపెనీ ౧-సిరీస్?లో ఎంట్రీ-లెవల్ మోడల్‌గా నిలవనుంది. దీని మొత్తం డిజైన్‌ను ౧900 నుంచి తీసుకున్నప్పటికీ, ఇది క్లాసిక్ స్ట్రీట్‌ఫైటర్ లుక్‌లో వస్తోంది. ఈ బైక్‌లో నిటారుగా కూర్చునే రైడింగ్ పొజిషన్,౧900 నుంచి స్ఫూర్తి పొందిన స్టైలింగ్, అప్‌డేట్ చేసిన ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయి.

# మొటిమల నుంచి వృద్ధాప్య ఛాయలను పోగొట్టే వరకు – పసుపు నూనెతో ఎన్నో బెనిఫిట్స్?!

‘పసుపు’ లేని ఇల్లు ఉండదంటే అతిశయోక్తి కాదు. భారతీయ సంస్కృతిలో దీనికి ప్రత్యేక స్థానమే ఉంది. ఇక దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. అయితే, ఆరోగ్యానికే కాదు సౌందర్య పోషణలోనూ పసుపుది అగ్రస్థానమే. అయితే కేవలం పసుపు మాత్రమే కాదు దీని మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలి? అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.చర్మం తాజాగా: కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్‌లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్‌ని ఒక్క చుక్క వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మర్దన చేసుకోవాలని, ఇలా రోజూ రాత్రి పడుకునే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని చెబుతున్నారు నిపుణులు.మొటిమల నుంచి: సీబమ్ ఉత్పత్తి పెరగడం వల్ల చర్మంపై ఎక్కువ నూనె ఉత్పత్తి అయ్యి జిడ్డుగా మారుతుందని, తద్వారా ముఖంపై మొటిమలు, మచ్చలు ఏర్పడతాయంటున్నారు నిపుణులు. అయితే సీబమ్? ఉత్పత్తిని క్రమబద్ధీకరించి.. జిడ్డుదనాన్ని తొలగించడంలో పసుపు నూనె కీలక పాత్ర పోషిస్తుందని, తద్వారా మొటిమల సమస్య తగ్గే అవకాశం ఉందని వివరిస్తున్నారు. ఎందుకంటే పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్‌లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయని.. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయంటున్నారు నిపుణులు.వృద్ధాప్య ఛాయలకు చెక్: ఈ నూనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలపి.. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్నచోట అప్లై చేసి మృదువుగా మసాజ్? చేయాలంటున్నారు. ఈ చిట్కాను రోజూ రాత్రి పడుకునే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.కురులకు కూడా:పసుపు నూనె వల్ల చర్మానికే కాదు, కురులకు కూడా చక్కని ప్రయోజనాలు చేకూరతాయంటున్నారు నిపుణులు. చుండ్రుని నివారించడంతో పాటు జుట్టు రాలడాన్ని అరికట్టడంలోనూ ఇది సహాయపడుతుందని వివరిస్తున్నారు. అలాగే, దీనిలో యాంటీ ఫంగల్ గుణాలు ఉండడం వల్ల ఇవి కుదుళ్లలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడతాయని అంటున్నారు.ఈ జాగ్రత్తలు తప్పనిసరి: ఇన్ని ప్రయోజనాలు ఉన్న పసుపు నూనెను ఉపయోగించే ముందు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు. అవేంటంటే..ఈ నూనెను నేరుగా చర్మం లేదా కురులపై ని, కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలని సూచిస్తున్నారు.

ఈ నూనెను తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని చెబుతున్నారు.ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని, కాబట్టి ఎండలోకి వెళ్లే వారు సన్‌స్క్రీన్ రాసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.చివరగా.. ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం

# ‘ఉదయాన్నే వేడి నీళ్లు’ – అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటున్న వైద్యులు!

ఉదయాన్నే వేడినీళ్లు తాగితే చాలు! ఇక అంతా ఆరోగ్యమే అనే అపోహ చాలా మందిలో ఉంది. నిజానికి వేడి నీళ్లతో ఆరోగ్యం కాన్సెప్ట్ సరైందేనా? ఎన్ని నీళ్లు తాగాలి? ఎప్పుడు తాగాలి అనే విషయాలు చూద్దాం

వేడి నీళ్లు తాగడం చాలా మందికి రోజువారీ నియమంగా మారిపోయింది. ఆ అలవాటు ఆరోగ్యానికి మంచిదే, కానీ, కొందరు అవగాహన లేక తాగుతున్నారు. దీని వల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారుఎక్కువ వేడి ఉన్న నీరు, రోజంతా తాగితే ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్న అపోహ పెరిగింది. కొవిడ్ తర్వాత ఈ అలవాటు ఎక్కువైంది. అందులో నుంచి బయటికి రావాలి. నీరు నోట్లో పోసుకోగానే నాలుక, లేదా పెదవులు కాలినట్లు, లేదా, మండినట్లు అనిపిస్తే అది తాగడానికి అనువైన ఉష్ణోగ్రత కాదని గ్రహించాలి.రోజంతా వేడినీరే తాగాల్సిన పనిలేదు. ఉదయం, రాత్రి భోజనం తర్వాత గోరు వెచ్చటి నీళ్లు తాగితే సరిపోతుంది. వేసవిలో అతిగా వేడినీరు తాగితే శరీరంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా 50 నుంచి 60 డిగ్రీల కంటే ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగకూడదు. గటగటా తాగేయడం కాకకుండా సిప్ చేస్తూ లేదా నెమ్మదిగా గుటకలు వేస్తూ తాగాలి.

నిరంతరం అతి వేడి నీరు తాగడం వల్ల గొంతు నుంచి కడుపులోకి వెళ్లే ఆహార వాహిక కణజాలం దెబ్బతింటుంది. దీంతో దీర్ఘకాలంలో గొంతు సంబంధింత సమస్యలు తలెత్తుతాయి.

కడుపులో అల్సర్లు, గ్యాస్ సమస్యలు ఎక్కువ కావచ్చు. ద్రవాలను వడపోతే క్రమంలో మూత్రపిండాలపై అదనపు భారం పడుతుంది. అధిక వేడితో తాగితే నోటిలో సున్నితమైన పొరలు, నాలుక, చిగుళ్లు కాలే ప్రమాదం ఉంది. కణాలు దెబ్బతిని ఒక్కోసారి క్యాన్సర్?గా మారే అవకాశం ఉంది.

తాగే నీరు మరీ వేడిగా ఉండకూడదు. అలాగే అతిగా కూడా తాగకూడదు. సరైన ఉష్ణోగ్రతలో తీసుకున్నపుడే వేడి నీటి వల్ల పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది.గోరు వెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. తిన్న ఆహారం వేగంగా అరిగేందుకు, మలబద్ధకం సమస్య తగ్గడానికి సహాయ పడుతుంది.

శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా పెరిగి చెమట పడుతుంది. దీంతో వ్యర్థాలు బయటికి వెళ్తాయి. జలుబు, గొంతునొప్పి, వైరల్ ఇన్?ఫెక్షన్లు ఉన్నపుడు వేడి నీరు తాగితే గొంతులో శ్లేష్మం కరిగి ఉపశమనం కలుగుతుంది.

గోరు వెచ్చటి నీరు రక్త నాళాలను విస్తరించేలా చేసి రక్త ప్రసరణను సులభంగా జరిగేలా చేస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల మెటబాలిజం వేగవంతమై కొవ్వు కరుగుతుంది.

## స్మృతి మంధాన రికార్డును బద్దలు కొట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్.

జింబాబ్వేతో మూడో, చివరి టీ20లో భారత్ 92 పరుగుల భారీ విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 41 బంతుల్లో 91 పరుగులతో అజేయంగా నిలిచి భారత్ భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించింది.హర్మన్ప్రత్ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఆమె ధాటికి భారత్ 20 ఓవర్లలో 216/7 పరుగులు చేసింది. అంతకుముందు షఫాలీ వర్మ ( 37 బంతుల్లో 69 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది.భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన జింబాబ్వే 20 ఓవర్లలో 124/7 మాత్రమే చేయగలిగింది. దీంతో భారత్ 92 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది.స్మృతి మంధాన రికార్డు ద్దలు..హర్మన్‌ప్రీత్ కౌర్ 91 పరుగులు చేయడంతో మరో ప్రత్యేక రికార్డు ఆమె ఖాతాలో చేరింది. స్వదేశంలో భారత మహిళల తరఫున టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన బ్యాటర్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది.ఇప్పటివరకు ఈ రికార్డు స్మృతి మంధాన పేరిట ఉంది. 2025లో శ్రీలంకపై మంధాన 48 బంతుల్లో 80 పరుగులు చేసింది. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ 91 పరుగులతో ఆ రికార్డును అధిగమించింది.స్వదేశంలో భారత మహిళల టీ20ల్లో అత్యధిక స్కోర్లు..-- హర్మన్‌ప్రీత్ కౌర్ -- 91 (41 బంతులు, 10 ఫోర్లు, 5 సిక్సర్లు)లి జం జింబాబ్వే, రాయ్‌పూర్, అక్టోబర్ 20, 2026-- స్మృతి మంధాన -- 80 (48 బంతులు, 11 ఫోర్లు, 3 సిక్సర్లు) జం శ్రీలంక, తిరువనంతపురం, డిసెంబర్ 28, 2025-- షఫాలీ వర్మ -- 79 (42 బంతులు, 11 ఫోర్లు, 3 సిక్సర్లు)లి జం శ్రీలంక, తిరువనంతపురం, డిసెంబర్ 26, 2025-- స్మృతి మంధాన -- 79 (49 బంతులు, 9 ఫోర్లు, 4 సిక్సర్లు) జం ఆస్ట్రేలియా, నవీ ముంబై, డిసెంబర్ 11, 2022-- షఫాలీ వర్మ -- 79 (46 బంతులు, 12 ఫోర్లు, 1 సిక్సర్) జం శ్రీలంక, తిరువనంతపురం, డిసెంబర్ 28, 2025షఫాలీతో కలిసి భారత్‌కు అదిరిపోయే ఆరంభంకెప్టెన్ స్మృతి మంధాన ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు దిగకుండా ఇతర బ్యాటర్లకు ఎక్కువ సమయం ఇవ్వాలని నిర్ణయించుకుంది. దీంతో షఫాలీ వర్మతో కలిసి అనుష్క శర్మ (ఓపెనర్‌గా వచ్చింది.అనుష్క 20 బంతుల్లో 28 పరుగులు చేసింది. షఫాలీ వరుసగా రెండో అర్ధసెంచరీ నమోదు చేస్తూ భారత్ స్కోరును వేగంగా పెంచింది. వీరిద్దరూ కలిసి కేవలం 32 బంతుల్లో 54 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

## 60 ఏళ్ల తర్వాత తొలిసారి.. ఆస్ట్రేలియాపై మార్కో జాన్సెన్ అరుదైన రికార్డ్..!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు మార్కో జాన్సెన్ అద్భుత బ్యాటింగ్‌తో ప్రత్యేక రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికా 110/6తో కష్టాల్లో ఉన్న సమయంలో నంబర్ 8 స్థానంలో క్రీజులోకి వచ్చిన జాన్సెన్.. కెప్టెన్ టెంబా బవుమాతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.ఇద్దరూ కలిసి 132 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను తిరిగి గాడిలో పెట్టారు. జాన్సెన్ 100 బంతుల్లో 85 పరుగులు చేశాడు. ఇందులో అతని బ్యాటింగ్ ఎంతో కీలకంగా నిలిచింది. అయితే సెంచరీకి చేరువైన సమయంలో స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.60 ఏళ్ల నాటి రికార్డు బద్దలు..జాన్సన్ 85 పరుగులు చేయడంతో స్వదేశంలో ఆస్ట్రేలియాపై టెస్టుల్లో దక్షిణాఫ్రికా నంబర్ 8 బ్యాటర్‌గా అత్యధిక స్కోరు చేసిన ఆటగాడిగా నిలిచాడు.ఇంతకుముందు ఈ రికార్డు పీటర్ వాన్ డెర్ మెర్వే పేరిట ఉండేది. 1966లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియాపై ఆయన 76 పరుగులు చేశారు. ఇప్పుడు జాన్సెన్ 85 పరుగులతో ఆ దాదాపు ఆరు దశాబ్దాల నాటి రికార్డును అధిగమించాడు.ఆస్ట్రేలియాపై టెస్టుల్లో నంబర్ 8గా అత్యధిక స్కోర్లు..అయితే ఆస్ట్రేలియాపై టెస్టు ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా నంబర్ 8 బ్యాటర్‌గా అత్యధిక స్కోరు చేసే రికార్డును జాన్సెన్ అందుకోలేకపోయాడు.ఈ జాబితాలో బ్రయాన్ మెక్‌మిలన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 1998లో అడిలైడ్ ఓవల్‌లో ఆయన అజేయంగా 87 పరుగులు చేశాడు. జాన్సెన్ 85 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు.బవుమా కూడా అరుదైన రికార్డు...మార్కో జాన్సెన్‌తో పాటు దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా కూడా ఈ మ్యాచ్‌లో ప్రత్యేక రికార్డు సాధించాడు. ఆస్ట్రేలియాపై వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) మ్యాచ్‌లో సెంచరీ చేసిన అత్యంత పెద్ద వయసున్న కెప్టెన్‌గా బవుమా నిలిచాడు.మ్యాచ్ ప్రారంభమైన సమయంలో బవుమా వయసు 36 సంవత్సరాల 154 రోజులు. దీంతో 2023లో నాగ్‌పూర్ టెస్టులో 35 సంవత్సరాల 285 రోజుల వయసులో సెంచరీ చేసిన రోహిత్ శర్మ (=శీష్ట్రఖ వాష్ఘుతీఘె) రికార్డును అతను అధిగమించాడు.

## రూ. 5 కోట్లు నష్టపోయిన టీమిండియా ప్లేయర్..!

సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆసక్తికరమైన వార్త. జట్టు మాజీ పేసర్ టీ. నటరాజన్ మరోసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ లోకి అడుగుపెట్టనున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన ట్రేడ్‌లో భాగంగా నటరాజన్‌ను హైదరాబాద్ ఫ్రాంచైజీ తిరిగి తీసుకుంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ తమ ఆటగాళ్లను ట్రేడ్ చేసుకున్నా యి. ఈ డీల్‌లో భాగంగా ఢిల్లీ బౌలర్ నటరాజన్ వా=ఎలోకి రాగా.. వా=ఎకు చెందిన లెగ్ స్పిన్నర్ అనారీ ఢిల్లీ జట్టులోకి వెళ్లినట్లు సమాచారం.2020 నుంచి 2024 వరకు వా=ఎతో నటరాజన్‌నటరాజన్ గతంలో 2020 నుంచి 2024 వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కొనసాగాడు. ఈ కాలంలో జట్టు బౌలింగ్ విభాగంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా 2024 సీజన్‌లో తన బౌలింగ్‌తో సత్తా చాటాడు. 2024 ఖూూ సీజన్‌లో 19 వికెట్లు తీసుకున్న నటరాజన్‌పై ఫ్రాంచైజీల ఆసక్తి పెరిగింది. ఆ తర్వాత జరిగిన 2025 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ.10.75 కోట్లకు దక్కించుకుంది.రూ.10.75 కోట్ల నుంచి రూ.5 కోట్లకు..ఢిల్లీ క్యాపిటల్స్ కోసం ఆడిన తర్వాత ఇప్పుడు నటరాజన్ మళ్లీ తన పాత జట్టు వా=ఎకు చేరుతున్నాడు. ఈసారి సన్‌రైజర్స్ అతడిని రూ.5 కోట్లకు తిరిగి తీసుకున్నట్లు సమాచారం. అంటే 2025 వేలంలో ఢిల్లీ చెల్లించిన రూ.10.75 కోట్లతో పోలిస్తే, ఇప్పుడు వా=ఎ అతడిని తక్కువ మొత్తానికే జట్టులోకి తీసుకొచ్చింది. దీంతో హైదరాబాద్ ఫ్రాంచైజీ పాత ఆటగాడిపై మరోసారి నమ్మకం ఉంచినట్లు కనిపిస్తోంది.వా=ఎ బౌలింగ్‌కు మరింత బలం?నటరాజన్ తిరిగి రావడం సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ విభాగానికి ఉపయోగపడే అవకాశం ఉంది. గతంలో వా=ఎ తరఫున ఆడిన అనుభవం కూడా అతడికి ఉంది. 2024లో 19 వికెట్లతో చూపించిన ప్రదర్శనను మళ్లీ కొనసాగిస్తే జట్టుకు కీలక బౌలర్‌గా మారే అవకాశం ఉంది.మరోవైపు ఈ ట్రేడ్‌తో వా=ఎకు చెందిన లెగ్ స్పిన్నర్ అనారీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి వెళ్లనున్నాడు. దీంతో రెండు ఫ్రాంచైజీలు తమ అవసరాలకు అనుగుణంగా ఆటగాళ్లను మార్చుకున్నాయి. సన్‌రైజర్స్ అభిమానులకు మాత్రం పాత పరిచయమైన నటరాజన్ మళ్లీ ఆరెంజ్ జెర్సీలో కనిపించనున్నాడనే వార్త ప్రత్యేక ఆకర్షణగా మారింది.

## మీకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు కట్ అయ్యాయా..?

భారత స్టాక్ మార్కెట్‌లో కొన్ని కంపెనీల షేర్లు దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడులను అందిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటి కంపెనీల్లో ఒకటి. కండోమ్‌లు, ఇతర నిరోధక ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ షేరు గత పదేళ్లలో సుమారు 14,057 శాతం రాబడిని అందించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఈ స్టాక్ మరోసారి మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

కుపిడ్ లిమిటెడ్ అంటే ఏమిటి?కుపిడ్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ఒక తయారీ సంస్థ. ఈ కంపెనీ పురుషుల కండోమ్‌లు, మహిళల కండోమ్‌లు, నీటి ఆధారిత లూబ్రికెంట్ జెల్లీ, వైద్య పరీక్షలకు ఉపయోగించే ×ఐణ కిట్లను తయారు చేస్తుంది. కంపెనీకి స్వంత పరిశోధన, అభివృద్ధి కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.పదేళ్లలో 14,057 శాతం రాబడి.. ఎంత పెరిగింది?కుపిడ్ లిమిటెడ్ షేరు పదేళ్ల కాలంలో సుమారు 14,057 శాతం రాబడిని అందించింది. అంటే, షేరు ధరలో వచ్చిన పెరుగుదల దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు గణనీయమైన లాభాలను అందించింది. అయితే, ఈ రాబడి గత పనితీరుకు సంబంధించినది మాత్రమే. భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో లాభాలు వస్తాయని హామీ లేదు.కుపిడ్ లిమిటెడ్ షేరు బీఎస్ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ.368 స్థాయిలో కొత్త గరిష్ఠాన్ని తాకింది.కాలవ్యవధి నివేదించిన షేరు పెరుగుదల, రాబడి

ఒక నెలలో సుమారు 28%, ఆరు నెలల్లో 289% కంటే ఎక్కువ, అదే ఒక సంవత్సరంలో 650% కంటే ఎక్కువ, రెండు సంవత్సరాలలో సుమారు 2,121%, మూడు సంవత్సరాలలో సుమారు 8,605%, ఐదు సంవత్సరాలలో సుమారు 15,301% శాతం పెరుగుదల నమోదైనట్లు కంపెనీ నివేదికలు చెబుతున్నాయి. కండోమ్‌లు, ఇతర వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తులను తయారు చేసే కుపిడ్ లిమిటెడ్ షేరు గత పదేళ్లలో అందించిన భారీ రాబడితో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులోనూ వస్తాయని చెప్పలేం. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలను పరిశీలించి, అవసరమైతే ఆర్థిక సలహాదారుని సంప్రదించాలి.బోనస్ షేర్లను ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు?

ఈ కంపెనీ తన వాటాదారులను చాలా సంతోషపెట్టింది. ఈ కంపెనీ మార్చి 2026లో ఒక షేరుకు 4 (1:4) బోనస్ షేర్లను ఇచ్చింది. అంతకుముందు, 2024లో 1:1 నిష్పత్తిలో, 2018లో 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇచ్చారు.

## ఒప్పో ఎఫ్-సిరీస్ 10 ఏళ్ల పండుగ.. మార్కెట్లోకి అదిరిపోయే ఒప్పో ఫీ35 5జీ సిరీస్ మోడళ్లు!

స్మార్ట్‌ఫోన్ రష్యా మార్కెట్‌లో తనదైన స్టైల్, అత్యాధునిక కెమెరా ఫీచర్లతో మంచి ఆదరణ పొందిన ఒప్పో (ూూూ) సంస్థ భారత మార్కెట్‌లో ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. భారత్‌లోకి ఒప్పో ఎఫ్ సిరీస్ అడుగుపెట్టి 10 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని కొత్తగా ూూూ ఫీ35 రావతీఅవం స్మార్ట్‌ఫోన్‌లను అధికారికంగా లాంచ్ చేసింది. ఈ లైనప్‌లో ూూూ ఫీ35 రెండు పవర్‌ఫుల్ మోడళ్లను పరిచయం చేసింది.50వీూ అల్ట్రా-వైడ్ గ్రూప్ సెల్ఫీ కెమెరాముఖ్యంగా నేటి తరం యువత, సోషల్ మీడియా క్రియేటర్లు, ఫొటోగ్రఫీ ప్రేమికులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ ఫోన్లను డిజైన్ చేసింది. ఇందులో 50 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ ఫ్రంట్ కెమెరాను అందించారు. ఇది 100 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూని ఇస్తుంది. దీనివల్ల గ్రూప్ సెల్ఫీలు దిగినప్పుడు ఎవరూ కట్ అవ్వకుండా ఒకే ఫ్రేమ్‌లో పర్ఫెక్ట్‌గా ఫిట్ అవుతారు. ప్రో మోడల్‌లో ముందు, వెనుక కెమెరాలతో 4ఖ వీడియో రికార్డింగ్ సదుపాయం, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వా×ూ) సపోర్ట్ ఉంది.అద్భుతమైన డిస్‌ప్లే, ప్రాసెసర్‌ప్రీమియం మోడల్ అయిన ూూూ ఫీఫ్రెష్ రేట్ కలిగిన ావమీూజుణ డిస్‌ప్లేను అందించారు. దీనివల్ల గేమింగ్, వీడియోగ్రాఫీ, స్క్రోలింగ్ అనుభవం ఎంతో మృదువుగా ఉంటుంది100 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూని ఇస్తుంది. దీనివల్ల గ్రూప్ సెల్ఫీలు దిగినప్పుడు ఎవరూ కట్ అవ్వకుండ100 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూని ఇస్తుంది. దీనివల్ల గ్రూప్ సెల్ఫీలు దిగినప్పుడు ఎవరూ కట్ అవ్వకుండా ఒకే ఫ్రేమ్‌లో పర్ఫెక్ట్‌గా ఫిట్ అవుతారు. ప్రో మోడల్‌లో ముందు, వెనుక కెమెరాలతో 4ఖ వీడియో రికార్డింగ్ సదుపాయం, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వా×ూ) సపోర్ట్ ఉంది.అద్భుతమైన డిస్‌ప్లే, ప్రాసెసర్‌ప్రీమియం మోడల్ అయిన ూూూ ఫీఫ్రెష్ రేట్ కలిగిన ావమీూజుణ డిస్‌ప్లేను అందించారు. దీనివల్ల గేమింగ్, వీడియోగ్రాఫీ, స్క్రోలింగ్ అనుభవం ఎంతో మృదువుగా ఉంటుందొ ఒకే ఫ్రేమ్‌లో పర్ఫెక్ట్‌గా ఫిట్ అవుతారు. ప్రో మోడల్‌లో ముందు, వెనుక కెమెరాలతో 4ఖ వీడియో రికార్డింగ్ సదుపాయం, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (వా×ూ) సపోర్ట్ ఉంది.అద్భుతమైన డిస్‌ప్లే, ప్రాసెసర్‌ప్రీమియం మోడల్ అయిన

## ఈ 4 సంకేతాలు కనిపిస్తే జాగ్రత్త.

. ఎస్‌బీఐ హెచ్చరిక.. అవేంటో తెలుసా..? సోషల్ మీడియా, వాట్సాప్, టెక్స్ట్ మెసేజ్‌లు లేదా ఈమెయిల్‌ల ద్వారా మీకు నెలకు 30% రాబడి ఇస్తామన్న ఆఫర్లు వస్తుంటే జాగ్రత్తగా ఉండండి. ఇలాంటి ఆకర్షణీయమైన వాగ్దానాలు గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీయవచ్చు. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన ఎస్‌బిఐ, మోసపూరిత పెట్టుబడి పథకాల గురించి పెట్టుబడిదారులను హెచ్చరించింది. త్వరితగతిన, అధిక లాభాలు ఇస్తామని ఆశ చూపి సైబర్ నేరగాళ్లు ప్రజల కష్టార్జితాన్ని దోచుకోగలరని ఆ బ్యాంకు పేర్కొంది. అందువల్ల ఏదైనా పెట్టుబడి ఆఫర్‌ను నమ్మే ముందు దాని ప్రామాణికతను ధృవీకరించుకోవడం చాలా ముఖ్యం. దీని గురించి వివరంగా తెలుసుకుందాం.ఎస్‌బీఐ ఎందుకు హెచ్చరిక జారీ చేసింది?

అక్టోబర్ 12న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఙలో ఒక పోస్ట్ ద్వారా ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వాదీ× పెట్టుబడిదారులకు సూచించింది. ఈ సందేశం బ్యాంకు 'జాతీయ సైబర్ భద్రతా మాసోత్సవ ప్రత్యేక ప్రచారం 6.0'లో భాగంగా ఉంది . నెలకు 30% రాబడి వంటి వాగ్దానాలు మోసం కావచ్చని బ్యాంకు స్పష్టం చేసింది. మోసగాళ్లు తక్కువ సమయంలో ధనవంతులు కావాలనే కలలతో ప్రజలను ఆకర్షించి, ఆ తర్వాత పెట్టుబడి పేరుతో డబ్బు బదిలీ చేసేలా వారిని మోసం చేస్తారు. అటువంటి పరిస్థితిలో పెట్టుబడిదారులు తొందరపడకుండా ఆ ఆఫర్ విశ్వసనీయతను తనిఖీ చేసుకోవాలి.. విశ్వసనీయమైన ఆర్థిక మార్గాలను మాత్రమే ఉపయోగించాలి.సైబర్ నేరగాళ్లు ఎలా పనిచేస్తారు?

సైబర్ నేరగాళ్లు ప్రజలను వలలో వేయడానికి రకరకాల పద్ధతులను ఉపయోగిస్తారు. కొన్నిసార్లు వారు సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ప్రకటనలను ప్రదర్శిస్తారు, మరికొన్నిసార్లు గుర్తుతెలియని నంబర్ల నుండి పెట్టుబడి ఆఫర్లను అందిస్తూ సందేశాలు పంపుతారు. కొన్ని సందర్భాల్లో వారు నకిలీ వెబ్‌సైట్లు, మోసపూరిత పెట్టుబడి యాప్‌లు, కల్పిత కస్టమర్ రివ్యూల ద్వారా ప్రజల నమ్మకాన్ని పొందడానికి ప్రయత్నిస్తారని, ఇలాంటివి నమ్మితే

# ఈ దసరాకి నా ఆయుధ పూజ వీటికే.. హీరోయిన్ నభా నటేష్ పోస్ట్ వైరల్

దేశవ్యాప్తంగా దసరా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. గత 9 రోజులుగా నవరాత్రి వేడుకలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నాయి. ఇక విజయదశమి పర్వదినం సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. సామాన్యులతో పాటు ప్రముఖులు కూడా ఆయుధ పూజ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ తన ఆయుధ పూజకు సంబంధించి షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. 2018లో వచ్చిన నన్నుదోచుకుందువటే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నభా నటేష్. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో నటించిన ఆమె తెలుగు సినిమాలతోనే మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా ఇస్మార్ట్ శంకర్ సినిమా నభా నటేష్ కు మంచి క్రేజ్, పాపులారిటీ తీసుకొచ్చింది. డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో ఇలా పలు సినిమాల్లోనూ హీరోయిన్ గా చేసింది నభా. తనదైన అందం, అభినయంతో తెలుగు నాట తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. అయితే హీరోయిన్ గా కెరీర్ ఫుల్ స్పీడ్ ఉంటున్న తరుణంలోనే నభాకు యాక్సిడెంట్ అయ్యింది. దీంతో చాలా నెలల పాటు మంచానికే పరిమితమైందీ అందాల తార.ఇక గతేడాదే డార్లింగ్ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది నభా నటేష్. అలాగే ఈ ఏడాది నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ కథానాయికగా చేసింది. అయితే ఈ రెండు సినిమాలు పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు సినిమాలో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే కన్నడలోనూ ఓ సినిమా చేస్తోందీ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది నభా నటేష్. తన సినిమాలు, షూటింగ్స్, ఇతర వ్యక్తిగత విషయాలను ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంది. అలా తాజాగా విజయదశమి ఆయుధ పూజను పురస్కరించుకుని నభా నటేష్ పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జిమ్‌లో వర్కవుట్స్ చేసే డంబెల్స్, ఇతర ఎక్విప్‌మెంట్‌తో ఉన్న ఫోటోను షేర్ చేసిన ఆమె.. హ్యాపీ ఆయుధ పూజ అని అభిమానులకు విషెస్ చెప్పింది. నా ఆయుధ పూజ వీటికే చేశాను అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ

# రణబాలి 2’ పై క్రేజీ అప్డేట్.. స్టోరీ కూడా చెప్పేసిన డైరెక్టర్ రాహుల్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ సినిమా రణబాలి.దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతోంది. తెలుగు తో పాటు ఇతర భాషల్లోనూ విజయ్- రష్మికల సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. దసరా సెలవులు కావడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ రణబాలి సినిమాను చూసేందుకు క్యూ కడుతున్నారు. దీంతో ఈ సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. అటు ఓవర్సీస్ లోనూ విజయ్ సినిమాకు రికార్డు వసూళ్లు వస్తున్నాయని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. ఇక బుక్ మై షోలోనూ గంటకు కనీసం 10వేల టికెట్లు బుక్ అవుతున్నాయి. 1878 కాలంలో రాయలసీమలో సంభవించిన కరువు, ప్రజల కష్టాలు, బ్రిటిష్ పాలకుల ఆగడాలను నేపథ్యంగా తీసుకుని దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కించాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. హాలీవుడ్ స్టార్ నటుడు అర్నాల్డ్ వాస్లూ ఈ మూవీలో మెయిన్ విలన్ గా నటించడం విశేషం. అలాగే సీనియర్ నటి ఈశ్వరి రావు మరో కీలక పాత్రలో కనిపించారు. అజయ్ అతుల్ ఈ సినిమాకు సంగీతం అందించారు. ఇదిలా ఉంటే రణబాలి సినిమా మంచి సక్సెస్ కావడంతో ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? అంటూ ఎన్నో సందేహాలు వ్యక్తం అయ్యాయి ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఒక ఇంటర్వ్యూ సందర్భంగా రణబాలికి సీక్వెల్ కాకుండా ప్రీక్వెల్ ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.‘ రణబాలి సినిమాకు ప్రీక్వెల్ తెరకెక్కించాలని నాకు ఎంతో ఆసక్తి ఉంది. రణబాలి తండ్రి, జయమ్మ, గౌడప్పల గత జీవిత కథల ఆధారంగా రణబాలి ప్రీక్వెల్ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నాను. వారి జీవితాలను రణబాలి విధితో, అతని కొడుకు భవిష్యత్తుతో, పోర్టు నుంచి తప్పించుకున్న బ్రిటిష్ వ్యక్తితో ముడిపెడుతూ కథను రూపొందించాలని భావిస్తున్నాను’ అని చెప్పుకొచ్చారు డైరెక్టర్ రాహుల్. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. రణబాలి సినిమా ప్రీక్వెల్ వార్తలపై విజయ్- రష్మికల ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రణబాలి 2 రావడానికి చాలా సమయం పట్టనుందని తెలుస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం విజయ్- రష్మికలు పలు సినిమాలకు కమిట్ అయి ఉన్నారు. ఈ సినిమా పనులు పూర్తి అయిన తర్వాతనే రణబాలి ప్రీక్వెల్ ఉండవచ్చని తెలుస్తోంది.

# పెళ్లి పీటలెక్కనున్న మెగా మేనల్లుడు

మెగా మేనల్లుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు సాయి దుర్గతేజ్. తనదైన యాక్టింగ్, స్టైల్, డ్యాన్స్ లతో సుప్రీం హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. మధ్యలో రోడ్డు ప్రమాదం కారణంగా కెరీర్ లో కొంచెం వెనకపడినా రీఎంట్రీలో విరూపాక్ష సినిమాతో ఏకంగా వంద కోట్ల క్లబ్ లో చేరాడీ ట్యాలెంటెడ్ హీరో. అలాగే పవన్ కల్యాణ్ తో కలిసి నటించిన బ్రో సినిమాతోనూ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. సినిమాల సంగతి పక్కన పెడితే.. తెలుగు సినీ ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్ లో సాయి ఒకరని చెప్పవచ్చు. చాలా సార్లు ఆయన పెళ్లి గురించి వార్తలు వచ్చినా అవన్నీ రూమర్లు గానే మిగిలిపోయాయి. అయితే ఇప్పుడు ఎట్టకేలకు ఈ మెగా మేనల్లుడు ఒక ఇంటివాడు కాబోతున్నాడని తెలుస్తోంది. త్వరలోనే ఈ సుప్రీం హీరో కూడా పెళ్లిపీటలెక్కనున్నట్లు టాక్. తన చిన్ననాటి స్నేహితురాలిని సాయి దుర్గతేజ్ వివాహం చేసుకోబోతున్నట్లు టాక్ .నవంబర్ 5వ తేదీన కుటుంబ సభ్యులు, సన్నిహితులు, స్నేహితుల మధ్య ఘనంగా నిశ్చితార్థం జరుపుకోబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇరు కుటుంబాల మధ్య చర్చలు కూడా ముగిసాయని, నిశ్చితార్థమైన రెండు నెలలోపే వివాహం కూడా జరిపించాలని ఇరు కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.అయితే సాయి దుర్గతేజ్ ఎంగేజ్మెంట్, పెళ్లి వార్తలపై అటు హీరో ఫ్యామిలీ కానీ, మెగా కుటుంబ సభ్యులు కానీ ఇంకా అధికారికంగా స్పందించలేదు. కానీ ఈ మెగా మేనల్లుడి పెళ్లి వార్తలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బ్యాచిలర్ లైఫ్ ను వీడి వైవాహిక బంధం లోకి అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తుండడంతో మెగాభిమానులు తెగ సంబరపడిపతున్నారు. సాయి పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వాలని కూడా మెగాభిమానులు కోరుతున్నారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం సంబరాల ఏటి గట్టు అనే పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నాడు సాయి దుర్గతేజ్. డైరెక్టర్ రోహిత్ కేపీ తెరకెక్కిస్తోన్న ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే ప్రముఖ కన్నడ నటుడు ధనుంజయ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు జగపతిబాబు,

# ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన వెంకీ

త్రివిక్రమ్ మూవీ.. కొత్త రిలీజ్ డేట్ ఇదే

టాలీవుడ్‌లో విక్టరీ వెంకటేష్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతో ప్రేక్షకులను అలరించడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. మరోవైపు, తనదైన మాటలు, కథాకథనం, వినోదంతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం ‘ఆదర్శ కుటుంబం: హౌస్ నెం. 47’ కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను వెంకటేష్ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే మంచి అంచనాలు నెలకొన్నాయి. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. ఆ తర్వాత అక్టోబర్ 9కు వాయిదా వేశారు. అయితే అనుకున్న సమయానికి సినిమా థియేటర్లలోకి రాకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు.సినిమాకు సంబందించిన కొన్ని పనులు , టెక్నీకల్ వర్క్ సంబంధించిన అంశాల కారణంగా విడుదలను మరోసారి వాయిదా వేశారు. ఫైనల్ గా ఈ సినిమాను అక్టోబర్ 30న విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. వరుస వాయిదాలతో ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ వార్త ఊరటనిస్తోంది. వెంకటేష్, త్రివిక్రమ్ గతంలో రచయితగా వచ్చిన సినిమాలు ప్రేక్షకులను అలరించినప్పటికీ, దర్శకుడిగా త్రివిక్రమ్‌తో వెంకటేష్ చేస్తున్న ఈ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కుటుంబ కథలు, వినోదాత్మక సన్నివేశాలు, భావోద్వేగాలను తెరపై అద్భుతంగా చూపించడంలో వెంకటేష్‌కు మంచి పేరుంది. త్రివిక్రమ్ తనదైన సంభాషణలు, కథనంతో ఈ సినిమాను ఎలా తీర్చిదిద్దారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

# మూడేళ్లు ఆ డైరెక్టర్ ఇంటి చుట్టూ తిరిగా.. నెలకు రూ.50 వేల జాబ్ కూడా వదిలేసా..

సినిమా రంగంలో సక్సెస్ సాధించిన ప్రతి దర్శకుడి వెనుకా ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఉంటుంది. తెరపై కనిపించే పేరు, క్రేజ్ రావడానికి ముందు ఎన్నో అవమానాలు, ఎదురుచూపులు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నవాళ్లు చాలామందే ఉన్నారు. అలాంటి కష్టాల నుంచి దర్శకుడిగా ఎదిగిన వారిలో శ్రీకాంత్ ఓదెల ఒకరు. దసరా, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. శ్రీకాంత్ ఓదెలకు చిన్నప్పటి నుంచే సినిమా అంటే ఆసక్తి. అయితే దర్శకుడిగా మారాలనే లక్ష్యంతో ఆయన వేసిన తొలి అడుగులు అంత సులభంగా సాగలేదు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయాలనే కోరికను నెరవేర్చుకోవడానికి చాలా కాలం ప్రయత్నించారట.ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో శేషు అనే లెక్చరర్ ద్వారా సుకుమార్‌తో పరిచయం ఏర్పడే అవకాశం లభించిందని శ్రీకాంత్ తెలిపారు. ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సుకుమార్ టీమ్‌లో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పట్లో అవకాశం దక్కలేదట. ‘ఆర్య 2’ తర్వాత అన్నపూర్ణ స్టూడియోలో సుకుమార్‌ను కలిసినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. అప్పటి నుంచి ఆయన దగ్గర పనిచేయాలనే పట్టుదల మరింత పెరిగిందట. అవకాశం కోసం ఏకంగా మూడేళ్ల పాటు సుకుమార్ ఇంటి చుట్టూ తిరిగినట్లు చెప్పారు.రోజూ ఉదయం అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్లి సుకుమార్‌ను

# ఆరోవారం ఓటింగ్‌లో దుమ్మురేపుతోన్న రోహిత్.. డేంజర్ జోన్‌లో ఆ ఇద్దరు..

బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net